ఓమ్

అథ యజుర్వేద భాష్యము

(౧౧-౧౫ అధ్యాయములు)

[ద్వితీయ [illegible]]

పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీ మద్దయానంద సరస్వతీ స్వామినా నిర్మితస్య

సంస్కృతార్య భాషాభ్యాం సమన్వితస్య

శ్రీ మత్పరోపకారిణీ సభయా ప్రకాశితస్య

యజుర్వేద భాష్యస్య

ఆంధ్రానువాదః

* *
*

అనువాదకుడు :

అప్పె కేశవార్య శాస్త్రి

ప్రకాశకులు :

శ్రీ మద్దయానంద వేదానుసంధాన సదనము

కాచిగూడ - హైదరాబాదు

ప్రథమ ముద్రణ ౧౦౦౦

ఆర్యశకము ౧౯౭.౨౯,౪౯,౦౭౩

శా. శ. ౧౮౮౪ శుభకృత్

వి. శ. ౨౦౧౯

ద. శ. ౧౩౮

క్రీ. శ ౧౯౬౩ ఫిబ్రవరి

మాఘము — ఋషిబోధ రాత్రి.

ప్రతులు :

శ్రీ మద్దయానంద వేదానుసంధాన సదనములో

ప్రింటింగ్ :

అమరావతి ప్రెస్,

తిలక్ రోడ్,

గౌలిగూడెం,

హైదరాబాదునందు.

వెల 15 రూపాయలు.

— సూచన —

ఇంతవరకు తెలుగులో వాడబడుచున్న "గ్ం" కు బదులు నాగరిలిపిలో వాడబడు విధముగా ఙ్గ. ఙ్క రూపము ఇందు వాడబడినవి. ప్రతిపదము మంత్రములో, పదపాఠములో, సంస్కృత పదార్థములో, అన్వయములో, తెలుగు పదార్థములో మొత్తము 2 సార్లు గోచరించగలదు. కనుక పాఠకులు గమనించి పొరపాటు ఉన్న సవరించుకొనగలరని ఆశించుచున్నాము.

ప్రతులభించు స్థానములు :

అన్నె కేశవశాస్త్రి
శ్రీ మద్దయానంద వేదానుసంధాన సదనము
౩-౫-౧౦౦౩ – నారాయణగూడ
హైదరాబాదు-౨౯

వి. ఎస్. [illegible]
గురుకులము – [illegible] పోస్టు
కృష్ణా జిల్లా

స్థిరమైన విలాసము :

అన్నె మాధవరావు
ఆర్య గ్రంథాలయము
ముదునూరు పోస్టు – కృష్ణా జిల్లా

అథ యజుర్వేదభాష్యము

(ద్వితీయ దశకము)

*అథైకాదశోఽధ్యాయః

పదునొకండవ అధ్యాయము ప్రారంభము.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరాసువ । యద్భద్రం తన్న ఆసువ ॥౧॥

యుఞ్జాన ఇత్యస్య ప్రజాపతి రృషిః. సవితా దేవతా. విరాడార్ష్యనుష్టుప్ ఛందః. గాన్ధారః స్వరః

అథ యోగాభ్యాస భూగర్భవిద్యోపదేశ మాహ.

ఈ ప్రథమమంత్రమందు యోగాభ్యాసము భూగర్భవిద్య ఉపదేశించబడినవి.

యుఞ్జానః ప్రథమం మన స్తత్త్వాయ సవితా ధియః ।

అగ్నే ర్జ్యోతి ర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరత్ ॥౧॥

యుఞ్జానః, ప్రథమమ్, మనః, తత్త్వాయ, సవితా, ధియః, అగ్నేః, జ్యోతిః, నిచాయ్యేతి ని + చాయ్య, పృథివ్యాః, అధి, ఆ, అభరత్ ॥౧॥

పదార్థః:—(యుఞ్జానః) యోగాభ్యాసం భూగర్భవిద్యాం చ కుర్వాణః (ప్రథమమ్) ఆదౌ (మనః) మననాత్మికా అన్తఃకరణవృత్తిః (తత్త్వాయ) తేషాం పరమేశ్వరాదీనాం పదార్థానాం భావాయ (సవితా) ఐశ్వర్యమిచ్ఛుః (ధియః) ధారణాత్మికా అన్తఃకరణవృత్తీః (అగ్నేః) పృథివ్యాదిస్థాయా విద్యుతః (జ్యోతిః) ప్రకాశమ్ (నిచాయ్య) నిశ్చిత్య (పృథివ్యాః) భూమేః (అధి) ఉపరి (ఆ) సమన్తాత్ (అభరత్) భరేత్ ॥౨॥ అన్వయః:—యః సవితా మనుష్య స్తత్త్వాయ ప్రథమం మనో ధియశ్చ యుఞ్జానోఽగ్నే ర్జ్యోతి ర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరేత్ స యోగీ పదార్థ విద్యావిచ్చ జాయేత ॥౧॥

భావార్థః:—యో జనో యోగం భూగర్భవిద్యాం చ చికీర్షేత్ స యమాదిభిః క్రియాకౌశలై శ్చాన్తఃకరణం పవిత్రీకృత్య తత్త్వానాం విజ్ఞానాయ ప్రజ్ఞాం సముజ్జ్వలతాని గుణకర్మస్వభావతో విదిత్వైవ యుఞ్జీత పున ర్యత్ ప్రకాశమానానాం సూర్యాదీనాం ప్రకాశకం బ్రహ్మాస్తి. తద్విజ్ఞాయ స్వాత్మని నిశ్చిత్య సర్వాణి స్వపరప్రయోజనాని సాధ్నుయాత్ ॥౧॥

పదార్థము:—సవితా = ఐశ్వర్యము నభిలషించు నేమానవుడు, తత్త్వాయ = పరమేశ్వరాది పదార్థముల జ్ఞానమునకై, ప్రథమమ్ = ముందుగ, మనః = మననాత్మకమగు అంతఃకరణవృత్తులను, యుఞ్జానః = యోగాభ్యాసభూగర్భవిద్యలందు సంలగ్నమొనర్చుచు, అగ్నేః = పృథివ్యాదులందుండు విద్యుత్తుయొక్క, జ్యోతిః = ప్రకాశమును, నిచాయ్య = నిశ్చయమొనర్చి, పృథివ్యాః అధి = భూమి

---

* ౧౯౭౦ వి. శ. [౧౯౧౩ క్రీ. శ. ౧౮౩౫ శా. శ. ౯౦ ద. శ. రుధిరోద్గారి]న ముద్రించబడిన అజ్మీరు ప్రతి దీనికి మూలము.

మీద, ఆభరత్ = చక్కగా ధారణమొనర్చునో యతడు యోగి, భూగర్భవిద్యావేత్తయునగును ॥౧॥

భావార్థము:—ఏమానవుడు యోగమును భూగర్భవిద్యను కోరునో అతను యమనియమాది యోగాంగములచేతను, క్రియాకౌశలములతోను అంతఃకరణమును [పవిత్రమొనర్చి] తత్త్వముల నెఱిగి, బుద్ధిని పొంది, వీనిని గుణకర్మ స్వభావాదులచే గ్రహించి యుపయోగించవలయును మరియు ప్రకాశవంతములైన సూర్యాదిపదార్థముల ప్రకాశకుడగు పరమేశ్వరుని తెలుసుకొని, స్వాత్మయందు నిశ్చయమొనర్చుకొని సకల స్వపరప్రయోజనములను సాధించవలయును. ॥౧॥ (౬౩౧)

---

౬౩౨ యుక్తేనేత్యస్య ప్రజాపతి ఋషిః. సవితా దేవతా, శంకుమతీ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః
పున స్తమేవ విషయ మాహ, మరల విషయ మయ్యదియే.

యుక్తేన మనసా వయం దేవస్య సవితుః సవే । స్వర్గ్యాయ శక్త్యా ॥౨॥

యుక్తేన, మనసా, వయమ్, దేవస్య, సవితుః, సవే, స్వర్గ్యాయేతి స్వః+గ్యాయ, శక్త్యా

పదార్థః:—(యుక్తేన) కృతయోగాభ్యాసేన (మనసా) విజ్ఞానేన (వయమ్) యోగినః (దేవస్య) సర్వద్యోతకస్య (సవితుః) అఖిలజగదుత్పాదకస్య జగదీశ్వరస్య (సవే) జగదాఖ్యే అస్మిన్నైశ్వర్యే (స్వర్గ్యాయ) స్వః సుఖం గచ్ఛతి యేన తద్భావాయ (శక్త్యా) సామర్థ్యేన ॥౨॥ అన్వయః: హే యోగం తత్వవిద్యాం చ జిజ్ఞాసవో మనుష్యాః యథా వయం యుక్తేన మనసా శక్త్యా చ దేవస్య సవితుః సవే స్వర్గ్యాయ జ్యోతి రాభరేమ, తథా యూయ మప్యాభరత ॥౨॥ భావార్థః:—అత్ర వాచక లుప్తోపమాలఙ్కారః. యది మనుష్యాః పరమేశ్వరస్య సృష్టౌ సమాహితాః సన్తో యోగం తత్వవిద్యాం చ యథాశక్తి సేవేరం స్తేషు ప్రకాశితాత్మానః సన్తో యోగం పదార్థవిజ్ఞానం చాభ్యస్యేయు స్తర్హి సిద్ధీః కథం న ప్రాప్నుయుః. ॥౨॥

పదార్థము:—యోగమును తత్త్వవిద్యను నెరుగదలచిన మానవులారా! వయమ్ = యోగులమైన మేము, యుక్తేన మనసా = యోగాభ్యాసమొనర్చిన విజ్ఞానముచేతను, శక్త్యా = సామర్థ్యము చేతను, దేవస్య = సర్వద్యోతకుడు, సవితుః = నిఖిల జగదుత్పాదకుడునగు ఈశ్వరుని యొక్క, సవే = జగత్తను నీయైశ్వర్యమునందు, స్వర్గ్యాయ = సుఖప్రాప్తికొఱకు ప్రకాశాధిక్యముతో నెటుల ధారణమొనర్చెదమో, అటులనే మీరును ప్రకాశమును ధారణమొనర్చుడు. ॥౨॥

భావార్థము:—ఈ మంత్రమందు వాచకలుప్తోప మాలంకారము గలదు. మానవులు పరమేశ్వరునిసృష్టియందు సమాహితులై యోగమును తత్త్వవిద్యను యథాశక్తి సేవించుచో, వానియందు ప్రకాశితాత్ములై యోగమును పదార్థవిజ్ఞానమును అభ్యసించుచో నవశ్యముగ సిద్ధులను పొందగలరు.

---

౬౩౩ యుక్త్వాయేత్యస్య ప్రజాపతి ఋషిః; సవితా దేవతా; నిచృదనుష్టుప్ ఛందః; గాన్ధారః స్వరః
పున స్తమేవ విషయ మాహ. మరల విషయ మయ్యదియే.

యుక్త్వాయ సవితా దేవాన్త్స్వర్యతో ధియా దివమ్ ।
బృహజ్జ్యోతిః కరిష్యతః సవితా ప్రసువాతి తాన్ ॥౩॥

యుక్త్వాయ, సవితా, దేవాన్, స్వః, యతః, ధియా,

దివమ్, బృహత్, జ్యోతిః, కరిష్యతః, సవితా, ప్ర, సువాతి, తాన్ ॥౩॥

పదార్థః:—(యుక్త్వాయ) యుక్తం కృత్వా (సవితా)యోగపదార్థజ్ఞానస్య ప్రసవితా (దేవాన్) దివ్యాన్ గుణాన్ (స్వః)సుఖస్య (యతః) ప్రాపకాన్ (ధియా) ప్రజ్ఞయా (దివమ్) విద్యాప్రకాశమ్ (బృహత్)మహత్ (జ్యోతిః)విజ్ఞానమ్ (కరిష్యతః) యే కరిష్యన్తి తాన్ (సవితా) ప్రేరకః (ప్ర) (సువాతి) ఉత్పాదయేత్ (తాన్) ॥౩॥ అన్వయః:—యాన్ సవితా పరమాత్మని మనో యుక్త్వాయ ధియా దివం స్వర్యతో బృహజ్జ్యోతిః కరిష్యతో దేవాన్ ప్రసువాతి తానన్యోఽపి సవితా ప్రసువేత్ ॥౩॥ భావార్థః:—యే యోగపదార్థవిద్యే అభ్యస్యన్తి తేఽవిద్యాదిక్లేశానాం నివారకాన్ శుద్ధాన్ గుణాన్ జనితుం శక్నువన్తి. య ఉపదేశకాద్యోగం తత్వజ్ఞానం చ ప్రాప్యైవ మభ్యస్యేత్ సోఽప్యేతాన్ ప్రాప్నుయాత్ ॥౩॥

పదార్థము:—సవితా = యోగముయొక్కయు పదార్థములయొక్కయు జ్ఞానమునుబట్టి నడచు వాడు పరమాత్మయందు మనస్సును, యుక్త్వాయ = జోడించి, ధియా = బుద్ధితో, దివమ్ = విద్యా ప్రకాశమును, స్వః = సుఖమును, యతః = లభింపజేయునవియు, బృహత్ = గొప్ప, జ్యోతిః = విజ్ఞానమును,కరిష్యతః = కలిగించునవియునగు,దేవాన్ = ఏ దివ్యగుణములున్నవోవానిని, ప్రసువాతి = ప్రసవింపజేయును,తాన్ = వానిని,[సవితా =]ఇతరప్రేరకుడుకూడ ఉత్పన్నమొనర్చుదురుగాక॥

భావార్థము:—యోగాభ్యాసమొనర్చువారు అవిద్యాదిక్లేశములను తొలగింపజేయు శుద్ధగుణములను కలిగించగలుగుచున్నారు. ఉపదేశకునినుండి యోగమును తత్త్వజ్ఞానమునుపొంది యిటుల నభ్యసించువాడును ఈగుణములను పొందగలడు. ॥౩॥ (౪౩౩)

---

౪౩౪ యుంజత ఇత్యస్య ప్రజాపతి ఋషిః; సవితా దేవతా; జగతీ ఛందః; నిషాదః స్వరః

యోగాభ్యాసం కృత్వా మనుష్యాః కిం కుర్యు రిత్యాహ. యోగాభ్యాసంబొనర్చి మానవుదేమిచేయవలెను

యుఞ్జతే మన ఉత యుఞ్జతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః। వి హోత్రా దధే వయునావిదేక ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః ॥౪॥

యుఞ్జతే, మనః, ఉత, యుఞ్జతే, ధియః, విప్రాః, విప్రస్య, బృహతః విపశ్చిత ఇతి విపః + చితః, వి, హోత్రాః, దధే, వయునావిత్, వయునావిదితి వయున + విత్, ఏకః, ఇత్, మహీ, దేవస్య, సవితుః, పరిష్టుతిః, పరిస్తుతి రితి పరి + స్తుతిః, ॥౪॥

పదార్థః:—(యుంజతే) పరమాత్మని తత్త్వవిజ్ఞానే వా సమాదధతే (మనః) చిత్తమ్ (ఉత) అపి (యుంజతే) (ధియః) బుద్ధీః (విప్రాః) మేధావినః (విప్రస్య) సర్వశాస్త్రవిదో మేధావినః (బృహతః) మహతో గుణాన్ ప్రాప్తస్య (విపశ్చితః) అఖిలవిద్యాయుక్తస్యాప్తస్యేవ వర్తమానస్య (వి)(హోత్రాః)దాతుం గ్రహీతుం శీలాః (దధే) (వయునావిత్) యో వయునాని ప్రజ్ఞానాని వేత్తి సః.అత్రాన్యేషామపీతి దీర్ఘః. (ఏకః) అసహాయః (ఇత్)ఏవ (మహీ) మహతీ (దేవస్య) సర్వప్రకాశకస్య (సవితుః)సర్వస్య జగతః ప్రసవితు రీశ్వరస్య (పరిష్టుతిః) పరితః సర్వతః స్తువన్తి

యయా సా ॥౪॥ అన్వయః:—యే హోత్రా విప్రా యస్య బృహతో విపశ్చిత ఇవ వర్త మానస్య విప్రస్య సకాశాత్ ప్రాప్తవిద్యాః సన్తో యా సవితు ర్దేవస్య జగదీశ్వరస్య మహీ పరిష్టుతి రస్తి, తత్ర యథా మనో యుంజతే, ధియో యుంజతే తథా వయునావిదేకోఽహం విదధే ॥౪॥

భావార్థః:—అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే యుక్తాహారవిహారా ఏకాన్తే దేశే పరమాత్మానం యుంజతే తే తత్త్వవిజ్ఞానం ప్రాప్య నిత్యం సుఖం యాన్తి. ॥౪॥

పదార్థము:—హోత్రాః = దానదాతలు ప్రతిగృహీతలు, విప్రాః = బుద్ధిమంతులు, బృహతః విపశ్చితః = గొప్పవిద్వాంసుడైన ఆప్తపురుషునివలె నున్నవాడును, విప్రస్య = సకలశాస్త్రవేత్తయు నగు మేధావినుండి విద్యలను పొందినవారు, విద్వాంసులనుండి విజ్ఞానయుక్తులునైన యే పురుషులు, సవితుః = సకలజగత్తు నుత్పన్నమొనర్చువాడు, దేవస్య = సర్వప్రకాశకుడు జగదీశ్వరుడునైన దేవుని, మహీ పరిష్టుతిః = సర్వవిధముల ఏగొప్పస్తుతి యున్నదో ఆతత్త్వజ్ఞానవిషయమున, మనః = తమమనస్సును ఎటుల, యుంజతే = సమాధియొనర్చుచున్నారో మరియు, ధియః = స్వబుద్ధుల నెటులజోడించుచున్నారో యటులనే నేను, వయునావిత్ = ప్రకృష్ట జ్ఞానవంతుడను, ఏకః ఇత్ = నిశ్చయముగ అన్యసహాయాపేక్షారహితుడనునై, విదధే = విధానమొనర్చుచున్నాను. ॥౪॥

భావార్థము:—ఈమంత్రమందు వాచక లుప్తోపమాలంకారమున్నది. నియమముగ ఆహారవిహారములొనరించువారు, జితేంద్రియులునగు నేపురుషు లేకాంతమున పరమాత్మునితో తమయాత్మను సంయోగపఱచెదరో వారు తత్త్వవిజ్ఞానమును పొంది నిత్యము సుఖముల ననుభవించెదరు. ॥౪॥(౪౩౪)

---

౪౩౫ యుజే వామిత్యస్య ప్రజాపతి ర్ఋషిః; సవితా దేవతా; విరాడార్షీ త్రిష్టుప్ఛన్దః; ధైవతః స్వరః

మనుష్యాః పరబ్రహ్మప్రాప్తిం కథం కుర్యు రిత్యుపదిశతి. మానవులీశ్వరునెటుల పొందగలరు?

యుజే వాం బ్రహ్మ పూర్వ్యం నమోభి ర్విశ్లోక ఏతు పథ్యేవ సూరేః ।
శృణ్వన్తు విశ్వే అమృతస్య పుత్రా ఆ యే ధామాని దివ్యాని తస్థుః ॥౫॥

యుజే, వామ్, బ్రహ్మ, పూర్వ్యమ్, నమోభిరితి నమః + భిః, వి, శ్లోకః, ఏతు, పథ్యేవేతి పథ్యా + ఇవ, సూరేః శృణ్వన్తు, విశ్వే, అమృతస్య, పుత్రాః, ఆ, యే, ధామాని, దివ్యాని, తస్థుః ॥౫॥

పదార్థః:—(యుజే) ఆత్మని సమాదధే (వామ్) యువయో ర్యోగానుష్ఠాతృపదేశకయోః సకాశాచ్ఛ్రితవన్తౌ (బ్రహ్మ) బృహద్వ్యాపకమ్ (పూర్వ్యమ్) పూర్వైః యోగిభిః ప్రత్యక్షీకృతమ్. (నమోభిః) సత్కారైః (వి) వివిధేఽర్థే (శ్లోకః) సత్యవాక్సంయుక్తః (ఏతు) ప్రాప్నోతు (పథ్యేవ) యథా పథి సాధ్వీ గతిః (సూరేః) విదుషః (శృణ్వన్తు) (విశ్వే) సర్వే (అమృతస్య) అవినాశినో జగదీశ్వరస్య (పుత్రాః) సుసంతానా ఆజ్ఞాపాలకా ఇవ (ఆ) (యే) (ధామాని) స్థానాని (దివ్యాని) దివి సుఖప్రకాశే భవాని (తస్థుః) ఆస్థితవన్తః ॥౫॥ అన్వయః:—హే యోగజిజ్ఞాసవో జనా భవన్తో యథా శ్లోకోఽహం నమోభి ర్యత్పూర్వ్యం బ్రహ్మ యుజే తద్వాం సూరేః పథ్యేవ వ్యేతు. యథా విశ్వే పుత్రాః ప్రాప్తమోక్షా విద్వాంసోఽమృతస్య యోగేన దివ్యాని ధామాన్యాతస్థు స్తైర్యథైతాం యోగవిద్యాం శృణ్వన్తు ॥౫॥ భావార్థః:—అత్రోపమాలంకారః. యోగం జిజ్ఞాసుభి రాప్తా యోగారూఢా విద్వాం

సః సంగన్తవ్యః. తత్సంగేన యోగవిధిం విజ్ఞాయ బ్రహ్మాభ్యసనీయమ్. యథా విద్వత్ప్రకాశితో ధర్మమార్గః సర్వాన్ సుఖేన ప్రాప్నోతి, తథైవ కృతయోగాభ్యాసానాం సంగాద్యోగవిధిః సహజతయా ప్రాప్నోతి. నహి కశ్చిదేతత్సంగమకృత్వా బ్రహ్మాభ్యాసేన వినాత్మా పవిత్రో భూత్వా సర్వం సుఖమశ్నుతే. తస్మాద్యోగవిధినా సహైవ సర్వే పరం బ్రహ్మోపాసతామ్. ॥౫॥

పదార్థము:—యోగశాస్త్ర జ్ఞానాభిలాషులైన మానవులారా ! మీరు, శ్లోకః = సత్యవాక్యసంయుక్తుడనైన నేను ఎటుల, నమోభిః = సత్కారములచే, పూర్వ్యమ్ = పూర్వయోగులచే ప్రత్యక్షమొనర్పబడినవాడు, బ్రహ్మ = అన్నిటికంటె పెద్దవాడు, వ్యాపకుడునగు నేయీశ్వరుని, యుజే = నా ఆత్మయందు కూర్చుకొనుచున్నానో, ఆయీశ్వరుడు, వామ్ = యోగానుష్ఠానమొనర్చువారు ఉపదేశించువారలునైన మీ యిరువురకు, సూరేః = విద్వాంసుని [యొక్క], పథ్యేవ = బాగుగ నడచుటకై లభించు మంచిదారివలె, వ్యేతు = అనేకవిధముల లభించుగాక! ఎటుల, విశ్వేపుత్రాః = సుసంతానములవలె ఆజ్ఞాకారులై మోక్షమును పొందిన విద్వాంసులు, అమృతస్య = అవినాశియైన యీశ్వరుని యోగముచే, దివ్యాని = సుఖముయొక్క ప్రకాశములోనున్న, ధామాని = స్థానములను, ఆతస్థుః = చక్కగా పొందుచున్నారో, [వారినుండి యీయోగవిద్యను, శృణ్వన్తు = వినుడు] అటులనే నేనును వారిని పొందుదునుగాక! ॥౫॥

భావార్థము:— ఈమంత్రమందుపమాలంకారమున్నది. యోగాభ్యాసజ్ఞానము నపేక్షించు మానవులు యోగకుశలురైన విద్వాంసులతో సాంగత్యమొనరించవలెను. వారిసాంగత్యముచే యోగవిధి నెఱిగి బ్రహ్మజ్ఞానమును అభ్యసించవలయును. విద్వాంసుని ద్వారా ప్రకాశితమైన మార్గమెటుల అందరకు సులభ్యమగుచున్నదో యటులనే యోగాభ్యాసకుల సాంగత్యముచే యోగవిధి సహజముగనే పట్టువడును. వీరిసాంగత్యముచేయకను బ్రహ్మజ్ఞానములేకుండగను ఏజీవాత్మయు పవిత్రమై సకలసుఖములను పొందజాలడు. కావున నాయోగవిధితోపాటు సకలమానవులు పరబ్రహ్మ నుపాసించవలెను. ॥౫॥ (౪౩౫)

---

౪౩౬ [యస్య ప్రయాణేత్యస్య ప్రజాపతిర్ఋషిః; సవితా దేవతా; విరాడార్షీ త్రిష్టుప్ఛందః; ధైవతః స్వరః.]

మనుష్యాః కస్యోపాసనం కుర్యురిత్యాహ. మానవు డెవనిని ఉపాసించవలయును?

యస్య ప్రయాణమన్వన్య ఇద్యయుర్దేవా దేవస్య మహిమానమోజసా ।
యః పార్థివాని విమమే స ఏతశో రజాంసి దేవః సవితా మహిత్వనా ॥౬॥

యస్య, ప్రయాణమ్, ప్రయాణమితి ప్ర + యానమ్, అను, అన్యే, ఇత్, యయుః, దేవాః, దేవస్య, మహిమానమ్, ఓజసా, యః పార్థివాని, విమమ, ఇతి వి+మమే, సః, ఏతశః, రజాంసి, దేవః, సవితా, మహిత్వనేతి మహి+త్వనా।

పదార్థః:—(యస్య) పరమేశ్వరస్య (ప్రయాణమ్) ప్రయాన్తి సర్వాణి సుఖాని యేన తత్ ప్రకృష్టం ప్రాణమ్, (అను) పశ్చాత్ (అన్యే) జీవాదయః (ఇత్) ఏవ (యయుః) ప్రాప్నుయుః (దేవాః) విద్వాంసః (దేవస్య) సర్వసుఖప్రదాతుః (మహిమానమ్) స్తుతివిషయమ్ (ఓజసా) పరాక్రమేణ (యః) పరమేశ్వరః (పార్థివాని) పృథివ్యాం విదితాని (విమమే) విమానయానవన్నిర్మిమీతే (సః) (ఏతశః) సర్వం జగదితః స్వవ్యాప్త్యా ప్రాప్తః. ఇణ స్తశతసునౌ. ఉ.౩.౧౪౯. (రజాంసి) సర్వాన్ లోకాన్

(దేవః) దివ్యస్వరూపః (సవితా) సర్వస్య జగతో నిర్మాతా (మహిత్వనా) స్వమహిమ్నా. అత్ర బాహు లకా దౌణాదిక ఇత్వనిః ప్రత్యయః ॥౬॥ అన్వయః:—హే యోగినో యుష్మాభి ర్యస్య దేవస్య మహిమానం ప్రయాణ మన్వన్యే దేవా యయుః.ఏతశః సవితా దేవో భగవాన్ మహిత్వనౌజసా పార్థి వాని రజాంసి విమమే స ఇదేవ సతతముపాస్యో మన్తవ్యః ॥౬॥ భావార్థః:—యే విద్వాంసః సర్వస్య జగతో ఽన్తరిక్షేఽనన్తబలేన ధర్తారం నిర్మాతారం సుఖప్రదం శుద్ధం సర్వశక్తిమన్తం సర్వాన్తర్యా మిణ మీశ్వర ముపాసతే త ఏవ సుఖయన్తి నేతరే, ॥౬॥

పదార్థము:—యోగులారా! యస్య దేవస్య = సర్వసుఖములనిచ్చు నేయీశ్వరుని. మహిమా నమ్ = స్తుతివిషయమును, ప్రయాణమ్ = సమస్తసుఖములు లభించిన, అను = తర్వాత,అన్యే = జీవాదులు, దేవాః = విద్వాంసులు, యయుః = పొందుదురురో, యః ఏతశః = సకల జగత్తు నందు స్వవ్యాప్తిచే లభించువాడు, సవితా = సకలజగత్స్రష్ట, దేవః = శుద్ధస్వరూపుడునగు నేభగవంతుడు, మహిత్వనా = స్వమహిమచే, ఓజసా = పరాక్రమముచే, పార్థివాని రజాంసి = పృథివియందు ప్రసిద్ధములైన సకలలోకములను, విమమే = విమానాదియానములవలె రచించుచున్నాడో,స ఇత్ = అతడే, ఉపాసనీయుడని భావించవలయును. ॥౬॥

భావార్థము:—ఏ విద్వాంసులు సకల జగత్తును అంతరిక్షమున అనంతబలముచే ధరించువాడు నిర్మాత, సుఖప్రదుడు, శుద్ధుడు, సర్వశక్తిమంతుడు, అందఱిహృదయములలో వ్యాపకుడునగు నీశ్వరుని నుపాసించెదరో వారే సుఖముల ననుభవించెదరు. ఇతరులు పొందజాలరు. ॥౬॥ (౪౩౬)

---

౪౩౭ దేవసవిత రిత్యస్య ప్రజాపతి ర్ఋషిః; సవితా దేవతా; ఆర్షీ త్రిష్టుప్ ఛందః; ధైవతః స్వరః
అథ కిమర్థం పరమేశ్వర ఉపాస్యః ప్రార్థనీయశ్చాస్తీత్యాహ.
పరమేశ్వరుని ప్రార్థనోపాసనల నెందుకు చేయవలయును?

దేవ సవితః ప్రసువ యజ్ఞం ప్రసువ యజ్ఞపతిం భగాయ । దివ్యో గన్ధర్వః కేతపూః కేతన్నః పునాతు వాచస్పతి ర్వాచం నః స్వదతు ॥౭॥

దేవ, సవితరితి సవితః, ప్ర, సువ, యజ్ఞమ్, ప్ర, సువ, యజ్ఞపతిమితి యజ్ఞ+పతిమ్, భగాయ, దివ్యః, గన్ధర్వః, కేతపూరితి కేత+పూః, కేతమ్, నః, పునాతు, వాచః, పతిః వాచమ్, నః, స్వదతు ॥౭॥

పదార్థః:—(దేవ)దివ్యవిజ్ఞానప్రద ! (సవితః)సర్వసిద్ధ్యుత్పాదక! (ప్ర) (సువ) ఉత్పాదయ (యజ్ఞమ్) సుఖానాం సంగమకం వ్యవహారమ్ (ప్ర)(సువ) (యజ్ఞపతిమ్)ఏతస్య యజ్ఞస్య పాలకమ్ (భగాయ) అఖిలైశ్వర్యాయ (దివ్యః) దివి శుద్ధగుణకర్మసు సాధుః (గన్ధర్వః) యో గాం పృథివీం ధరతి సః (కేతపూః) యః కేతేన విజ్ఞానేన పునాతి (కేతమ్) విజ్ఞానమ్ (నః) అస్మాకమ్ (పునాతు) పవిత్రీకరోతు (వాచః) సత్యవిద్యాన్వితాయా వేదవాణ్యాః (పతిః) ప్రచారేణ రక్షకః (వాచమ్)వాణీమ్ (నః) అస్మాకమ్ (స్వదతు) స్వదతాం స్వదిష్ఠాం కరోతు. అత్ర వ్యత్యయేన పరస్మైపదమ్ ॥౭॥
అన్వయః:—హేదేవః సత్యయోగవిద్యయోపాసనీయ సవిత ర్భగవఀస్త్వం నో భగాయ యజ్ఞం ప్రసువ యజ్ఞపతిం ప్రసువ. గన్ధర్వో దివ్యః కేతపూ ర్భవాన్నోఽస్మాకం కేతం పునాతు. వాచస్పతి

ష్ఫవాన్నో వాచం స్వదతు. ॥౭॥ భావార్థః:—యే సకలైశ్వర్యోపపన్నం శుద్ధం బ్రహ్మోపాసతే యోగప్రాప్తయే ప్రార్థయన్తే తేఽఖిలైశ్వర్యం శుద్ధాత్మానం కర్తుం యోగం చ ప్రాప్తుం శక్నువన్తి, యే జగదీశ్వరవాగ్వత్ స్వవాచం శున్ధన్తి తే సత్యవాచః సన్తః సర్వక్రియాఫలాన్యాప్నువన్తి. ॥౭॥

పదార్థము:—దేవ = సత్యమైన యోగవిద్యచే ఉపాసనీయుడవైన దేవా ! సవితః = సకల సిద్ధుల నుత్పన్నమొనర్చు పరాత్పరా ! నీవు, నః యజ్ఞమ్ = మాకై సుఖముల లభింపజేయు వ్యవహారమును, ప్రసువ = ఉత్పన్నమొనరించుము, మఱియు, యజ్ఞపతిమ్ = సుఖదాయకమగు నీ వ్యవహారమును రక్షించువానిని, ప్రసువ = ఉద్భవమొనర్చుము, గంధర్వః = పృథివిని ధరించువాడవు, దివ్యః = శుద్ధగుణకర్మ స్వభావములందుత్తముడవు, కేతపూః = విజ్ఞానముచే పవిత్రమొనర్చు వాడవు నగు నీవు, నః కేతమ్ = మా విజ్ఞానమును. పునాతు = పవిత్రమొనర్చుము, వాచస్పతిః = సత్యవిద్యలచేకూడిన వేదవాణిని ప్రచారమొనర్చుటచే రక్షకుడవగు నీవు, నః వాచమ్ = మావాణిని స్వాదిష్ఠమైనదిగ, కోమలము మధురమునగుదానిగ నొనర్చుము ॥౭॥

భావార్థము:—ఏపురుషులు సంపూర్ణఐశ్వర్యవంతుడు శుద్ధుడునగు నిర్మలబ్రహ్మను ఉపాసించెదరో, యోగవిద్యాప్రాప్తికై ప్రార్థించెదరో, వారందరు ఐశ్వర్యమును పొంది, తమయాత్మలను శుద్ధములుగ నొనర్చుటకు, యోగవిద్యను పొందుటకు శక్తిమంతులగుచున్నారు.[ఎవరు జగదీశ్వరుని వాణివలె స్వవాక్కును పరిశుద్ధమువొనర్చెదరో] వారు సత్యవాక్కుగలవారై సకలక్రియాఫలములను పొందుదురు. ॥౭॥ (౪౩౮)

---

౪౩౮ ఇమం న ఇత్యస్య ప్రజాపతి ఋషిః; సవితా దేవతా; శక్వరీ ఛందః; ధైవతః స్వరః

పునస్తమేవ విషయ మాహ. మఱల విషయ మయ్యదియే.

ఇమం నో దేవ సవిత ర్యజ్ఞం ప్రణయ దేవావ్యꣳ సఖివిదꣳ సత్రాజిత న్ధనజితꣳ స్వర్జితమ్ । ఋచా స్తోమꣳ సమర్ధయ గాయత్రేణ రథన్తరం బృహద్గాయత్ర వర్త్తని స్వాహా ॥౮॥

ఇమమ్ నః, దేవ, సవితః, యజ్ఞమ్, ప్ర, నయ, దేవావ్యమితి దేవ+అవ్యమ్, సఖివిదమితి సఖివిదమ్, సత్రాజితమితి సత్రా+జితమ్, ధనజిత్తమితి ధన+జితమ్, స్వర్జిత్తమితి స్వఃజి+తమ్, ఋచా, స్తోమమ్ సమ్, ఆర్ ధయ గాయత్రేణ, రథన్తరమితి రథమ్+తరమ్, బృహత్, గాయత్రవర్త్తనీతి గాయత్ర+వర్త్తని, స్వాహా ॥౮॥

పదార్థః:—(ఇమమ్) ఉక్తం వక్ష్యమాణం చ (నః) అస్మాకమ్(దేవ) సత్యకామనాప్రద (సవితః) అన్తర్యామిరూపేణ ప్రేరక (యజ్ఞమ్) విద్యాధర్మసంగమయితారమ్ (ప్ర)(నయ) ప్రాపయ (దేవావ్యమ్) దేవాన్ దివ్యాన్ విదుషో గుణాన్ వాఽవన్తి యేన స దేవావీస్తామ్. అత్రౌణాదిక ఈః ప్రత్యయః (సఖివిదమ్)సఖీన్ సుహృదో విన్దతి యేన తమ్. (సత్రాజితమ్) సత్రా సత్యం జయత్యుత్కర్షతి యేన తమ్.(ధనజితమ్) ధనం జగత్యుత్కర్షతి యేన తమ్ (స్వర్జితమ్) స్వః సుఖం జయత్యుత్క-

ర్షతి యేన తమ్ (ఋచా)ఋగ్వేదేన (స్తోమమ్) స్తూయతే య స్తమ్ (నమ్) (అర్ధయ) వర్ధయ (గాయత్రేణ) గాయత్రీప్రభృతి ఛన్దసైవ (రథ న్తరమ్)రథై రమణీయై ర్యానై స్తరంతి యేన తత్(గాయత్రీవ ర్తని) గాయత్ర్యస్య వ ర్తని మార్గో వ ర్తనం యస్మిన్ తత్ (బృహత్) మహత్ (స్వాహా)సత్య క్రియయా వాచా వా. ॥౮॥ అన్వయః:—హేదేవః సవిత ర్జగదీశ! త్వం న ఇమం దేవావ్యం సఖివిదం సత్రాజితం ధనజితం స్వర్జిత మృచా స్తోమం యజ్ఞం స్వాహా ప్రణయ.గాయత్రేణ గాయత్రీ వ ర్తని బృహద్రథ న్తరం చ సమర్ధయ. ॥౮॥ భావార్థః:—యే జనా ఈర్ష్యాద్వేషాదిదోషాన్ విహాయేశ్వర ఇవ సర్వైః సహ సుహృద్భావమాచర న్తి తే సంవర్ధితుం శక్నువ న్తి. ॥౮॥

పదార్థము:—దేవ = సత్యకామనలను పూర్ణమొనరించు దేవా: సవితః = అంతర్యామి రూపమున ప్రేరేపించు జగదీశ్వరా! నీవు, నః = మాయొక్క, ఇమమ్ = ఇంతవరకు చెప్పబడినది, ఇక ముందుచెప్పబోవునది, దేవావ్యమ్ = దివ్యవిద్వాంసులను, దివ్యగుణములను రక్షించునది, సఖివిదమ్ = మిత్రులకు లభించునది, సత్రాజితమ్ = సత్యమును జయించునది, ధనజితమ్ = ధనమునున్నత పఱచునది, స్వర్జితమ్ = సుఖమును పెంపొందజేయునది మఱియు, ఋచా = ఋగ్వేదముచే,స్తోమమ్ = స్తుతించబడునది, యజ్ఞమ్ = విద్యాధర్మములను సంయోగపరచునదియునగు యజ్ఞమును,స్వాహా = సత్యక్రియతో, ప్రణయ = లభింపజేయుము, గాయత్రేణ = గాయత్ర్యాది ఛందస్సుచే, గాయత్ర వ ర్తని = గాయత్రిమొదలైన ఛందస్సులగానవిద్యను,బృహత్ రథంతరమ్ = గొప్పది మంచివియగు యానములచే దాటగలుగుమార్గమును, సమర్ధయ = చక్కగ వృద్ధిపఱచుము. ॥౮॥

భావార్థము:—ఈర్ష్యాద్వేషాది దోషములవీడి ఈశ్వరునివలె సకలప్రాణులపట్ల మిత్రభావముతో మెలగువారు సంపత్తులను పొంది సంవర్ధమానులు కాగలుగుదురు. ॥౮॥ ౮౩౮

---

౮౩౯ దేవస్యేత్యస్య ప్రజాపతి ఋషిః, సవితా దేవతా, భురిగతిశక్వరీఛందః, పఞ్చమః స్వరః

మనుష్యా భూమితత్త్వాదిభ్యో విద్యుతం స్వీకుర్యు రిత్యాహ.

మనుష్యులు భూమ్యాది తత్త్వములనుండి విద్యుత్తును గ్రహించవలయును.

దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యామ్ । ఆదదే గాయత్రేణ ఛన్దసాఙ్గిరస్వత్పృథివ్యాః సధస్థాదగ్నిం పురీష్య మఙ్గిరస్వదాభర త్రైష్టుభేన ఛన్దసాఙ్గిరస్వత్ ॥౯॥

దేవస్య, త్వా, సవితుః, ప్రసవ ఇతి ప్ర+సవే, అశ్వినోః,బాహుభ్యామ్, పూష్ణః, హస్తాభ్యామ్, ఆ, దదే, గాయత్రేణ, ఛన్దసా అఙ్గిరస్వత్, పృథివ్యాః, సధస్థాదితి సధ+స్థాత్, అగ్నిమ్, పురీష్యమ్ అఙ్గిరస్వత్, ఆ, భర, త్రైష్టుభేన, త్రైస్తుభేనేతి త్రై+స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్ ॥౯॥

పదార్థః:—(దేవస్య)సూర్యాదిజగతే ప్రదీపకస్య (త్వా)త్వామ్ (సవితుః) సర్వేషామైశ్వర్యవ్యవస్థాం ప్రతి ప్రేరకస్య (ప్రసవే) నిష్పన్నైశ్వర్యే (అశ్వినోః) ప్రాణోదానయోః (బాహుభ్యామ్) బలాకర్షణాభ్యామ్(పూష్ణః) పుష్టికర్త్రాః (హస్తాభ్యామ్) ధారణాకర్షణాభ్యామ్ (ఆ) (దదే) స్వీకరోమి

(గాయత్రేణ)గాయత్రీనిర్మితేనార్థేన (ఛన్దసా) (అఙ్గిరస్వత్) అఙ్గిరోభిరఙ్గారైః స్తుల్యమ్(పృథివ్యాః)(సధస్థాత్)సహస్థానాత్తలాత్ (అగ్నిమ్)విద్యుదాదిస్వరూపమ్(పురీష్యమ్)పురీష ఉదకే సాధుమ్. అత్ర పృ ధాతో రౌణాదిక ఈషన్ కిచ్చ.పురీష మిత్యుదకనా...నిఘం. ౧. ౧౨.(అఙ్గిరస్వత్) అఙ్గిరోభిః ప్రాణైః స్తుల్యమ్(అ)(భర) ధర (త్రైష్టుభేన) త్రిష్టుభా నిర్మితేనార్థేన(ఛన్దసా)స్వచ్ఛన్దేన(అఙ్గిరస్వత్) అఙ్గిరోభిరఙ్గైః స్తుల్యమ్. ॥౯॥ అన్వయః:—హే విద్వన్నహం యం త్వా దేవస్య సవితుః ప్రసవేఽశ్వినో ర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యా మంగిరస్వదాదదే స త్వం గాయత్రేణ ఛన్దసా పృథివ్యాః సధస్థా దఙ్గిరస్వత్ త్రైష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వత్పురీష్య మగ్నిమాభర. భావార్థః:—అత్రో పమాలంకారః.మనుష్యై రీశ్వరసృష్టిగుణవిదం విద్వాంసం సంసేవ్య పృథివ్యాదిస్థాఽగ్నిః స్వీకార్యః॥

పదార్థము:— విద్వాంసుడా ! నేను, త్వా = ఏనిన్ను, దేవస్య = సూర్యాది సమస్త జగత్తును ప్రకాశమొనర్చువాడును, సవితుః = [అందజని ఐశ్వర్యవ్యవస్థపట్ల ప్రేరేపించువాడును నగు నీశ్వరుడు],ప్రసవే = నిష్పన్నమొనర్చిన ఐశ్వర్యమునందు,అశ్వినోః = ప్రాణోదానములయొక్క, బాహుభ్యామ్ = బలముచేతను, ఆకర్షణముచేతను మరియు; పూష్ణః = పుష్టినొసగు విద్యుత్తుయొక్క, హస్తాభ్యామ్ = ధారణాకర్షణముల చేతను, అంగిరస్వత్ = అంగారములవలె; ఆదదే = గ్రహించుచున్నానో ఆ నీవు, గాయత్రేణ ఛందసా = గాయత్రీ మంత్రమునుండి వెడలు నానందదాయకమగు నర్థముతో పాటు, పృథివ్యాః = భూమియొక్క, సధస్థాత్ = ఒకే స్థానమునుండి, అంగిరస్వత్ = ప్రాణములతో సమానమైన దానిని. త్రైష్టుభేన ఛందసా = త్రిష్టుప్మంత్రమునుండి ప్రకటితమగు స్వతంత్రార్థముతో, అంగిరస్వత్ = చిహ్నసదృశమైనది, పురీష్యమ్ = జలముల నుత్పన్నమొనర్చునదియు నగు, అగ్నిమ్ = విద్యుదాది త్రివిధముగానున్న యగ్నిని, ఆభర = ధరించుము. ॥౯॥

భావార్థము:— ఈ మంత్ర మందుపమాలంకార మున్నది. ఈశ్వర రచిత సృష్టియొక్క గుణముల నెఱుగు విద్వాంసుని శ్రద్ధతో సేవించి పృథివ్యాది పదార్థముల యందున్న యగ్నిని మానవులు స్వీకరించవలయును. ॥౯॥ (౪౩౯)

---

౪౪౦ అభ్రి రసీత్యస్య ప్రజాపతి ఋషిః, సవితా దేవతా, భురిగనుష్టుప్ ఛందః, గాన్ధారః స్వరః
మనుష్యైః కథం భూమ్యాదేః సువర్ణాదీని ప్రాప్తవ్యానీత్యాహ.
మానవులు భూమ్యాదులనుండి సువర్ణాది పదార్థముల నెటుల పొందవలయును ?

అభ్రి రసి నార్యసి త్వయా వయమగ్నిꣳ శకేమ
ఖనితుꣳ సధస్థ ఆ జాగతేన ఛన్దసాఙ్గిరస్వత్ ॥౧౦॥

అభ్రిః, అసి, నారీ, అసి, త్వయా వయమ్, అగ్నిమ్, శకేమ,
ఖనితుమ్, సధస్థ ఇతి సధ+స్థే, ఆ, జాగతేన, ఛన్దసా, అఙ్గిరస్వత్ ।౧౦॥

పదార్థః:—(అభ్రిః) అయోమయం ఖననసాధనమ్ (అసి) అస్తి(నారీ)నరస్య స్త్రీవ సాధ్యసాధికా(అసి)అస్తి(త్వయా)యయా (వయమ్)(అగ్నిమ్)విద్యుదాదిమ్ (శకేమ)శక్నుయామ(ఖనితుమ్)(సధస్థే)సమానస్థానే (ఆ) (జాగతేన)జగత్యా విహితేన సాధనేన (ఛన్దసా) (అఙ్గిరస్వత్) ప్రాణైస్తుల్యమ్. ॥౧౦॥ అన్వయః:—హే శిల్పిꣳస్త్వయా సహ సధస్థే వర్తమానా వయం యాఽభ్రిరసి, నార్యసి, యాం గృహీత్వా జాగతేన ఛన్దసాఽఙ్గిరస్వదగ్నిం ఖనితుం శక్నుయామ, తాం త్వం

నిర్మిమీష్వ. భావార్థః:—మనుష్యైః సుసాధనైః పృథివీం ఖనిత్వా ఽగ్నినా సంయోజ్య సువర్ణాదీని నిర్మాతవ్యాని.పరన్తు పూర్వం భూగర్భతత్వవిద్యాం ప్రాప్యైవం కర్తుం శక్యమితి వేదితవ్యమ్. ॥౧౦॥

పదార్థము:— శిల్పిడా ! అభ్రిః = భూమిని త్రవ్వునే సాధన మున్నదో, నారీ = వివాహిత శ్రేష్ఠ స్త్రీవలె కార్యములను సాధించు నే [శలాక] లోహ సాధన మున్నదో, శిల్పులు దేనిచే భూగర్భ విద్య నెరుగుదురో, ఏ కొరముట్టును [గ్రహించి], జాగతేన ఛందసా = జగతీమంత్రమందు విధించ బడిన సుఖదాయకమగు స్వతంత్ర సాధనముతో, అంగిరస్వత్ = ప్రాణములవలెనున్న, అగ్నిమ్ = విద్యుదాద్యగ్నిని, త్వయా = నీతో పాటు, సధస్థే = ఒకే స్థానము [భూతలము] న నుండు, వయమ్ = మేము, ఖనితుమ్ = త్రవ్వుటకు, ఆశకేమ = అన్నివిధముల సమర్థుల మగుదుమో ఆ పనిముట్టును నీవు నిర్మించుము. ॥౧౦॥

భావార్థము:— శ్రేష్ఠములైన ఖననసాధనములచే భూమిని త్రవ్వి అగ్నితో సంయోగ మొనర్చి సువర్ణాది పదార్థముల నిర్మించవలెను. కాని ముందుగ భూగర్భతత్త్వవిద్య నెరిగియే యిటు లొనర్చ గలరని నిశ్చయముగ గ్రహించవలయును. ॥౧౦॥ ౪౮౨

---

౪౪౧ హస్త ఇత్యస్య ప్రజాపతి ఋషిః, సవితా దేవతా, ఆర్షీపంక్తిః ఛందః, పఞ్చమః స్వరః
పునః స ఏవ విషయ ఉచ్యతే. విషయ మయ్యదియే.

హస్త॑ ఆ॒ధాయ॑ సవి॒తా బిభ్ర॒ద॒భ్రిం హి॑ర॒ణ్యయీ॑మ్ । అ॒గ్నే ర్జ్యోతి॑ ర్ని॒చాయ్య॑ పృ॑థి॒వ్యా అధ్యాభ॑ర దా॒నుష్టు॑భేన॒ ఛన్ద॑సాఙ్గిర॒స్వత్ ॥౧౧॥

హస్తే॑ ఆ॒ధాయేత్యా॒+ధాయ॑, స॒వి॒తా, బిభ్ర॑త్, అ॒భ్రిమ్, హి॒ర॒ణ్యయీ॑మ్, అ॒గ్నేః, జ్యోతిః॑, ని॒చాయ్యేతి॑ ని॒+చాయ్య॑, పృ॒థి॒వ్యాః, అధి॑, అ, అ॒భ॒ర॒త్, అను॑ష్టు॒భేన, ఆను॑స్తు॒భేనేత్యాను+స్తు॒భేన ఛన్ద॑సా, అ॒ఙ్గి॒ర॒స్వత్ ॥౧౧॥

పదార్థః:—(హస్తే)కరే (ఆధాయ) (సవితా) ఐశ్వర్యవాన్ (బిభ్రత్) ధరన్ (అభ్రిమ్) ఖనన సాధకం శస్త్రమ్ (హిరణ్యయీమ్) తేజోమయీమ్ (అగ్నేః) విద్యుదాదేః (జ్యోతిః) ద్యోతమానమ్ (నిచాయ్య)(పృథివ్యాః)(అధి)(ఆ)(అభరత్) ధరేత్ (అనుష్టుభేన) అనుష్టుప్ విహితార్థయుక్తేన (ఛన్దసా)(అఙ్గిరస్వత్) అఙ్గిరసా ప్రాణేన తుల్యస్య. ॥౧౧॥ అన్వయః:—సవితా ఐశ్వర్యప్రసాధకః శిల్ప్యానుష్టుభేన ఛన్దసా హిరణ్యయీ మభ్రిం హస్తే ఆధాయ బిభ్రత్సన్నఙ్గిరస్వ దగ్నే ర్జ్యోతి ర్నిచాయ్య పృథివ్యా అధ్యాభరత్. ॥౧౧॥ భావార్థః:—మనుష్యై ర్యథాఽయసి పాషాణే చ విద్యు ద్వర్తతే తథైవ సర్వత్ర పదార్థేషు ప్రవిష్టాస్తి. తద్విద్యాం విజ్ఞాయ కార్యేషూపయుజ్య భూమా వాగ్నేయ్యాదీన్యస్త్రాణి విమానాదీని యానాని వా సాధనీయాని. ॥౧౧॥

పదార్థము:— సవితా = ఐశ్వర్యప్రసాధకుడైన శిల్పి, ఆనుష్టుభేన = అనుష్టుప్పు ఛందస్సులో చెప్పబడిన, ఛందసా = స్వతంత్రార్థయోగముచే, హిరణ్యయీమ్ = తేజోమయమగు శుద్ధ ధాతువుచేత నిర్మితమైన, అభ్రిమ్ = ఖనన శస్త్రమును, హస్తే = చేతిలో, [ఆధాయ =]ధరించినవాడై, అంగిరస్వత్ = ప్రాణతుల్యమైన, అగ్నేః = విద్యుదాద్యగ్నియొక్క, జ్యోతిః = తేజస్సును, నిచాయ్య = నిశ్చయ మొనర్చి, పృథివ్యాః అధి = పృథివి మీద, అభరత్ = చక్కగ ధారణ మొనర్చవలెను, ౧౧

భావార్థము:- విద్యుత్తు లోహాదులనందు, ప్రస్తరమునందు ఉన్నటులనే సమస్తపదార్థములందును ప్రవిష్టమైయున్నది. ఆ విద్యను చక్కగ నెరిగి దానిని యిటర కార్యముల యందుపయోగించి, యాపుడమిలో నాగ్నేయాద్యస్త్రములను విమానాది యానములను సిద్ధింప జేయవలెను. ॥౧౧॥(౪౪౧)

---

౪౪౨ ప్రతూర్త మిత్యస్య నాభానేదిష్ఠ ఋషిః, వాజీ దేవతా, ఆస్తారపంక్తి శ్ఛందః, పఞ్చమః స్వరః
పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

ప్రతూర్తం వాజిన్నా ద్రవ వరిష్ఠామను సంవ్రతమ్। దివి తే జన్మ పరమమన్తరిక్షే తవ నాభిః పృథివ్యామధి యోనిరిత్ ॥౧౨॥

ప్రతూర్తమితి ప్ర+తూర్తమ్, వాజిన్, ఆ,

ద్రవ వరిష్ఠామ్ అను, సంవృతమితి సమ్+వృతమ్, దివి, తే, జన్మ,

పరమమ్, అన్తరిక్షే, తవ, నాభిః, పృథివ్యామ్, అధి, యోనిః, ఇత్ ॥౧౨॥

పదార్థః:-(ప్రతూర్తమ్) అతిత్వరితమ్ (వాజిన్) ప్రశస్తజ్ఞానయుక్త! విద్వన్! (ఆ)(ద్రవ) ఆగచ్ఛ (వరిష్ఠామ్) అతిశయేన వరాం గతిమ్(అను)(సంవృతమ్) సమ్యగ్విభక్తామ్. (దివి) సూర్యప్రకాశే (తే) తవ (జన్మ)ప్రాదుర్భావః (పరమమ్) (అంతరిక్షే) అవకాశే (తవ)(నాభిః) (పృథివ్యామ్) (అధి) ఉపరి(యోనిః) నిమిత్తం ప్రయోజనమ్ (ఇత్) ఏవ. ॥౧౨॥ అన్వయః:-హే వాజిన్! యస్య తే తవ శిల్పవిద్యయా దివి పరమం జన్మ తవాఽన్తరిక్షే నాభిః పృథివ్యాం యోనిరస్తి స త్వం విమానాన్యధిష్ఠాయ వరిష్ఠాం సంవృతం గతిం ప్రతూర్తమివన్వాద్రవ. ॥౧౨॥ భావార్థః:-యదా మనుష్యా విద్యా హస్తక్రియయోర్మధ్యే పరమప్రయత్నేన ప్రాదుర్భూత్వా విమానాదీని యానాని విధాయ గతానుగతం శీఘ్రం కుర్వన్తి తదా తేషాం శ్రీః సులభా భవతి. ॥౧౨॥

పదార్థము:- వాజిన్ = ప్రశంసితజ్ఞానయుక్తుల విద్వాంసుడా! తే = ఏ నీకు శిల్పవిద్యచే, దివి = సూర్యుని ప్రకాశమున, పరమమ్ = ఉత్తమమైన. జన్మ = ప్రసిద్ధి, తవ = [ఏ] నీకు, అంతరిక్షే = ఆకాశమున, నాభిః = బంధనము, పృథివ్యామ్ = ఈ పథివియందు, యోనిః = నిమిత్త ప్రయోజనము నున్నదో, అట్టి నీవు విమానాదులం దధిష్ఠితుడవై, వరిష్ఠామ్ = అత్యంత ఉత్తమము, సంవృతమ్ = చక్కగ విభజించబడినదియు నగు గతితో, ప్రతూర్తమ్ ఇత్ = అత్యంత శీఘ్రముగ, అను = వెనువెంటనే, ఆద్రవ = చక్కగ పయనించుము. ॥౧౨॥

భావార్థము:- మానవులే నాడు విద్యయందు, చేతిపనులయందును పరమయత్నముతో ప్రసిద్ధులై విమానాదియానములను నిర్మించి రాకపోకలను శీఘ్రముగ నొనర్చెదరో ఆనాడు వారికి సుగమముగ శ్రీప్రాప్తి కాగలదు. ॥౧౨॥(౪౪౨)

---

౪౪౩ యుంజాథామిత్యస్య కుశ్రిరృషిః, వాజీ దేవతా గాయత్రీ ఛందః, షడ్జః స్వరః
పునర్మనుష్యైః కిం క్వ యోజనీయ మిత్యాహ. మానవులు దేనిని నెక్కడ ప్రయోగించవలెను?

యుంజాథాꣳరాసభం యువమస్మిన్ యామే

వృషణ్వసూ । అగ్నిం భరన్త మస్మయుమ్ ॥౧౩॥

యుంజాథామ్, రాసభమ్, యువమ్, అస్మిన్, యామే, వృషణ్వసూ ఇతి వృషణ+వసూ, అగ్నిమ్, భరన్తమ్, అస్మయుమిత్యస్మ+యుమ్ ॥౧౩॥

పదార్థః:-(యుంజాథామ్)(రాసభమ్) జలాగ్న్యో ర్వేగగుణాఖ్య మశ్వమ్(యువమ్)యువాం శిల్పితత్స్వామినౌ (అస్మిన్) (యామే) యాన్తి యేన యానేన తస్మిన్ (వృషణ్వసూ) వర్షకౌ వసన్తౌ చ (అగ్నిమ్)ప్రసిద్ధం విద్యుతం వా(భరన్తమ్)భరన్తమ్ (అస్మయువమ్) అస్మాన్పాయయితారమ్. అత్రాస్మదుపపదా ద్యాధాతో రౌణాదికః కుః. ఛాన్దసో వర్ణలోపో వేతి దలోపః. ॥౧౩॥ అన్వయః:- హేవృషణ్వసూ! సూర్యవాయు ఇవ శిల్పినౌ యువ మస్మిన్ యామే రాసభమస్మయుం భరన్తమగ్నిం యుంజాథామ్. ॥౧౩॥ భావార్థః:- యై ర్మనుష్యై రస్మిన్ యానే యన్త్రకలాజలాగ్నిప్రయోగాః క్రియన్తే తే సుఖేన దేశాన్తరం గన్తుం శక్నువన్తి. ॥౧౩॥

పదార్థము:- వృషణ్వసూ = సూర్యునివలె సుఖమును వర్షింపజేయువారును, సుఖముగనుండు వారును నగు శిల్పులారా! యజమానులారా! యువమ్ = మీ రిరువురు, అస్మిన్యామే = [ప్రయాణ మొనర్చదగు] ఈ యానమందు, రాసభమ్ = అగ్ని, జలముల వేగగుణ రూప మగు నశ్వమును, అస్మయుమ్ = మమ్ము [చేర్చునదియు] తీసుకపోవునదియు, భరంతమ్ = ధరించునదియు నగు, అగ్నిమ్ = ప్రసిద్ధికెక్కిన విద్యుదగ్నిని, యుంజాథామ్ = సంయుక్తపరచుడు. ॥౧౩॥

భావార్థము:- ఏ మానవు లీ విమానాదియానములందు యంత్రకలా [చీలలు] జలాగ్నులను ప్రయోగ మొనర్చెదరో వారు సుఖముగ పరదేశములు వెల్లుటకు సమర్థు లగు చున్నారు. ॥౧౩॥౪౪౩

---

౪౪౪ యోగేయోగ ఇత్యస్య శునఃశేప ఋషిః, క్షత్రపతిర్ దేవతా, గాయత్రీ ఛందః, షడ్జః స్వరః

ప్రజాజనాః కీదృశం రాజాన మఙ్గీ కుర్యు రిత్యాహ. ప్రజ లెటువంటి వానిని రాజుగా స్వీకరించవలెను?

యోగే యోగే తవస్తరం వాజేవాజే హవామహే । సఖాయ ఇన్ద్రమూతయే ॥౧౪॥

యోగే యోగ ఇతి యోగే+యోగే, తవస్తరమితి తవః+తరమ్, వాజేవాజ ఇతి వాజే+వాజే, హవామహే, సఖాయః, ఇన్ద్రమ్, ఊతయే ॥౧౪॥

పదార్థః:-(యోగేయోగే) యుంజతే యస్మిన్ యస్మిన్(తవస్తరమ్)అత్యన్తం బలయుక్తమ్ తవ ఇతి బల నా...నిఘం ౨.౯. తత స్తరప్(వాజేవాజే) సఙ్గ్రామే సఙ్గ్రామే (హవామహే)ఆహ్వయామహే (సఖాయః) పరస్పరం సుహృదః సన్తః (ఇన్ద్రమ్) పరమైశ్వర్యయుక్తం రాజానమ్ (ఊతయే) రక్షణాద్యాయ. ॥౧౪॥ అన్వయః:- హేసఖాయో! యథా వయ మూతయే యోగేయోగే వాజేవాజే తవస్తరమిన్ద్రం హవామహే తథా యూయమప్యేత మాహ్వయత. ॥౧౪॥ భావార్థః:- యే పరస్పరం మిత్రా భూత్వాఽన్యోన్యస్య రక్షార్థం బలిష్ఠం ధార్మికం రాజానం స్వీకుర్వన్తి తే నిర్విఘ్నాః సన్తః సుఖ మేధన్తే. ॥౧౪॥

పదార్థము:- సఖాయః = పరస్పరము మిత్రభావముతో నుండు వారలారా! మేమెటుల, ఊతయే = రక్షాదులకై, యోగే యోగే = ప్రతియోగమునందును, వాజే వాజే = ప్రతి సంగ్రామము నందును, తవస్తరమ్ = అత్యంత బలవంతుడు, ఇంద్రమ్ = పరమైశ్వర్యవంతుడు నగు వానిని రాజుగ హవామహే = స్వీకరించుచున్నామో, అటులనే మీరును స్వీకరించుడు. ॥౧౪॥

భావార్థము:- పరస్పరము మిత్రులై అన్యోన్య రక్షణకై అత్యంత బలవంతుడు, ధర్మాత్ముడు నైన పురుషుని రాజుగ స్వీకరించువారు సర్వ విఘ్నములను తొలగించి సుఖమును పెంపొంద జేయగలరు. ॥౧౪॥ ౬౪౪

౬౪౫ ప్రతూర్వన్నిత్యస్య శునఃశేప ఋషిః, గణపతిర్ దేవతా, ఆర్షీజగతీ ఛందః, నిషాదః స్వరః
పునా రాజా కిం కృత్వా కిం ప్రాప్నుయాదిత్యాహ. రాజేమి యొనర్చి దేనిని పొందవలయును ?

ప్రతూర్వన్నేహ్యవక్రామన్నశస్తీ రుద్రస్య గాణపత్యం మయోభూరేహి ।
ఉర్వ౨న్తరిక్షం వీ హి స్వస్తిగవ్యూతి రభయాని కృణ్వన్పూష్ణా సయుజా సహ ॥

ప్రతూర్వన్నితి ప్ర+తూర్వన్, ఆ, ఇహి, అవక్రామన్నిత్యవ+క్రామన్, అశస్తీః, రుద్రస్య, గాణపత్యమితి గాణ+పత్యమ్, మయోభూ రితి మయః+భూః, ఆ, ఇహి, ఉరు, అన్తరిక్షమ్, వి, ఇహి, స్వస్తిగవ్యూతి రితి స్వస్తి+గవ్యూతి, అభయాని, కృణ్వన్, పూష్ణా, సయుజేతి స+యుజా సహ ॥౧౫॥

పదార్థః:-(ప్రతూర్వన్) హింసన్ (ఆ) (ఇహి) ఆగచ్ఛ (అవక్రామన్) దేశదేశాన్తరాను ల్లంఘయన్ (అశస్తీః) అప్రశస్తాః శత్రుసేనాః (రుద్రస్య) శత్రురోదకస్య స్వసేనాపతేః (గాణపత్యమ్) గణానాం సేనాసమూహానాం పతిత్వమ్ (మయోభూః) మయః సుఖం భావయన్(ఆ)(ఇహి) (ఉరు) (అన్తరిక్షమ్) ఆకాశమ్ (వి)(ఇహి) వివిధతయా గచ్ఛ (స్వస్తిగవ్యూతిః) స్వస్తిసుఖేనసహ గవ్యూతి ర్మార్గో యస్య సః (అభయాని) స్వ రాజ్యే సేనాయాం చా విద్యమానం భయం యేషు తాని (కృణ్వన్) సమ్పాదయన్ (పూష్ణా) పుష్టేన స్వకీయేన సైన్యేన (సయుజా) యత్సమానం యునక్తి తేన సహితః (సహ) సాకమ్, ॥౧౫॥ అన్వయః:-హేరాజన్। స్వస్తిగవ్యూతి స్త్వం పూష్ణా సయుజా సహాశస్తీః ప్రతూర్వన్నేహి శత్రుదేశానవక్రామన్నేహి. మయోభూస్త్వం రుద్రస్య గాణపత్యమేహి. అభయాని కృణ్వన్ సన్నన్తరిక్షమురు వీహి. ॥౧౫॥ భావార్థః:-రాజా సదైవ స్వసేనాం సుశిక్షితాం హృష్టాం పుష్టాం రక్షేత్.యదాఽరిభిః సహ యోద్ధు మిచ్ఛేత్తదా స్వ రాజ్య మనుపద్రవం సంరక్ష్య యుక్త్యా బలేన చ శత్రూన్ హింసేత్. వా శ్రేష్ఠాన్ పాలయిత్వా సర్వత్ర సత్కీర్తిం ప్రసారయేత్. ॥౧౫॥

పదార్థము:- రాజా ! స్వస్తిగవ్యూతిః = సుఖసంయుక్తమార్గము గలవాడవైన నీవు, సయుజా = ఒకేవిధముగ కలియునదియు, పూష్ణాసహ = బలము పుష్టి కలిగినదియు నగు స్వసేనతో, అశస్తీః = నిందిత శత్రుసేనలను, ప్రతూర్వన్ = సంహరించుచు, ఏహి = ముందడుగు వేయుము. శత్రువుల దేశములను, అవక్రామన్ = ఉల్లఘించుచు, ఏహి = విచ్చే యుము, మయోభూః = సుఖము నుత్పన్న మొనర్చు నీవు, రుద్రస్య = శత్రువుల నేడిపించు స్వసేనా పతి మీద, గాణపత్యమ్ = సైనికాధిపత్యమును, ఏహి = పొందుము, అభయాని = స్వకీయరాజ్యము నందు సకలప్రాణులను భయరహితముగ, కృణ్వన్ = ఒనర్చుచు, అంతరిక్షమ్ ఉరు = పరిపూర్ణ అవకాశమును, వీహి = వివిధరీతుల పొందుము. ॥౧౫॥

భావార్థము:- రాజున కత్యంతోచిత కర్తవ్య మిది- స్వసేనను సదైవ సుశిక్షితముగను,

హృష్టపుష్టముగను నొనర్చవలయును. శత్రువులతో యుద్ధ మొనర్చదలచినప్పుడు స్వరాజ్యమును ఉప ద్రవరహితముగ నొనర్చి యుక్తితోను బలముతోను శత్రుసంహార మొనర్చవలయును. సజ్జనులను రక్షించిసర్వత్ర సత్కీర్తిని వ్యాపింపజేయవలెను. ॥౧౫॥ ౪౪౫

---

౪౪౬ పృథివ్యా ఇత్యస్య శునఃశేప ఋషిః, అగ్నిర్ దేవతా, నిచృదార్షీ త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః
మనుష్యైః కస్మాద్విద్యుత్ స్వీకార్యేత్యాహ.
మానవు లే పదార్థమునుండి విద్యుత్తును గ్రహించవలెను ?

పృథివ్యాః సధస్థాదగ్నిం పురీష్య మఙ్గిరస్వదాభరాగ్నిం పురీష్య మఙ్గిర స్వదచ్ఛేమోఽగ్నిం పురీష్య మఙ్గిరస్వద్భరిష్యామః ॥౧౬॥

పృథివ్యాః, సధస్థాదితి సధ+స్థాత్, అగ్నిమ్, పురీష్యమ్, అఙ్గిరస్వత్, ఆ,భర, అగ్నిమ్, పురీష్యమ్, అఙ్గిరస్వత్, అచ్ఛ, ఇమః, అగ్నిమ్, పురీష్యమ్, అఙ్గిరస్వత్, భరిష్యామః ॥౧౬॥

పదార్థః:— (పృథివ్యాః) భూమేరన్తరిక్షస్య వా (సధస్థాత్) సహస్థానాత్ (అగ్నిమ్) భూమి స్థం విద్యుతం వా (పురీష్యమ్) యః సుఖం పృణాతి స పురీష స్తత్ర సాధుమ్ (అఙ్గిరస్వత్) అఙ్గి రసా సూర్యేణ తుల్యమ్ (ఆ) (భర) ధర (అగ్నిమ్) అంతరిక్షేవాయ్వాదిస్థమ్ (పురీష్యమ్) (అఙ్గి రస్వత్) (అచ్ఛ) ఉత్తమరీత్యా (ఇమః) ప్రాప్నుమః (అగ్నిమ్) (పురీష్యమ్) (అఙ్గిరస్వత్) (భరిష్యామః) ధరిష్యామః ॥౧౬॥ అన్వయః:— హే విద్వన్ ! యథా వయం పృథివ్యాః సధస్థాదఙ్గిరస్వత్ పురీష్యమగ్ని మచ్ఛేమః, యథా చాఽఙ్గిరస్వత్పురీష్య మగ్నిం భరిష్యామ స్తథా త్వమప్యఙ్గిరస్వత్పురీష్య మగ్నిమాభర. ॥౧౬॥ భావార్థః:— అత్రోపమావాచక లుప్తోపమా లంకారః మనుష్యై ర్విదుషామేవాఽనుకరణం కర్తవ్యమ్. నాఽవిదుషామ్. సర్వదోత్సాహేనాగ్న్యా ది పదార్థవిద్యాం గృహీత్వా సుఖం వర్ధనీయమ్. ॥౧౬॥

పదార్థము:— విద్వాంసుడా ! మే మెటుల, పృథివ్యాః = భూమ్యంతరిక్షములలో. సధస్థాత్ = ఒకే భూతలమునుండి, అంగిరస్వత్ = ప్రాణములవలె నున్నదియు. పురీష్యమ్ = మంచి సుఖము నిచ్చునదియు నగు, అగ్నిమ్ = భూమిస్థ విద్యుత్తును, అచ్ఛే = ఉత్తమరీతితో, ఇమః = పొందు దుమో, ఎటుల. అంగిరస్వత్ = ప్రాణతుల్యమైనదియు. పురీష్యమ్ = ఉత్తమ సుఖప్రదమును నగు, అగ్నిమ్ = అంతరిక్షస్థ విద్యుత్తును, భరిష్యామః = ధారణ మొనర్చెదమో అటులనే నీవు, అంగి రస్వత్ = సూర్యసదృశమైనదియు, పురీష్యమ్ = ఉత్తమసుఖము నిచ్చునదియు నగు, అగ్నిమ్ = భూమిమీద నున్న యగ్నిని, ఆభర = చక్కగా ధారణ మొనర్చుము. ॥౧౬॥

భావార్థము:— ఇందుపమా వాచక లుప్తోపమాలంకారము లున్నవి. మానవులు విద్వాంసులనే అనుకరించవలయును, అవిద్వాంసుల ననుకరించకూడదు. నిరంతర ముత్సాహముతో నగ్న్యాది పదార్థవిద్యను గ్రహించి సుఖమును పెంపొందించవలయును ॥౧౬॥ (౪౪౬)

---

౪౪౭ అన్వగ్ని రిత్యస్య పురోధా ఋషిః, అగ్నిర్ దేవతా, నిచృదార్షీ త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః
విద్వాంసః కింవత్ కిం కుర్యు రిత్యుపదిశతి. విద్వాంసు లెవనివలె ఏమి చేయవలెను ?

అన్వగ్ని రుషసా మగ్రమఖ్యదన్వహాని ప్రథమో జాతవేదాః ।
అను సూర్యస్య పురుత్రా చ రశ్మీనను ద్యావాపృథివీ ఆతతన్థ ॥౧౭॥

అను, అగ్నిః, ఉషసామ్, అగ్రమ్, అఖ్యత్, అను, అహాని, +ప్రథమః, జాత వేదా ఇతి జాత+వేదాః, అను, సూర్యస్య, పురుత్రేతి పురు+త్రా, చ, రశ్మీన్ అను ద్యావాపృథివీ ఇతి ద్యావాపృథివీ, ఆ, తతన్థ ॥౧౭॥

పదార్థః:— (అను) (అగ్నిః) పావకః (ఉషసామ్) (అగ్రమ్) పూర్వమ్ (అఖ్యత్) ప్రఖ్యాతో భవతి (అను) (అహాని) దినాని (ప్రథమః) (జాతవేదాః) యో జాతేషు విద్యతే స సూర్యః (అను) (సూర్యస్య) (పురుత్రా) బహూన్ (చ) (రశ్మీన్) (అను) (ద్యావా) (పృథివీ) (ఆ) (తతన్థ) తనోతి. ॥౧౭॥ అన్వయః:— హే విద్వన్ ! త్వం యథా ప్రథమో జాతవేదా అగ్నిరుషసా మగ్రమహాన్యన్వఖ్యత్. సూర్యస్యాగ్రం పురుత్రా రశ్మీ నన్వాతతన్థ. ద్యావాపృథివీ చ తథా విద్యావ్యవహారానన్వాతనుహి.॥౧౭॥ భావార్థః:—అత్ర వాచక లుప్తోపమాలఙ్కారః. యథా కారణకార్యాఖ్యో విద్యుదగ్ని రనుపూర్వం సవితృఉషో దినాని కృత్వా పృథివ్యాదీని ప్రకాశయతి తథా విద్వద్భిః సుశిక్షాం కృత్వా బ్రహ్మచర్య విద్యాధర్మాఽనుష్ఠాన సుశీలాని సర్వత్ర ప్రచార్య సర్వే జ్ఞానానన్దాభ్యాం ప్రకాశనీయాః. ॥౧౭॥

పదార్థము:— విద్వాంసుడా ! ఎటుల, ప్రథమః జాతవేదాః = ఉత్పన్న పదార్థములలో ప్రప్రథమమునుండి విద్యమానమైయున్న సూర్యలోకము, మఱియు అగ్నిః = అగ్ని, ఉషసామ్ = ఉషఃకాలమునకు, అగ్రమ్ = పూర్వముననే, అహాని = దినములను, అన్వఖ్యత్ = ప్రసిద్ధమొనర్చుచున్నదో, సూర్యస్య అగ్రమ్ = సూర్యునికి ముందుగానే, పురుత్రా రశ్మీన్ = అసంఖ్యాకకిరణములను, అన్వాతతంథ = వ్యాపింపజేయుచున్నదో మరియు, ద్యావా పృథివీ = పృథివీ సూర్యలోకములను ప్రసిద్ధపఱచుచున్నదో అటులనే నీవు విద్యావ్యవహారములను ప్రవృత్త మొనర్చుము. ॥౧౭॥

భావార్థము:— ఇందు వాచక లుప్తోపమాలంకారమున్నది. ఎటుల కారణరూప విద్యుత్తు కార్యరూపమైన ప్రసిద్ధాగ్నిక్రమముగ సూర్యుని, ఉషస్సును, దినములను ఉత్పన్న మొనర్చి పృథివ్యాది పదార్థములను ప్రకాశిత మొనర్చుచున్నవో అటులనే విద్వాంసులు సుందరశిక్ష గరపి, బ్రహ్మచర్య విద్యాధర్మానుష్ఠాన సుశీలములను సర్వత్ర ప్రచార మొనర్చి సకలమానవులను జ్ఞానానందములచే ప్రకాశిత మొనర్చవలయును. ॥౧౭॥ (౪౪౭)

---

౪౪౮ ఆగత్యేత్యస్య మయోభూ ఋషిః, అగ్నిర్ దేవతా, నిచృదనుష్టుప్ఛందః, గాన్ధారః స్వరః
అథ సభేశః కింవత్ కిం కుర్యాదిత్యాహ. సభాపతి రాజు ఎవనివలె నేమి చేయవలెను ?

ఆగత్య వాజ్యధ్వాన౨ం సర్వా మృధో వి ధూనుతే । అగ్నిం౨ం
సధస్థే మహతి చక్షుషా ని చికీషతే ॥౧౮॥

ఆగత్యేత్యా+గత్య, వాజీ, అధ్వానమ్, సర్వాః, మృధః, వి, ధూనుతే, అగ్నిమ్

సధస్థ ఇతి సధ+స్థే, మహతి, చక్షుషా, ని, చికీషతే, ॥౧౮॥

పదార్థః:– (ఆగత్య) (వాజీ) వేగవానశ్వః (అధ్వానమ్) మార్గమ్ (సర్వాః) (మృధః) సఙ్గ్రామాన్ (వి) (ధూనుతే) కమ్పయతి (అగ్నిమ్) (సధస్థే) సహస్థానే (మహతి) విశాలే (చక్షుషా) నేత్రేణ (ని) (చికీషతే) చేతుమిచ్ఛతి. ॥౧౮॥ అన్వయః:– హే విద్వన్రాజన్ ! భవాన్ యథా గృహస్థశ్చక్షుషా మహతి సధస్థేఽగ్నిం నిచికీషతే తథా సర్వాన్సంగ్రామాన్ విధూనోతు. గృహేగృహే విద్యానిచయం చ కరోతు. ॥౧౮॥ భావార్థః:– అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః గృహస్థా అశ్వవద్గత్వాగత్య శత్రూన్ జిత్వాగ్నేయాస్త్రాది విద్యాం సంపాద్య బలాబలం పర్యాలోచ్య రాగ ద్వేషాదీన్ శమిత్వాఽధార్మికాన్ శత్రూన్ జయేయుః. ॥౧౮॥

పదార్థము:– రాజా ! వాజీ = వేగవంతమైన గుర్రము, అధ్వానమ్ = తన మార్గమును, సర్వాః మృధః = సంగ్రామములన్నిటిని, విధూనుతే = ఎటుల కంపింపజేయునో, గృహస్థు డెటుల, చక్షుషా = నేత్రములతో, మహతి సధస్థే = సుందరమగు నొక స్థానమున, అగ్నిమ్ = అగ్నిని, నిచికేషతే = చయన మొనర్చగోరునో అటులనే నీవు సకల సంగరములను కంపింపజేయుము. ఇంటింట విద్యాప్రచార మొనర్చుము. ॥౧౮॥

భావార్థము:– ఇందు వాచక లుప్తోపమాలంకారమున్నది. గృహస్థు లశ్వముల వలె రాకపోక లొనర్చి, శత్రువులను జయించి, ఆగ్నేయాద్యస్త్ర విద్యల సాధించి, స్వబలాబలముల విచారించి, రాగద్వేషాది దోషముల శమింపజేసి అధర్మాత్ములగు శత్రువులను జయించవలెను. ॥౧౮॥ (౪౪౮)

---

౪౪౯ ఆక్రమ్యేత్యస్య మయోభూర్ఋషిః, అగ్నిర్ దేవతా, నిచృదనుష్టుప్ ఛందః, గాన్ధారః స్వరః

మనుష్యజన్మ ప్రాప్య విద్యా అధీత్యాతః కిం కర్తవ్య మిత్యాహ,

మానవజన్మను పొంది, విద్య నభ్యసించిన తర్వాత ఏమి చేయవలెను ?

ఆక్రమ్య వాజి న్పృథివీ మగ్ని మిచ్ఛ రుచా త్వమ్ ।
భూమ్యా వృత్వాయ నో బ్రూహి యతః ఖనేమ తం వయమ్ ॥౧౯॥

ఆక్రమ్యేత్యా+క్రమ్య, వాజిన్, పృథివీమ్, అగ్నిమ్, ఇచ్ఛ, రుచా, త్వమ్, భూమ్యాః, వృత్వాయ, నః, బ్రూహి, యతః, ఖనేమ, తమ్, వయమ్

పదార్థః:– (ఆక్రమ్య) (వాజిన్) ప్రశస్తవిజ్ఞానవన్ (పృథివీమ్) భూమిరాజ్యమ్ (అగ్నిమ్) అగ్నివిద్యామ్) (ఇచ్ఛ) (రుచా) ప్రీత్యా (త్వమ్) (భూమ్యాః) క్షితే ర్మధ్యే (వృత్వాయ) స్వీకృత్య. అత్ర క్త్వోయగితి యగామః (నః) అస్మాన్ (బ్రూహి) భూగర్భాగ్నివిద్యా ముపదిశ (యతః) (ఖనేమ) (తమ్) భూగోలమ్ (వయమ్) ॥॥౧౯॥ అన్వయః:– హేవాజిన్ విద్వన్సభేశ రాజంస్త్వం రుచా శత్రూనాక్రమ్య పృథివీ మగ్నిం చేచ్ఛ భూమ్యా నో వృత్వాయ బ్రూహి. యతో వయం తం ఖనేమ. ॥౧౯॥ భావార్థః:– మనుష్యై ర్భూగర్భాగ్నివిద్యయా పార్థివాన్ పదార్థాన్ సుపరీక్ష్య సువర్ణాదీని రత్నాన్యత్సాహేన ప్రాప్తవ్యాని, యే ఖనితారో భృత్యాః సన్తి తాన్ ప్రతి తద్విద్యోపదేష్టవ్యా. ॥౧౯॥

పదార్థము:– వాజిన్ = ప్రశంసిత జ్ఞానముగల సభాపతీ! విద్వాంసుడా! రాజా! త్వమ్ =

నీవు. ఉప = ప్రీతితో శత్రువులను. ఆక్రమస్వ = పాదాక్రాంతులుగ నొనర్చు, పృథివీమ్ = భూమి రాజ్యమును మఱియు, అగ్నిమ్ ఇచ్ఛ = [అగ్ని] విద్య నభిలషించుము. భూమ్యాః = భూమిమధ్య, నః = మమ్ము, వృత్వాయ = స్వీకరించి మాకై, బ్రూహి = భూగర్భ విద్యను, అగ్ని విద్యను ఉప దేశించుము. యతః = ఎందుకనగా, వయమ్ = మేము, తమ్ = ఆ విద్యయందు, ఖనేమ = సుప రిచితులము కావలయును. ॥౧౯॥

భావార్థము:— మానవులు భూగర్భాగ్ని విద్యలచే పృథివీస్థపదార్థములను చక్కగ పరీక్షించి సువర్ణాది రత్నములను ఉత్సాహముతో పొందవలయును. భూమిని త్రవ్వు భృత్యులకు కూడ నా విద్యను ఉపదేశించ వలయును. ॥౧౯॥ (౪౪౯)

---

౪౫౦ ద్యౌస్త ఇత్యస్య మయోభూర్ఋషిః, క్షత్రపతిర్ దేవతా, నిచృదార్షీ బృహతీ ఛందః, మధ్యమః స్వరః
మనుష్యాః కిం సాధ్నుయు రిత్యాహ.　　　మానవు లేమి సాధించవలయును ?

ద్యౌస్తే పృష్ఠం పృథివీ సధస్థ మాత్మాన్తరిక్షꣳ సముద్రో యోనిః।
విఖ్యాయ చక్షుషా త్వమభితిష్ఠ పృతన్యతః ॥౨౦॥

ద్యౌః, తే, పృష్ఠమ్, పృథివీ, సధస్థమితి సధ + స్థమ్, ఆత్మా, అన్తరిక్షమ్, సముద్రః, యోనిః, విఖ్యాయేతి వి + ఖ్యాయ, చక్షుషా, త్వామ్, అభి, తిష్ఠ, పృతన్యతః॥

పదార్థః— (ద్యౌః) ప్రకాశఇవ వినయః (తే) తవ (పృష్ఠమ్) అర్వాగ్వ్యవహారః (పృథివీ) భూమిరివ (సధస్థమ్) సహస్థానమ్ (ఆత్మా) స్వస్వరూపం (అన్తరిక్షం) ఆకాశఇవాక్షయోఽక్షోభః (సముద్రః) సాగర ఇవ (యోనిః) నిమిత్తమ్ (విఖ్యాయ) ప్రసిద్ధీకృత్య (చక్షుషా) లోచనేన (త్వామ్) (అభి) అభిముఖ్యే (తిష్ఠ) (పృతన్యతః) ఆత్మనః పృతనా మిచ్ఛతో జనస్య. ॥౨౦॥ అన్వయః:— హేవిద్వన్ ! రాజన్ ! యస్య తే తవ ద్యౌః పృష్ఠం పృథివీ సధస్థమన్తరిక్షమాత్మా సముద్రో యోని రస్తి స త్వం చక్షుషా విఖ్యాయ పృతన్యతోఽభితిష్ఠ. ॥౨౦॥ భావార్థః:— అత్ర వాచకలుప్తో పమాలంకారః యో న్యాయపథానుగామీ దృఢోత్సాహస్థానాత్మా యస్య ప్రయోజనాని వివేకసాధ్యాని సన్తి తస్య వీరసేనా జాయతే, స ధ్రువం విజయం కర్తుం శక్నుయాత్. ॥౨౦॥

పదార్థము:— విద్వాంసుడా! రాజా! తే = ఏ నీకు. ద్యౌః = ప్రకాశ సదృశ వినయ [యుక్తమైన], పృష్ఠమ్ = ఇవతలి వ్యవహారము, పృథివీ = భూమివలె నున్న, సధస్థమ్ = తోటి స్థితి, అంతరిక్షమ్ = ఆకాశమువలె అవినాశము క్షోభరహితమునగు, ఆత్మా = స్వస్వరూపము, సముద్రః = సముద్రమువలె, యోనిః = నిమిత్తమునున్నదో. త్వామ్ = అట్టి నీవు, చక్షుషా = విచారశక్తితో, విఖ్యాయ = స్వకీయైశ్వర్యమును ప్రసిద్ధపరచి. పృతన్యతః = పోరాడుటకు తనసేనను దూకింప నుంకించుచున్న మానవునకు, అభి = సమ్ముఖుడవై; తిష్ఠ = నిలబడుము. ॥౨౦॥

భావార్థము:— ఈ మంత్రమందు వాచకలుప్తోపమాలంకారమున్నది. ఎవడు న్యాయమార్గానుయాయియై దృఢములైన ఉత్సాహస్థానాత్మలను కలిగి యున్నాడో, ఎవని ప్రయోజనములు వివేక సాధ్యములో అతని సేన వీరత్వముగలది యగుచున్నది. అతడు నిశ్చయముగ విజయము పొందుటకు సమర్థుడగుచున్నాడు. ॥౨౦॥ (౪౫౦)

---

౪౫౧ ఉత్క్రామేత్యస్య మయోభూర్ఋషిః, ద్రవిణోదా దేవతా, ఆర్షీ పంక్తిశ్ఛందః, పంచమః స్వరః

మనుష్యై రిహ పరమపురుషార్థైరైశ్వర్యం జనితవ్య మిత్యాహ.
పరమపురుషార్థముతో ఐశ్వర్యమును సంపాదించుట మానవుల కర్తవ్యము.

ఉత్క్రామ మహతే సౌభగాయాస్మాదాస్థానాద్ ద్రవిణోదా వాజిన్ ।
వయꣳ స్యామ సుమతౌ పృథివ్యా అగ్నిం ఖనన్త ఉపస్థే అస్యాః ॥ ౨౧॥

ఉత్, క్రామ, మహతే, సౌభగాయ, అస్మాత్, ఆస్థానాదిత్యా + స్థానాత్, ద్రవిణోదా ఇతి ద్రవిణః + దాః, వాజిన్, వయమ్, స్యామ, సుమతావితి సు + మతౌ, పృథివ్యాః, అగ్నిమ్, ఖనన్తః, ఉపస్థ ఇత్యుప + స్థే, అస్యాః ॥ ౨౧॥

పదార్థః:- (ఉత్) (క్రామ) (మహతే) (సౌభగాయ) శోభనైశ్వర్యాయ (అస్మాత్) (ఆస్థానాత్) నివాసస్థానస్య సకాశాత్ (ద్రవిణోదాః) ధనప్రదః (వాజిన్) ప్రాప్తైశ్వర్య (వయమ్) (స్యామ్) (సుమతౌ) శోభనప్రజ్ఞాయామ్ (పృథివ్యాః) భూమేః (అగ్నిమ్) (ఖనన్తః) (ఉపస్థే) సామీప్యే (అస్యాః) ॥౧౨॥ అన్వయః- హే వాజిన్ ! విద్వన్ ! యథా ద్రవిణోదా అస్యాః ప్రథివ్యా అస్మాదాస్థానాదుపస్థేఽగ్నిం ఖనన్తో వయం మహతే సౌభగాయ సుమతౌ ప్రవృత్తాః స్యాప తథా త్వముత్క్రామ. ॥౨౧॥ భావార్థః:- మనుష్యా ఇహైశ్వర్యప్రాప్తయే సతతముత్తిష్ఠేరన్, పరస్పరం సమ్మత్యా పృథివ్యాదేః సకాశాద్రత్నాని ప్రాప్నుయుః. ॥౨౧॥

పదార్థము:- వాజిన్ = ఐశ్వర్యమునుపొందిన విద్వాంసుడా ! ద్రవిణోదాః = ధనదాత ! ఎటుల, అస్యాః పృథివ్యాః = ఈ భూమియొక్క, అస్మాత్ ఆస్థానాత్ = ఈ నివాసస్థానమునకు, ఉపస్థే = సమీపమున, అగ్నిమ్ = అగ్నివిద్యను, ఖనంతః = అన్వేషించు, వయమ్ = మేము, మహతే సౌభగాయ = గొప్ప సుందరైశ్వర్యముకొరకు, సుమతౌ = సుబుద్ధియందు ప్రవృత్తులము, స్యామ = అగుదుమో అటులనే, నీవును, ఉత్క్రామ = ఉన్నతిని పొందుము. ॥౨౧॥

భావార్థము:-మానవులైశ్వర్యప్రాప్తికై లోకమున సతతము ద్యమించవలయును.పరస్పరము కలసి మెలసి పృథివ్యాదులనుండి రత్నములను పొందవలయును. ॥౨౧॥ (౪౫౧)

---

౪౫౨ ఉదక్రమీదిత్యస్య మయోభూర్ఋషిః, ద్రవిణోదా దేవతా, నిచృదార్షీ త్రిష్టుప్ఛందః, ధైవతః స్వరః
మనుష్యైరిహ కింవద్భూత్వా కిం ప్రాప్నుయు రిత్యాహ.
మానవుడీ లోకమున దేనివలె నై యేమి పొందవలెను ?

ఉదక్రమీద్ ద్రవిణోదా వాజ్యర్వాకః సులోకꣳ సుకృతం పృథివ్యామ్ ।
తతః ఖనేమ సుప్రతీక మగ్నిꣳ స్వో రుహాణా అధినాకముత్తమమ్ ॥ ౨౨॥

ఉత్, అక్రమీత్, ద్రవిణోదా ఇతి ద్రవిణః + దాః, వాజీ, అర్వా, అకరిత్యకః, సు, లోకమ్, సుకృతమితి సు + కృతమ్, పృథివ్యామ్, తతః, ఖనేమ, సుప్రతీకమితి సు+ప్రతీకమ్, అగ్నిమ్, స్వ ఇతి స్వః, రుహాణాః, అధి, నాకమ్,

ఉ॒త్త॒మమి॒త్యు॑త్+త॒మమ్ ॥ ౨౨ ॥

భావార్థః:- (ఉత్) (అక్రమీత్) ఉత్తమతయా క్రమణం కుర్యాత్ (ద్రవిణోదాః) ధనదాతా (వాజీ) వేగవాన్ (అర్వా) అశ్వఇవ (అకః) కుర్యాత్ (సు) (లోకమ్) ద్రష్టవ్యమ్ (సుకృతమ్) ధర్మాచరేణ ప్రాప్యమ్ (పృథివ్యామ్) (తతః) (ఖనేమ) (సుప్రతీకమ్) శోభనా ప్రీతి ర్యస్య తమ్ (అగ్నిమ్) వ్యాపకం విద్యుదాఖ్యమ్ (స్వః) సుఖమ్ (రుహాణాః) ప్రాదుర్భవన్తః (అధి) (నాకమ్) అవిద్యమాన దుఃఖమ్ (ఉత్తమమ్) అతిశ్రేష్ఠమ్. ॥ ౨౨ ॥ అన్వయః:- హేభూగర్భవిద్యావిద్విద్వన్! ద్రవిణోదా భవాన్ యథా వాజ్యర్వా తథా పృథివ్యామధ్యుదక్రమీత్ సులోకం సుకృతముత్తమం నాక మకః సిద్ధం కుర్యాత్. తతః స్వో రుహాణా వయమస్యాం సుప్రతీకమగ్నిం ఖనేమ. ॥ ౨౨ ॥ భావార్థః:- అత్రవాచకలుప్తోపమాలంకారః. హే మనుష్యాః! సర్వే వయం మిలిత్వా యథా పృథివ్యామశ్వో విక్రమతే తథా పురుషార్థినో భూత్వా పృథివ్యాదివిద్యాం ప్రాప్య దుఃఖాన్యుల్లంఘ్య సర్వోత్తమం సుఖం ప్రాప్నుయామ. ॥ ౨౨ ॥

పదార్థము:- భూగర్భవిద్యావిదుడవైన విద్వాంసుడా! ద్రవిణోదాః = ధనదాతవైన నీవు, వాజీ = బలముగల, అర్వా = అశ్వము పైకెగురునటుల, పృథివ్యామ్ = భూలోకమున, ఉదక్రమీత్ = సర్వాధికోన్నతిని పొందుము. సుకృతమ్ = ధర్మాచరణమువలన పొందదగినది, సులోకమ్ = చూడదగినది, ఉత్తమమ్ = అతి శ్రేష్ఠమైనదియు నగు, నాకమ్ = సకలదుఃఖరహితమగు సుఖమును, అకః = సాధించుము, తతః = అతర్వాత, స్వః = సుఖపూర్వకముగ, రుహాణాః = ప్రకటితుల మగుచు నున్న మేమును ఈ పృథివి మీద, సుప్రతీకమ్ = సుందరమైన ప్రీతికి విషయమగు, అగ్నిమ్ = వ్యాపకమైన విద్యుద్రూపాగ్నిని, ఖనేమ = అన్వేషించెదముగాక! ॥ ౨౨ ॥

భావార్థము:- ఈ మంత్రమునందు వాచక లుప్తోపమాలంకార మున్నది. మానవులారా! అశ్వము లెటుల భూమిమీద సుందర చిత్రగతులతో విచరించునో; అటులనే మీరు మేము అందరము కలసి పురుషార్థులమై పృథివ్యాది పదార్థ విద్యను పొంది, సకల దుఃఖములను దూరమొనర్చి, సర్వోత్తమ సుఖమును పొందుదుము గాక! ॥ ౨౨ ॥ (౪౫౨)

---

౪౫౩ ఆత్వేత్యస్య గృత్సమద ఋషిః, ప్రజాపతిర్ దేవతా, ఆర్షీ త్రిష్టుప్ ఛందః, ధైవతః స్వరః

మనుష్యా వ్యాపినం వాయుం కేన జానీయు రిత్యాహ.

వ్యాపకమైన వాయువు నే సాధనముచే గ్రహించవలెను?

ఆ త్వా॑ జిఘర్మి॒ మన॑సా ఘృ॒తేన॑ ప్రతిక్షి॒యన్తం॒ భువ॑నాని॒ విశ్వా॑ । పృ॒థుం తి॑ర॒శ్చా వయ॑సా బృ॒హన్తం॒ వ్యచి॑ష్ఠ॒ మన్నై॑ రభ॒సం దృశా॑నమ్ ॥ ౨౩ ॥

ఆ, త్వా॒, జి॒ఘ॒ర్మి॒, మన॑సా, ఘృ॒తేన॑, ప్ర॒తి॒క్షి॒యన్త॒మితి॑ ప్రతి+క్షి॒యన్త॑మ్, భువ॑నాని, విశ్వా॑, పృ॒థుమ్, తి॒ర॒శ్చా, వయ॑సా, బృ॒హన్త॑మ్, వ్యచి॑ష్ఠమ్, అన్నైః॑, ర॒భ॒సమ్, దృశా॑నమ్ ॥ ౨౩ ॥

పదార్థః:- (ఆ) (త్వా) త్వామ్ (జిఘర్మి) (మనసా) (ఘృతేన) ఆజ్యేన (ప్రతిక్షియన్తమ్) ప్రత్యక్షం నివసన్తం (భువనాని) భవన్తి యేషు తాని వస్తూని, (విశ్వా) సర్వాణి (పృథుమ్) విస్తీర్ణమ్

(తిరశ్చా)యేన తిరోఽఞ్చతి తేన(వయసా)జీవనేన(బృహన్తమ్)మహాన్తమ్(వ్యచిష్ఠమ్)అతిశయేన విచితారం ప్రక్షేప్తారమ్. (అన్నైః) యవాదిభిః (రభసమ్) వేగవన్తమ్ (దృశానమ్)సంప్రేక్షణీయమ్ ॥౨౩॥ అన్వయః :- హే జిజ్ఞాసో! యథాఽహం మనసా ఘృతేన సహ విశ్వా భువనాని ప్రతి క్షియన్తం తిరశ్చా వయసా పృథుం బృహన్త మన్నైః సహ రభసం వ్యచిష్ఠం దృశానం వాయు మాజిఘర్మి తథా త్వామప్యేనం ధారయామి. ॥౨౩॥ భావార్థః :- అత్ర వాచకలుప్తో మాలంకారః. మనుష్యా అగ్నిద్వారా సుగన్ధ్యాదీని ద్రవ్యాణి వాయౌ ప్రక్షిప్య తేన యుక్తసుగంధే నారోగీకృత్య దీర్ఘం జీవనం ప్రాప్నువన్తు. ॥౨౩॥

పదార్థము :- జ్ఞానమునుగోరు పురుషా ! ఎటుల నేను. మనసా = మనస్సుతోను మఱియు, ఘృతేన = నేతితోను. విశ్వా భువనాని = లోకములోనున్న సమస్తవస్తువులను, ప్రతిక్షియంతమ్ = ప్రత్యక్షముగ నివసింపజేయునది. నిశ్చయమొనరింపజేయునది.తిరశ్చా = వంకరగ నడచునది. వయసా = జీవనముచే, పృథుమ్ = విస్తారయుక్తమైనది, బృహంతమ్ = గొప్పది, అన్నైః = యవాద్యన్నములచే, రభసమ్ = బలముగలది.వ్యచిష్ఠమ్ = అతిశయముగ విసరివేయగలది, దృశానమ్ = చూడదగినదియునగు వాయువుయొక్క గుణములను, ఆజిఘర్మి = చక్కగ ప్రకాశింపజేయుచున్నానో అటులనే, త్వామ్ = నిన్నును ఈ వాయుగుణములచే ధారణమొనరింపజేయు చున్నాను. ॥౨౩॥

భావార్థము :- వాచక లుప్తోపమాలంకార మిందున్నది. మానవులగ్నిద్వారా సుగంధాది ద్రవ్యములను వాయువునందు ప్రవేశింపజేసి, ఆ సుగంధముచే రోగములను దూరమొనర్చి దీర్ఘాయువును పొందవలయును. ॥౨౩॥ (౧౧।౨౩)

౧౧।౨౪ ఆవిశ్వత ఇత్యస్య గృత్సమద ఋషిః, అగ్నిర్ దేవతా, ఆర్షీపంక్తిశ్ఛందః, పఞ్చమః స్వరః
పునః కీదృశౌ వాయ్వగ్నీ స్త ఇత్యాహ. అగ్ని వాయువు లెటువంటి గుణములు గలవి ?

ఆ విశ్వతః ప్రత్యఞ్చం జిఘర్మ్యరక్షసా మనసా తజ్జుషేత। మర్యశ్రీః
స్పృహయద్వర్ణో అగ్నిర్నాభిమృశే తన్వా జర్భురాణః ॥౨౪॥

ఆ, విశ్వతః, ప్రత్యఞ్చమ్, జిఘర్మి, అరక్షసా, మనసా, తత్, జుషేత, మర్యశ్రీరితి మర్య + శ్రీః, స్పృహయద్వర్ణ ఇతి స్పృహయత్ + వర్ణః, అగ్నిః, న, అభిమృశ ఇత్యభి + మృశే తన్వా, జర్భురాణః ॥౨౪॥

పదార్థః :- (ఆ) (విశ్వతః)సర్వతః (ప్రత్యఞ్చమ్) ప్రత్యగఞ్చతీతి శరీరస్థం వాయుమ్(జిఘర్మి) (అరక్షసా) రక్షోవద్దుష్టతా రహితేన(మనసా) చిత్తేన(తత్)తేజః(జుషేత)(మర్యశ్రీః)మర్త్యానాం మనుష్యాణాం శ్రీరివ(స్పృహయద్వర్ణః)యః స్పృహయద్భిర్వర్ణ్యతే స్వీక్రియతే స ఇవ(అగ్నిః)శరీరస్థా విద్యుత్ (న)ఇవ(అభిమృశే)ఆభిముఖ్యేన మృశన్తి సహన్తే యేన తస్మై(తన్వా)శరీరేణ(జర్భురాణః)భృశం గాత్రాణి వినామయత్. అత్ర జృభీ ధాతో రౌణాదిక ఉరాసన్ ప్రత్యయః. ॥౨౪॥ అన్వయః :- మనుష్య! న యథా విశ్వతోఽగ్నిర్వాయు శ్చాభిమృశేఽస్తి, యథా తన్వా జర్భురాణః స్పృహయద్వర్ణో మర్యశ్రీ రహం యం ప్రత్యఞ్చమరక్షసా మనసాఽఽజిఘర్మి తథా తజ్జుషేత. ॥౨౪॥ భావార్థః :- అత్రోపమా వాచక లుప్తోపమాలంకారౌ. హే మనుష్యాః! యూయం లక్ష్మీప్రాపకై రగ్న్యాదిపదార్థై ర్విదితైః కార్యేషు సంయుక్తైః శ్రీమన్తో భవత. ॥౨౪॥

పదార్థము :— మానవులారా ! న = ఎటుల, విశ్వతః = అన్నిదిశలనుండి, అగ్నిః = విద్యుత్తు ప్రాణవాయువులు శరీరమున వ్యాపకములై, అభిమృశే = సహించువానికి హితకరములై యున్నవో, ఎటుల, తన్వా = శరీరముతో, జర్భురాణః = శీఘ్రముగ హస్తపాదాద్యంగములను చాలన మొనర్చువాడను, స్పృహయద్వర్ణః = వాంఛించువారిచే స్వీకరించబడిన వానివంటివాడను, మర్త్యశ్రీః = మానవునిశోభతో తుల్యుడను, వాయువువలె వేగము గలవాడను నై నేను, ప్రత్యంచమ్ = శరీరములోని వాయువును నిరంతము చలింపజేయు నే విద్యుత్తును, అరక్షసా = రాక్షసుల దుష్టత్వ రహితమైన, మనసా = చిత్తముతో, అజిఘర్మి = ప్రకాశితమొనర్చుచున్నానో అటులనే. తత్ = ఆ తేజస్సును, జుషేత = సేవించుము. ॥౨౪॥

భావార్థము :— ఇందుపమావాచక లుప్తోపమాలంకారములున్నవి. మానవులారా ! మీరు లక్ష్మిని లభింపజేయు నగ్న్యాది పదార్థముల నెఱిగి వానిని కార్యములందు సంయోగ మొనరించి ధనవంతులు గండు. ॥౨౪॥ (౪౨౪)

---

౪౨౫ పరివాజపతి రిత్యస్య సోమక ఋషిః, అగ్నిర్దేవతా, నిచృద్గాయత్రీ ఛందః, షడ్జః స్వరః

పున ర్గృహస్థః కీదృశో భవే దిత్యాహ. మరల గృహస్థు డెటువంటివాడుగా నుండవలయును ?

పరి॒ వాజ॑పతిః క॒వి ర॒గ్ని ర్హ॒వ్యాన్యక్ర॒మీత్ । దధ॒ద్రత్నా॑ని దా॒శుషే॑ ॥౨౫॥

పరి॑, వాజ॑పతి॒ రితి॒ వాజ॑+పతిః క॒విః, అ॒గ్నిః, హ॒వ్యాని॑, అ॒క్ర॒మీ॒త్, దధ॑త్, రత్నా॑ని, దా॒శుషే॑ ॥౨౫॥

పదార్థః :— (పరి)సర్వతః (వాజపతిః) అన్నాదిరక్షకో గృహస్థ ఇవ(కవిః) క్రాన్తదర్శనః (అగ్నిః)ప్రకాశమానః(హవ్యాని)హోతుం గృహీతుం యోగ్యాని వస్తూని(అక్రమీత్)క్రామతి(దధత్)ధరన్(రత్నాని)సువర్ణాదీని(దాశుషే)దాతుం యోగ్యాయ విదుషే. ॥౨౫॥ అన్వయః :— హే విద్వన్! యో వాజపతిః కవి ర్దాతా గృహస్థో దాశుషే రత్నాని దధ దివాగ్ని ర్హవ్యాని పర్యక్రామేత్తం త్వం జానీహి. ॥౨౫॥ భావార్థః :— అత్ర వాచక లుప్తోపమాలంకారః. విద్వానగ్నినా పృథివీస్థపదార్థేభ్యో ధనం ప్రాప్య సుమార్గే సత్పాత్రేభ్యో దత్త్వా విద్యాప్రచారేణ సర్వాన్ సుఖయేత్. ॥౨౫॥

పదార్థము :— విద్వాంసుడా! వాజపతిః = అన్నాదులను రక్షించు గృహస్థులవలె, కవిః = బహుదర్శియు దాతయునగు నే గృహస్థుడు, దాశుషే = దానమివ్వదగిన విద్వాంసునికై, రత్నాని = సువర్ణాద్యుత్తమ పదార్థములను, దధత్ = ధారణమొనర్చువానివలె, అగ్నిః = ప్రకాశవంతుడగు నే పురుషుడు, హవ్యాని = ఇవ్వదగిన వస్తువులను, పరి = అన్నిదిశలనుండి, అక్రమీత్ = పొందుచున్నాడో అతనిని నీవు తెలుసుకొనుము. ॥౨౫॥

భావార్థము :— ఇందు వాచకలుప్తోపమాలంకారమున్నది. అగ్నివిద్యా సహాయముచే, పృథివీస్థ పదార్థముల నుండి ధనమును పొంది సుమార్గమున వ్యయమొనర్చి, ధర్మాత్ములకు దానమిచ్చి విద్యాప్రచారముచే నందరికి సుఖము చేకూర్చుట విద్వాంసుని కర్తవ్యము. ॥౨౫॥ (౪౨౫)

---

౪౨౬ పరిత్వేత్యస్య సాయు ఋషిః, అగ్నిర్దేవతా, అనుష్టుప్ ఛందః, గాన్ధారః స్వరః

కీదృశః సేనాపతిః కార్య ఇత్యాహ. ఎటువంటి వానిని సేనాపతిగ నొనర్చ వలయును ?

పరి త్వాగ్నే పురం వయం విప్రం సహస్య ధీమహి । ధృషద్వర్ణం
దివే దివే హన్తారం భఙ్గురావతామ్ ॥౨౮॥

పరి, త్వా, అగ్నే, పురమ్, వయమ్, విప్రమ్, సహస్య, ధీమహి, ధృషద్వర్ణమితి ధృషత్+వర్ణమ్, దివేదివ ఇతి దివే+దివే, హన్తారమ్, భఙ్గురావతామ్, భఙ్గురవతామితి భఙ్గుర+వతామ్, ॥౨౮॥

పదార్థః :- (పరి)(త్వా) త్వామ్(అగ్నే) విద్యయా ప్రకాశమాన! (పురమ్)యేన సర్వాన్ పిపర్తి తత్(వయమ్)(విప్రమ్)విద్వాంసమ్(సహస్య)య ఆత్మనః సహో బలమిచ్ఛతి తత్సంబుద్ధౌ (ధీమహి)ధరేమ. అత్ర డుధాఞ్ ధాతో ర్లిఙి ఆర్ధధాతుకత్వాచ్ఛబభావః(ధృషద్వర్ణమ్)ధృషత్ ప్రగల్భో దృఢో వర్ణో యస్య తమ్(దివేదివే)ప్రతిదినమ్(హన్తారమ్)(భఙ్గురావతామ్)కుత్సితా భఙ్గురాః ప్రహతాః ప్రకృతయో విద్యన్తే యేషాం తేషామ్. ॥౨౮॥ హే సహస్యాగ్నే! యథా వయం దివేదివే భఙ్గురావతాం పురమగ్నిమివ హన్తారం ధృషద్వర్ణం విప్రం త్వా పరిధీమహి తథా త్వమస్మాన్ధర. ॥౨౮॥ భావార్థః :- అత్ర వాచక లుప్తోపమాలంకారః. రాజప్రజాజనైర్న్యాయేన ప్రజారక్షకోఽగ్నివచ్ఛత్రుహన్తా సర్వదా సుఖప్రదః సేనేశో విధేయః. ॥౨౮॥

పదార్థము:- సహస్య = తనకై బలమును కోరువాడా! అగ్నే = అగ్నివలె విద్యచే ప్రకాశమానుడవగు విద్వాంసుడా! ఎటుల, వయమ్ = మేము, దివే దివే = ప్రతిదినము, భంగురావతామ్ = కుటిలస్వభావము గలవారల, పురమ్ = నగరమునకు అగ్నివంటివాడవు, హంతారమ్ = చంపువాడవు, ధృషద్వర్ణమ్ = దృఢమైన సుందర వర్ణము గల వాడవు, విప్రమ్ = విద్వాంసుడవునగు, త్వా = నిన్ను, పరి = అన్ని విధముల, ధీమహి = ధారణమొనర్చెదమో అటులనే నీవు మమ్ము ధారణమొనర్చుము. ॥౨౮॥

భావార్థము:- వాచక లుప్తోపమాలంకార మిందున్నది. రాజు ప్రజలు "న్యాయముగ ప్రజల రక్షణ యొనర్చువాడు, అగ్నివలె శత్రుసంహారకుడు, అన్నికాలములందు సుఖము నిచ్చువాడునగు పురుషుని సేనాపతిగ" నొనర్చవలెను. ॥౨౮॥ (౪౫౮)

---

౪౫౯ త్వమగ్నే ఇత్యస్య గృత్సమద ఋషిః, అగ్నిర్దేవతా, పంక్తిశ్ఛందః. పఞ్చమః స్వరః
పునః సభేశః కీదృశో భవేదిత్యాహ. సభాధ్యక్షు డెటువంటివాడు గావలయును ?

త్వమగ్నే ద్యుభి స్త్వమాశుశుక్షణి స్త్వమద్భ్యస్త్వ మశ్మనస్పరి । త్వం
వనేభ్య స్త్వమోషధీభ్యస్త్వం నృణాం నృపతే జాయసే శుచిః ॥౨౯॥

పదార్థము :— ఓ పతీ ! ఏ నీవు, మిత్రః = అందఱికి మిత్రుడవై, ప్రజాభ్యః = పాలించదగు ప్రజలకై, అయక్ష్మాయ = ఆరోగ్యమునకై, జ్యోతిషా సహ = విద్యాన్యాయసుశిక్షల ప్రకాశముతో, పృథివీమ్ = అంతరిక్షమును, చ = మఱియు, భూమిమ్ = పుడమిని, సంసృజ్య = సంబంధ మొనరించి నాకు సుఖమిచ్చుచున్నావో అట్టి, సుజాతమ్ = చక్కగ ప్రసిద్ధుడవు, జాతవేదసమ్ = వేదములనెఱిగినవాడవునగు, త్వా = నిన్ను నేను, సంసృజామి = ప్రసిద్ధమొనర్చుచున్నాను. ॥౫౩॥

భావార్థము :— స్త్రీ పురుషులు శ్రేష్ఠగుణవంతులైన విద్వాంసుల సాంగత్యమున శుద్ధాచారమును గ్రహించి శరీరాత్మల యారోగ్యమును పొంది సుసంతానమును బడయవలయును ॥౫౩॥౧౧-౫౩

౧౧.౫౪ రుద్రా ఇత్యస్య సింధుద్వీప ఋషిః, రుద్రా దేవతాః, అనుష్టుప్ ఛన్దః గాన్ధారః స్వరః.
పున స్తమేవ విషయ మాహ. మరల విషయ మయ్యదియే.

రు॒ద్రాః స॒ꣳసృజ్య పృథి॒వీం బృ॒హజ్జ్యోతిః॒ సమీ॑ధిరే ।

తేషాం భానురజస్ర ఇచ్ఛుక్రో దేవేషు రోచతే ॥౫౪॥

రుద్రాః, సంసృజ్యేతి సమ్+సృజ్య, పృథివీమ్, బృహత్, జ్యోతిః, సమ్, ఈధిరే, తేషామ్, భానుః, అజస్రః, ఇత్, శుక్రః, దేవేషు, రోచతే ॥౫౪॥

పదార్థః :- (రుద్రాః) యథా ప్రాణరూపా వాయవః (సంసృజ్య)సూర్యముత్పాద్య (పృథివీమ్) (బృహత్)మహత్ (జ్యోతిః) ప్రకాశమ్ (సమ్)(ఈధిరే)దీపయన్తి (తేషామ్) వాయూనాం సకాశాదుత్పాద్య (భానుః) సూర్యః (అజస్రః) బహురజస్రం ప్రకాశో నిరన్తరః విద్యతే యస్మిన్ సః,అత్ర అర్శ ఆదిత్వాదచ్ (ఇత్) ఇవ(శుక్రః)భాస్వరః(దేవేషు)దివ్యేషు పృథివ్యాదిషు (రోచతే) ప్రకాశతే. ॥౫౪॥ అన్వయః :- హే స్త్రీపురుషా యథా రుద్రాః సూర్యం సంసృజ్య పృథివీం బృహజ్జ్యోతిః సమీధిరే తేషాం సకాశాదుత్పన్నః శుక్రో భాను ర్దేవే ష్వజస్రో రోచత ఇదివ విద్యా న్యాయార్కముత్పాద్య ప్రజాజనాన్ ప్రకాశయతే తేభ్యః ప్రజాసు దివ్యాని సుఖాని ప్రచారయత. ॥౫౪॥

భావార్థః :- అత్రోపమాలంకారః. యథా వాయుః సూర్యస్య సూర్యః ప్రకాశస్య ప్రకాశ శ్చాక్షుష వ్యవహారస్య చ కారణ మస్తి, తథైవ స్త్రీపురుషాః పరస్పరస్య సుఖస్య సాధనోపసాధన కారిణో భూత్వా సుఖాని సాధయేయుః. ॥౫౪॥

పదార్థము :- స్త్రీ పురుషులారా ! ఇత్ = ఎటుల, రుద్రాః = ప్రాణవాయువున కవయవము లైన సమానాదివాయువులు, సంసృజ్య = సూర్యుని సృజించి, పృథివీమ్ = భూమిని, బృహత్ జ్యోతిః = గొప్పప్రకాశముతో, సమీధిరే = ప్రకాశింపజేయుచున్నవో, తేషామ్ = వాని నుండి పుట్టిన, శుక్రః = కాంతిమంతుడైన, భానుః = సూర్యుడు, దేవేషు = దివ్యపృథివ్యాదులందు, అజస్రః = నిరంతరము, రోచతే = ప్రకాశమొనర్చు చున్నాడు. అటులనే విద్యాన్యాయరూపసూర్యుని నుత్పన్న మొనర్చి ప్రజలను ప్రకాశిత మొనర్చి మఱియు వానిచే ప్రజలందు సుఖమును వ్యాపింపజేయుడు ॥౫౪॥

భావార్థము :- ఉపమాలంకార మిందున్నది. వాయువు సూర్యునకు, సూర్యుడు ప్రకాశమునకు, ప్రకాశము నేత్రములతో చూచు వ్యవహారమునకు కారణమై యున్నటుల స్త్రీ పురుషులు పరస్పర సుఖపు సాధనోపసాధనముల సమకూర్చుకొనువారై సుఖములను సాధించ వలయును. ॥౫౪॥

---

౫౫ సంసృష్టా మిత్యస్య సిన్ధుద్వీప ఋషిః, సినీవాలీ దేవతా, విరాడనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.
స్త్రీభిః కిం భూతాః సేవికా రక్షణీయా ఇత్యాహ. స్త్రీలు ఎటువంటి దాసిని ఉంచవలయును?

సంసృష్టాం వసుభీ రుద్రైర్ధీరైః కర్మణ్యాం మృదమ్ ।
హస్తాభ్యాం మృద్వీం కృత్వా సినీవాలీ కృణోతు తామ్ ॥౫౫॥

సంసృష్టామితి సమ్+సృష్టామ్, వసుభిరితి వసు+భిః, రుద్రైః, ధీరైః, కర్మణ్యామ్, మృదమ్, హస్తాభ్యామ్, మృద్వీమ్, కృత్వా, సినీవాలీ, కృణోతు, తామ్

పదార్థః :- (సంసృష్టామ్) సమ్యక్ సుశిక్షయా నిష్పాదితామ్ (వసుభిః) కృతేన చతుర్వింశతి వర్ష బ్రహ్మచర్యేణ ప్రాప్తవిద్యైః (రుద్రైః) సేవితేన చతుశ్చత్వారింశద్వర్ష బ్రహ్మచర్యేణ విద్యాబలయుక్తైః (ధీరైః)సుసంయమైః (కర్మణ్యామ్) యా కర్మభిః సంపద్యతే తామ్. అత్ర కర్మవేషా

ద్యత్. అ. ౫. ౧. ౧౦౦ ఇతి కర్మశబ్దాత్ సంపాదిన్యర్థే యత్(మృదమ్)కోమలాఙ్గీమ్(హస్తాభ్యామ్) (మృద్వీమ్) మృదుగుణ స్వభావామ్ (కృత్వా) (సినీవాలీ) యా సినీః ప్రేమబద్ధాః కన్యా బలయతి సా (కృణోతు) కరోతు (తామ్) ॥౫౫॥ అన్వయః :- హే పతే ! భవాన్ శిల్పీ హస్తాభ్యాం కర్మణ్యాభ్యాం మృదమివ ధీరై ర్వసుభీ రుద్రై ర్యా శిక్షయా సంసృష్టాం మృద్వీం కృణోతు యా సినీవాలీ వర్త్తతే తాం స్త్రియం కృత్వా సుఖయతు. ॥౫౫॥ భావార్థః :- అత్ర వాచక లుప్తోవమాలఙ్కారః. యథా కులాలాదిభిః శిల్పిభి ర్జలేన మృత్తికాం కోమలాం కృత్వా తత్సంస్కారాన్ ఘటాదీన్ రచయిత్వా సుఖకార్యాణి సాధ్నువన్తి. తథైవ విద్వద్భి ర్మాతాపితృభిః శిక్షితా హృద్యాః కన్యాః బ్రహ్మచారిణో వివాహాయ సంగృహ్య గృహకృత్యాని సాధ్నువన్తు. ॥౫౫॥

పదార్థము :- పతీ ! నీవు, శిల్పి ఎటుల, హస్తాభ్యామ్ = చేతులతో కర్మణ్యామ్ = క్రియచే సిద్ధమొనర్చబడిన, మృదమ్ = మట్టిని యోగ్యమైన దానిగాచేయుచున్నాడో అటుల. ధీరైః = మంచి సంయమము గలవారు.వసుభిః = ఇరువదినాలుగువత్సరములు బ్రహ్మచర్యమును సేవించి విద్యను పొందినవారు, రుద్రైః = నలుబదినాలుగు వత్సరములు బ్రహ్మచర్యవ్రతమును సేవించి విద్యాబలములను పొందినవారునైన వారిచే, సంసృష్టామ్ = సుశిక్షను పొందిన బ్రహ్మచారిణియైన యువతిని, మృద్వీమ్ = కోమలగుణ స్వభావములుగలదానిగ. కృణోతు = చేయుము. ఏ స్త్రీ, సినీవాలీ = ప్రేమ బద్ధలైన కన్యలను బలవంతురాండ్రుగ జేయుచున్నదో. తామ్ = ఆబిడను స్వస్త్రీగా నొనర్చుకొని సుఖపడుడు. ॥౫౫॥

భావార్థము :- వాచక లుప్తోపమాలంకారమిందున్నది. కుంభకారాది శిల్పులు జలమును మట్టిని కోమలముగనొనర్చి దానిచే ఘటాది పదార్థముల నొనర్చి సుఖకార్యములను సాధించుచున్నటులవిద్వాంసులైన మాతాపితలచే శిక్షణపొందినవారు హృదయాకర్షకలు. హృద్యులు బ్రహ్మచారిణులునైన కన్యలను వివాహమాడి పురుషులు సర్వకార్యములను సాధించెదరు గాక. ॥౫౫॥ (౪౭౫)

---

౫౬. సినీవాలీత్యస్య సింధుద్వీప ఋషిః అదితి ర్దేవతా, విరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవాహ. పూర్వోక్త విషయమే.

సినీవాలీ సుకపర్దా సుకురీరా స్వౌపశా । సా తుభ్యమదితే

మహ్యోఖాం దధాతు హస్తయోః ॥౫౬॥

సినీవాలీ, సుకపర్దేతి సు+కపర్దా, సుకురీరేతి సు+కురీరా, స్వౌపశేతి సు+ఔపశా, సా, తుభ్యమ్, అదితే, మహి, ఆ, ఉఖామ్, దధాతుహస్తయో ॥౫౬॥

పదార్థః :- (సినీవాలీ) ప్రేమాస్పదాఖ్యా (సుకపర్దా) సుకేశీ (సుకురీరా) శోభనాని కురీరాణ్యలంకృతా న్యాభూషణాని యయా సా. కృఞ ఉచ్చ. ఉ. ౪. ౩౪. ఇతి ఈరన్ ప్రత్యయః (స్వౌపశా) ఉప సమీపే శ్యతి తనూకరోతి యయా పాకక్రియయా సోపశా తస్యా ఇదం కర్మ ఔపశం తచ్ఛోభనం విద్యతే యస్యాః సా (సా) (తుభ్యమ్) (అదితే) అఖండితానన్దే (మహి) పూజ్యే (ఆ) (ఉఖామ్) సూపాది సాధనీం స్థాలీమ్ (దధాతు) (హస్తయోః) ॥౫౬॥ అన్వయః :- హే మహ్యదితే యా సుకపర్దా సుకురీరా స్వౌపశా యస్యై తుభ్యం హస్తయో రుఖాం దధాతు, సా త్వయా సంసేవ్యా. ॥౫౬॥ భావార్థః :- పతిభిః స్త్రీభిః సుశిక్షితా శ్చతురాః పరిచారికా రక్షణీయాః యతః సర్వాః

పాకాదిసేవా యథాకాలం స్యుః ॥౫౮॥

పదార్థము :- మహీ = సత్కారమునకు యోగ్యురాలా। అదితే = అఖండితానందమును భోగించుదానా : సినీవాలి = ప్రేమబద్ధురాలు, సుకపర్దా = సుకేశవతి, స్వంగురీరా = సుందరశ్రేష్ఠకార్యముల నాచరించునది. స్వోపశా = మంచిగ స్వాదిష్ఠపదార్థముల తయారుచేయునదియు నగు నో స్త్రీ,తుభ్యమ్ = ఏ నీకొరకు. హస్తయోః = చేతులందు. ఉఖామ్ = పప్పుమొదలైన వానినివండుపాత్రను, దధాతు = ధరణమొనర్చునో. సా = ఆమెను నీవు చక్కగ సేవించుము. ॥౫౮॥

భావార్థము :- శ్రేష్ఠ స్త్రీలు శిక్షితరాండ్రు చతురలు నగు దాసీలను పాకాదులు సరిగా సకాలములో జరుగునటుల నియమించవలయును. ॥౫౮॥ (౪౨౮)

---

౪౨౯ ఉఖామిత్యస్య సిన్ధుద్వీప ఋషిః, అదితి ర్దేవతా, భురిగ్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పున స్తమేవ విషయ మాహ. విషయ మయ్యాదియే.

ఉఖాం కృణోతు శక్త్యా బాహుభ్యా మదితి ర్ధియా। మాతా పుత్రం

యథోపస్థే సాగ్నిం బిభర్తు గర్భ ఆ మఖస్య శిరోఽసి ॥౫౯॥

ఉఖామ్, కృణోతు, శక్త్యా, బాహుభ్యామితి బాహుభ్యామ్, అదితిః, ధియా,

మాతా, పుత్రమ్, యథా, ఉపస్థ ఇత్యుప+స్థే, సా, అగ్నిమ్, బిభర్తు, గర్భే, ఆ,

మఖస్య, శిరః, అసి ॥౫౯॥

పదార్థః :- (ఉఖామ్) పాకస్థాలీమ్ (కృణోతు) (శక్త్యా) పాకవిద్యా సామర్థ్యేన (బాహుభ్యామ్)(అదితిః)జననీ (ధియా) ప్రజ్ఞయా కర్మణా వా (మాతా) (పుత్రమ్)(యథా) (ఉపస్థే) స్వాఙ్గే (సా) పత్నీ(అగ్నిమ్) అగ్ని మివ వర్త్తమానం వీర్యమ్ (బిభర్తు) (గర్భే) కుక్షౌ (అ) (మఖస్య) యజ్ఞస్య(శిరః) ఉత్తమాఙ్గవద్ వర్త్తమానః(అసి) ॥౫౯॥ అన్వయః :- హే గృహస్థ యత స్త్వం మఖస్య శిరోఽసి తస్మాద్భవాన్ ధియా శక్త్యా బాహుభ్యా ముఖాం కృణోతు. హేఽదితిస్త్వే స్త్రీ వర్త్తతే సా గర్భే యయా మాతోపస్థే పుత్రం ధరతి, తథాఽగ్ని మా బిభర్తు. ॥౫౯॥ భావార్థః:- అత్రోపమాలంకారః. కుమారా కన్యాపరా బ్రహ్మచర్యేణ విద్యాసుశిక్షే పూర్ణే కృత్వా బలబుద్ధి పరాక్రమయుక్త సంతానోత్పాదనాయ వివాహం కృత్వా వైద్యకశాస్త్రరీత్యా మహౌషధిజం పాకం విధాయ విధివద్గర్భాధానం కృత్వోత్తరపథ్యం విదధ్యాతామ్. పరస్పరం సుహృత్తయా వర్త్తిత్వాఽప త్యస్య గర్భాధానాది కర్మాణి కుర్యాతామ్. ॥౫౯॥

పదార్థము:- గృహస్థుడా ! నీవు, మఖస్య శిరః అసి = యజ్ఞముయొక్క ఉత్తమాంగముతో సమానుడవు. కావున నీవు, ధియా = బుద్ధితోను లేక కర్మతోను, శక్త్యా = పాకవిద్యాసామర్థ్యముతోను, మఱియు, బాహుభ్యామ్ = ఉభయ బాహువులచే, ఉఖామ్ = వంటపాత్రను, కృణోతు = సిద్ధ మొనర్చుము. అదితిః = జననియైన ఏ నీస్త్రీ యున్నదో.సా = ఆమె, గర్భే = స్వగర్భమునందు యథా = ఎటుల తల్లి. ఉపస్థే = తనయొడిలో. పుత్రమ్ = పుత్రుని సుఖపూర్వకముగ కూర్చొన బెట్టుకొనునో,అటులనే,అగ్నిమ్ = అగ్నితో సమానము తేజోవంతమునైన వీర్యమును.ఆవిభర్తు = ధారణమొనర్చును గాక ! ॥౫౯॥

భావార్థము :- ఉపమాలంకారమిందున్నది. పెండ్లికాని కన్యలు పురుషులు బ్రహ్మచర్యముతో విద్యాసుశిక్షలను పూర్తిజేసి, బలబుద్ధి పరాక్రమములుగల సంతానమును గనుటకై వైద్యకశాస్త్ర పద్ధతితో గొప్పగొప్ప యోషధులను పాకమొనర్చి విధివతుగ గర్భాధాన మొనరించిన తర్వాత పథ్యముగ నుండవలయును. మఱియు పరస్పరము సౌహార్దముగ నుండి సంతానముల గర్భాధానాదికర్మలను జఱిపించ వలయును. ॥౫౭॥ (౪౭౭)

౪౭౭ వసవ స్త్వేత్యస్య సింధుద్వీప ఋషిః. వసురుద్రాదిత్య విశ్వేదేవా దేవతాః.
పూర్వార్ధస్యోత్తరార్ధస్య చోత్కృతీ ఛన్దసీ. షడ్జః స్వరః.

పునర్దమ్పతీ కిం కృత్వా కిం కుర్యాతా మిత్యుపదిశ్యతే. స్త్రీ పురుషు లేమి చేసి యేమి యొనర్చవలెను?

వసవస్త్వా కృణ్వన్తు గాయత్రేణ ఛన్దసాఽఙ్గిరస్వద్ధ్రువాసి పృథివ్యసిధారయా మయి ప్రజాꣳరాయస్పోషం గౌపత్యꣳసు వీర్యꣳసజాతాన్ యజమానాయ రుద్రాస్త్వా కృణ్వన్తు త్రైష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వద్ ధ్రువాస్యన్తరిక్ష మసి ధారయా మయి ప్రజాꣳరాయస్పోషం గౌపత్యꣳసువీర్యꣳసజాతాన్ యజమానాయాఽఽదిత్యా స్త్వా కృణ్వన్తు జాగతేన ఛన్దసాఽఙ్గిరస్వద్ ధ్రువాసి ద్యౌరసి ధారయా మయి ప్రజాꣳరాయస్పోషం గౌపత్యꣳసువీర్యꣳసజాతాన్ యజమానాయ విశ్వే త్వా దేవా వైశ్వానరాః కృణ్వన్త్వానుష్టుభేన ఛన్దసాఙ్గిరస్వద్ధ్రువాసి దిశోఽసి ధారయా మయి ప్రజాꣳరాయస్పోషం గౌపత్యꣳ సువీర్యꣳ సజాతాన్ యజమానాయ ॥౫౮॥

వసవః త్వా, కృణ్వన్తు, గాయత్రేణ, ఛన్దసా, అఙ్గిరస్వత్, ధ్రువా, అసి, పృథివీ, అసి, ధారయ, మయి ప్రజామితిప్ర+జామ్, రాయః, పోషమ్, గౌపత్యమ్, సువీర్య మితి సు+వీర్యమ్, సజాతానితి స+జాతాన్, యజమానాయ, రుద్రాః, త్వా, కృణ్వన్తు, త్రైష్టుభేన, త్రైస్తుభేనేతి త్రై+స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ధ్రువా, అసి,అన్తరిక్షమ్, అసి। ధారయ,మయి, ప్రజామితి ప్ర+జామ్, రాయః, పోషమ్, గౌపత్యమ్, సువీర్యమితి సు+వీర్యమ్ సజాతానితి స+జాతాన్, యజమానాయ,ఆదిత్యాః, త్వా కృణ్వన్తు, జాగతేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ధ్రువా, అసి, ద్యౌః, అసి ధారయ, మయి ప్రజామితి ప్ర+జామ్, రాయః, పోషమ్, గౌపత్యమ్। సువీర్యమితి సు+వీర్యమ్। సజాతానితి స+జాతాన్। యజమానాయ। విశ్వే। త్వా। దేవాః।

వైశ్వానరాః, కృణ్వన్తు, ఆనుష్టుభేన, ఆనుష్టుభేనేత్యాను+స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ధ్రువా, అసి, దిశః, అసి, ధారయ, మయి, ప్రజామితి ప్ర+జామ్, రాయః. పోషమ్, గౌపత్యమ్, సువీర్యమితి సు+వీర్యమ్, సజాతానితి స+జాతాన్ యజమానాయ　　　　॥౫౮॥

పదార్థః :- (వసవః) వసుసంజ్ఞకా విద్వాంసః (త్వా) త్వామ్ (కృణ్వన్తు) (గాయత్రేణ)వేదవిహితేన (ఛన్దసా) (అఙ్గిరస్వత్) ధనంజయ ప్రాణవత్ (ధ్రువా) నిశ్చలా (అసి) (పృథివీ) పృథుసుఖకారిణీ (అసి) (ధారయ) స్థాపయ, అత్రాన్యేషామపీతి దీర్ఘః (మయి) త్వత్ప్రీతాయాం పత్న్యాం (ప్రజామ్) సుసంతానమ్ (రాయః) ధనస్య (పోషమ్) పుష్టిమ్ (గౌపత్యమ్)గోర్ధేనోః పృథివ్యా వాచో వా పతిస్తస్య భావమ్ (సువీర్యమ్) శోభనం చ తద్వీర్యం చ తత్ (సజాతాన్) సమానాత్ప్రాదుర్భావాజ్జన్మనో జాతాన్ (యజమానాయ)విద్యాసంగమయిత్రే ఆచార్యాయ (రుద్రాః) రుద్రసంజ్ఞకా విద్వాంసః (త్వా) (కృణ్వంతు)(త్రైష్టుభేన) (ఛన్దసా) (అఙ్గిరస్వత్) ఆకాశవత్(ధ్రువా) అక్షుబ్ధా (అసి)(అన్తరిక్షమ్) అక్షయప్రేమయుక్తా (అసి) (ధారయ)(మయి) (ప్రజామ్)సత్యబలధర్మయుక్తామ్ (రాయః) రాజశ్రియః (పోషమ్) (గౌపత్యమ్) అధ్యాపకత్వమ్ (సువీర్యమ్) సుష్ఠుపరాక్రమమ్ (సజాతాన్) (యజమానాయ) సాఙ్గోపాఙ్గవేదాధ్యాపకాయ (ఆదిత్యాః) పూర్ణవిద్యాబలప్రాప్త్యా విపశ్చితః (త్వా) (కృణ్వన్తు) (జాగతేన) (ఛన్దసా) (అఙ్గిరస్వత్) (ధ్రువా) నిష్కమ్పా (అసి) (ద్యౌః) సూర్య ఇవ ప్రకాశమానా (అసి) (ధారయ) (మయి) (ప్రజామ్) సుప్రజాతామ్ (రాయః) చక్రవర్తి రాజ్యలక్ష్మ్యాః (పోషమ్) (గౌపత్యమ్) సకల విద్యాధిస్వామిత్వమ్ (సువీర్యమ్)(సజాతాన్) (యజమానాయ)క్రియాకౌశలసహితానాం సర్వాసాం విద్యానాం ప్రవక్త్రే(విశ్వే)సర్వే (త్వా) (దేవాః) ఉపదేశకా విద్వాంసః (వైశ్వానరాః) యేవిశ్వేషు నాయకేషు రాజన్తే (కృణ్వన్తు) ఆనుష్టుభేన ఛందసా (అఙ్గిరస్వత్) సూత్రాత్మప్రాణవత్ (ధ్రువా) సుస్థిరా (అసి) (దిశః) సర్వాసు దిక్షు వ్యాప్తకీర్తిః (అసి) ధారయ) (మయి) (ప్రజామ్) (రాయః) సమగ్రైశ్వర్యస్య(పోషమ్) (గౌపత్యమ్)వాక్చాతుర్యమ్ (సువీర్యమ్) (సజాతాన్) (యజమానాయ) సత్యోపదేశకాయ.　॥౫౮॥　　అన్వయః :- హే బ్రహ్మచారిణి! కుమారికే ! యా త్వమఙ్గిరస్వద్ ధ్రువాసి పృథివ్యసి తాం త్వా గాయత్రేణ ఛన్దసా వసవో మమ ప్రియం కృణ్వన్తు. హే కుమార బ్రహ్మచారిన్ ! యస్త్వమఙ్గిరస్వద్ ధ్రువోఽసి భూమివత్ క్షమావానసి యం త్వా వసవో గాయత్రేణ ఛన్దసా మమ పతిం కృణ్వన్తు స త్వం మయి ప్రజాం రాయస్పోషం గౌపత్యం సువీర్యం చ ధారయ. ఆవాం సజాతాన్ సంతానాన్ సర్వాన్ యజమానాయ విద్యాగ్రహణార్థం సమర్పయేవ, హే స్త్రి ! యా త్వమఙ్గిరస్వద్ ధ్రువాస్యన్తరిక్షమసి తాం త్వా రుద్రాస్త్రైష్టుభేన ఛన్దసా మమ పత్నీం కృణ్వన్తు. హే వీర! యస్త్వమఙ్గిరస్వద్ధ్రువోఽస్యన్తరిక్షమసి యం త్వా రుద్రాస్త్రైష్టుభేన ఛందసా మమ స్వామినం కృణ్వన్తు. స త్వం మయి ప్రజాం రాయస్పోషం గౌపత్యం సువీర్యం చ ధారయ. ఆవాం సజాతాన్ సుశిక్ష్య వేదశిక్షాధ్యయనాయ యజమానాయ ప్రదద్యావ. హే విదుషి! యా త్వమఙ్గిరస్వద్ ధ్రువోఽసి ద్యౌరసి తాం త్వాదిత్యా జాగతేన ఛన్దసా మమ భార్యాం కృణ్వన్తు. హే విద్వన్ య స్త్వమంగిరస్వద్ ధ్రువోఽసి ద్యౌరసి యం త్వాదిత్యా జాగతేన ఛందసామమాధిష్ఠాతారం కృణ్వన్తు.స త్వం మయిప్రజాం రాయస్పోషంగౌపత్యంసువీర్యంచధారయ.ఆవాం సజాతాన్ జన్మతః సూపదిశ్య సర్వవిద్యా గ్రహణార్థం యజమానాయ సమర్పయేవ.　హే సుభగే !

యా త్వమఙ్గిరస్వద్ ధ్రువాసి దిశోఽసి తాం త్వా వైశ్వానరా విశ్వేదేవా ఆనుష్టుభేన ఛన్దసా ప్రజాం కృణ్వంతు. హే పురుష ! య స్త్వమఙ్గిరస్వద్ ధ్రువోఽసి దిశోఽసి యం త్వా వైశ్వానరా విశ్వేదేవా మదధీనం కృణ్వన్తు.స త్వం మయి ప్రజాం రాయస్పోషం గౌపత్యం సువీర్యం చ ధారయ. ఆవాం సూపదేశార్థం సజాతాన్ యజమానాయ సమర్పయేవ. ॥౫౮॥ భావార్థః :- అత్రోప మాలంకారః. యదా స్త్రీ పురుషౌ పరస్పరం పరీక్షాం కృత్వాఽన్యోన్యం దృఢప్రీతౌ స్యాతామ్. తదా వేదవిధినా యజ్ఞం ప్రతత్య వేదోక్తనియమాన్ స్వీకృత్య వివాహం విధాయ ధర్మేణ సంతానానుత్పా ద్య యావదష్టవార్షికాః పుత్రాః పుత్ర్యశ్చ భవేయుస్తావన్మాతాపితరౌ తాన్ సుశిక్షయేతాం తత ఉభయేషాం బ్రహ్మచర్యం గ్రాహయిత్వా విద్యాధ్యయనాయ స్వగృహాదతిదూరే ఆప్తానాః విదుషాం విదుషీణాం చ పాఠశాలాసు ప్రేషయేతామ్.అత్ర యావతో ధనస్య వ్యయః కర్తుం యోగ్యోఽస్తి తావన్తం కుర్యా తామ్. నహి సన్తానానాం విద్యాదానమన్తరా కశ్చిదుపకారో ధర్మశ్చాస్తి. తస్మాదేతత్ సతతం సమా చరేతామ్. ॥౫౮॥

పదార్థము :- బ్రహ్మచారిణీ ! కుమారీ! ఏనీవు, అఙ్గిరస్వత్ = ధనంజయప్రాణవాయువువలె నిశ్చ లాలవుగ, ధ్రువా అసి = నిశ్చలురాలవుగనున్నావో, మఱియు, పృథివ్యసి = విస్తృతసుఖమొసగ్పు చానవైయున్నావో, త్వా = అనిన్ను, గాయత్రేణ ఛందసా = వేదమునందు విధానమొనర్చబడినగా యత్ర్యాది ఛందస్సులతో, వసవః = ఇరువదినాలుగు సంవత్సరములు బ్రహ్మచర్యముతోనున్న విద్వాంసులు నాకు స్త్రీగ, కృణ్వంతు = ఒనర్చెదరు గాక !

బ్రహ్మచారియైన కుమారుడా ! ఏ నీవు, అంగిరస్వత్ = ప్రాణవాయువువలె నిశ్చలుడవో, పృథివీ అసి = పృథివివలె క్షమాయుక్తుడవో, త్వా = ఏ నిన్ను, వసవః = పైజెప్పబడిన వసుసంజ్ఞ గల విద్వాంసులు, గాయత్రేణ ఛందసా = వేదములో ప్రతిపాదించిన గాయత్ర్యాది ఛందస్సులతో నాభర్తగ, కృణ్వంతు = ఒనర్చెదరో, ఆ నీవు. మయి = నీప్రియ పత్నియైన నాయందు,ప్రజామ్ = సుందర సంతానమును. రాయః = ధనమును, పోషమ్ = పుష్టిని, గౌపత్యమ్ = గోస్వామిత్వమును పృథివీపతిత్వమును, వాక్పతిత్వమును, మఱియు, సువీర్యమ్ = సుందరపరాక్రమమును,ధారయ = స్థాపనమొనర్చుము. నేను నీవు ఇరువురము, సజాతాన్ = ఏకగర్భాశయమున పుట్టిన సంతానమంత టిని, యజమానాయ = విద్యగఅపునాచార్యునికి విద్యాగ్రహణమునకై సమర్పించుదము.

ఓ స్త్రీ ! ఏ నీవు, అంగిరస్వత్ = ఆకాశమువలె, ధ్రువా అసి = నిశ్చలురాలవైయున్నావో మఱియు, అంతరిక్షమ్ అసి = అవినాశియైన ప్రేమయుక్తురాలవో, త్వా = ఆ నిన్ను. రుద్రాః = రుద్రసంజ్ఞకులైన నలుబదినాలుగు సంవత్సరముల బ్రహ్మచర్యమును సేవించు విద్వాంసులు, త్రైష్టు భేన ఛందసా = వేదములో చెప్పబడిన త్రిష్టుప్ఛందస్సుతో నాభార్యగ,కృణ్వంతు = చేయుదురుగాక!

ఓ వీరుడా ! ఏ నీవు ఆకాశమువలె నిశ్చలుడవో, దృఢప్రేమగలవాడవో, ఏ నిన్ను నలుబది నాలుగు సంవత్సరములు బ్రహ్మచర్యమును పాలించిన విద్వాంసులు వేద ప్రతిపాదితమైనత్రిష్టుప్ఛం దస్సుతో నాకు భర్తగ నొనర్చెదరో: ఆనీవు, మయి = నీ ప్రియపత్నియగు నాయందు, ప్రజామ్ = బలసత్యధర్మములతో కూడిన సంతానమును, రాయః = రాజ్యలక్ష్మిని, పోషమ్ = పుష్టిని, గౌపత్య మ్ = చదివించు అధిష్ఠాతృత్వమును, సువీర్యమ్ = మంచి పరాక్రమమును, ధారయ = ధారణమొ నర్చుము. నేను నీవు ఇరువురము, సజాతాన్ = ఒకేగర్భమునుండి జనించిన సంతానమంతటికి సుశిక్ష నొసగి,వేదవిద్యాశిక్ష గఱచుటకై ,యజమానాయ = సాంగోపాంగముగ వేదమునుచదివించునధ్యాపకు

నికి సమర్పించుదము.

విదుషి స్త్రీ ! ఏ నీవు, అంగిరస్వత్ = ఆకాశమువలె, ధ్రువా అసి = నిశ్చలురాలవో, ద్యౌః అసి = సూర్యునివలె ప్రకాశమానురాలవో, త్వా = ఆనిన్ను, ఆదిత్యాః = నలుబదియెనిమిది సంవత్సరములు బ్రహ్మచర్యమొనరించి పూర్ణవిద్యాబలముల పొందిన, ఆప్తులు సత్యవాదులు ధర్మాత్ములునగు విద్వాంసులు, జాగతేన ఛందసా = వేదములో చెప్పబడ్డ జగతీ ఛందస్సుతో నాకు భార్యగ,కృణ్వంతు = ఒనర్చెదరు గాక !

విద్వాంసుడా! ఏ నీవు ఆకాశమువలె దృఢుడవో, సూర్యునివలె తేజస్వివో ఆ నిన్ను నలుబదియెనిమిది సంవత్సరములు బ్రహ్మచర్యము సేవించి పూర్ణవిద్యాయుక్తులు ధర్మాత్ములు నగు విద్వాంసులు వేదోక్తజగతీ ఛందస్సుతో నాకు భర్తగ నొనర్చెదరో ఆ నీవు, మయి = నీ ప్రియభార్యయైన నాయందు, ప్రజామ్ = శుభగుణయుక్త సంతానమును, రాయః = చక్రవర్తియైన రాజ్యలక్ష్మిని, పోషమ్ = పుష్టిని, గౌపత్యమ్ = సంపూర్ణ విద్యాపతిత్వమును, సువీర్యమ్ = సుందరపరాక్రమమును, ధారయ = ధారణమొనరించుము. నేను నీవు ఇరువురము, సజాతాన్ = స్వసంతానమును జన్మతో ఉపదేశమొసర్చి, సకల విద్యాగ్రహణమునకై, యజమానాయ = క్రియాకౌశలముతో సకలవిద్యలను చదివించు నాచార్యునికి సమర్పించుదము.

సుందరైశ్వర్యము గలిగిన పత్నీ! ఏ నీవు, అంగిరస్వత్ = సూత్రాత్మయైన ప్రాణవాయువు వలె, ధ్రువా అసి = నిశ్చలురాలవో మఱియు, దిశః అసి = సకలదిశలందు కీర్తిగలదానవైయున్నావో, ఆ నిన్ను, వైశ్వానరాః = సకల మానవులందు శోభాయమానులైన, విశ్వేదేవాః = సకలోపదేశక విద్వాంసులు, అనుష్టుభేన ఛందసా = వేదములో చెప్పబడిన అనుష్టుప్ఛందస్సుతో నాయధీనముగ,కృణ్వంతు = ఒనర్చెదరు గాక! ఓ పురుషుడా! ఏ నీవు సూత్రాత్మయగు వాయువువలె నున్నావో దిశః అసి = సకల దిశలయందు లబ్ధప్రతిష్ఠుడవో, త్వా = ఏ నిన్ను సకల ప్రజలలో శోభాయమానులగు విద్వాంసులందరు నాకధీనమొనర్చెదరో, ఆ నీవు, మయి = నాయందు, ప్రజామ్ = శుభలక్షణాన్విత సంతానమును, రాయః = సకలైశ్వర్యముయొక్క, పోషమ్ = పుష్టిని, గౌపత్యమ్ = వాక్చాతుర్యమును, సువీర్యమ్ = సుందర పరాక్రమమును, ధారయ = ధారణమొనర్చుము. నేను నీవు ఇరువురము మంచి యుపదేశమిచ్చుటకై,సజాతాన్ = స్వసంతానమును, యజమానాయ = సత్యోపదేశమొసర్చు నధ్యాపకుని సన్నిధిలో సమర్పించుదము. ॥౫౮॥

భావార్థము:—ఇందుపమాలంకార మున్నది. స్త్రీ పురుషులొకరి నొకరు పరీక్షించుకొని పరస్పరము దృఢప్రీతి గలవారై నప్పుడు, వేదోక్తరీతిగ యజ్ఞమును విస్తరింపజేసి, వేదోక్తనియమములను స్వీకరించి, వివాహమాడి ధర్మముతో సంతానమును బడయవలెను. పుత్రిక లేక పుత్రుడెనిమిదివత్సరముల యీడు వచ్చువరకు మాతాపితరులు వారికి సుశిక్షగఱపవలెను.తదనంతరము బ్రహ్మచర్యమును ధారణ మొనరింపజేసి విద్యనభ్యసింపజేయుటకై వారిని తనయింటి నుండి చాలా దూరము ఆప్తవిద్వాంసుల, ఆప్తవిదుషీమణుల పాఠశాలలకు పంపవలయును. అట పాఠశాలలో శక్తిననుసరించి తగినంత ధనమునే వ్యయపఱచవలయును.ఏలయన సంతానమునకు విద్యాదానముతప్ప మఱే యుపకారము గాని ధర్మము గాని ఉండజాలదు. కనుక దీనిని నిరంత మనుష్ఠింపవలెను. ॥౫౯॥ (౪౯౮)

---

౪౯౯ అదిత్యా ఇత్యస్య సిన్ధుద్వీప ఋషిః అదితి ర్దేవతా, ఆర్షీ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
పున స్తమేవ విషయ మాహ. మఱల నదే విషయము చెప్పబడెను.

అదిత్యై రాస్నాస్యదితిష్టే బిలం గృభ్ణాతు । కృత్వాయ సా మహీముఖాం మృ
న్మయీం యోనిమగ్నయే । పుత్రేభ్యః ప్రాయచ్ఛదదితిః శ్రపయానితి ॥౫౯॥

అదిత్యై, రాస్నా, అసి, అదితిః, తే, బిలమ్, గృభ్ణాతు, కృత్వాయ, సా, మహీమ్, ఉఖామ్, మృన్మయీమితి మృత్+మయీమ్, యోనిమ్, అగ్నయే, పుత్రేభ్యః, ప్ర, అయచ్ఛత్, అదితిః, శ్రపయాన్, ఇతి ॥౫౯॥

పదార్థః :- (అదిత్యై) దివే విద్యాప్రకాశాయ (రాస్నా) దాత్రీ (అసి) (అదితిః) పుత్రః పుత్రీ చ (తే) తవ సకాశాత్ (బిలమ్) భరణం ధారణమ్. బిలం భరం భవతి బిభర్తేః. నిరు. ౨. ౧౭. (గృభ్ణాతు) గృహ్ణాతు (కృత్వాయ) (సా) (మహీమ్) మహతీమ్ (ఉఖామ్) పాకస్థాలీమ్ (మృన్మయీమ్) మృద్వికారామ్ (యోనిమ్) మిశ్రితామ్ (అగ్నయే) అగ్నిసమ్బన్ధే స్థాపనాయ (పుత్రేభ్యః) సన్తానేభ్యః (ప్ర) (అయచ్ఛత్) దద్యాత్ (అదితిః) మాతా (శ్రపయాన్) శ్రపయన్తు పరిపాచయన్తు (ఇతి) అనేన ప్రకారేణ. ॥౫౯॥ అన్వయః :- హే అధ్యాపికే విదుషి! యత్త్వమదిత్యై రాస్నాసి తస్మాత్తే తవ సకాశాద్ బిలం బ్రహ్మచర్యధారణం కృత్వాయాదితి ర్విద్యా గృభ్ణాతు. సాఽదితి ర్భవతీ మృన్మయీం యోనిం మహీ ముఖా మగ్నయే పుత్రేభ్యశ్చ ప్రాయచ్ఛత్. విద్యాసుశిక్షాభ్యాం యుక్తా భూత్వోఖామితి శ్రపయా సన్నాదిపాకం కుర్వన్తు. ॥౫౯॥ భావార్థః :- కుమారాః పురుషశాలాం కుమార్యశ్చ స్త్రీశాలాం గత్వా బ్రహ్మచర్యం విధాయ సుశీలతయా విద్యాః పాకవిధిం చ గృహ్ణీయుః. ఆహారవిహారానపి సునియమేన సేవయేయుః. న కదాచిద్విషయకథాం శృణుయుః. మద్యమాంసాలస్యాతినిద్రాం విహాయాధ్యాపక సేవానుకూలతాభ్యాం వర్తిత్వా సువ్రతాని ధరేయుః. ౫౯

పదార్థము :- అధ్యాపికా ! నీవు, అదిత్యై = విద్యాప్రకాశమునకై, రాస్నా అసి = దానశీలురాలవు, కనుక, తే = నీ నుండి, బిలమ్ కృత్వాయ = బ్రహ్మచర్యమును ధారణమొనర్చి, అదితిః = పుత్రుడు పుత్రికయు విద్యను, గృభ్ణాతు = గ్రహించవలయును, అదితిఃసా = తల్లివైన ఆ నీవు, మృన్మయీమ్ యోనిమ్ = మట్టితో తయారైన మఱియు వేరుగ నున్న, మహీమ్ = పెద్ద, ఉఖామ్ = వంటపాత్రను, అగ్నయే = అగ్నిదగ్గఱ నుంచుటకు, పుత్రేభ్యః = పుత్రులకు సంతానమునకు, ప్రాయచ్ఛత్ = ఇవ్వవలయును. వారు విద్యాసుశిక్షలచే యుక్తులై పాత్రలో, ఇతి = ఈ విధముగ, శ్రపయాన్ = అన్నాది పదార్థములను వండవలయును. ॥౫౯॥

భావార్థము :- బాలురు పురుషుల పాఠశాలకు, బాలికలు మహిళల పాఠశాలకుబోయి బ్రహ్మచర్యమునసనుష్ఠించి సుశీలతతో విద్యలను, పాకవిధిని నేర్చుకొనవలయును. ఆహారవిహారములను మంచి నియమములతో గరపవలెను. ఎన్నడు విషయ కథలను వినకూడదు. మద్యమాంసములను, ఆలస్యమును, అత్యంత నిద్రను త్యజించి, అధ్యాపకుని సేవయొనరించి, వారి యనుకూలముగ ప్రవర్తించి మంచి నియమములను జేపట్టవలయును. ॥౫౯॥ (౪౧౯)

---

౬౦. వసవస్త్వేత్యస్య సిన్ధుద్వీప ఋషిః, వస్వాదయో మన్త్రోక్తా దేవతాః, స్వరాట్ సంకృతి శ్ఛన్దః, గాన్ధారః స్వరః
పున ర్విద్వాంసోఽధ్యేతౄనుపదేశ్యా న్మనుష్యాన్ కథం కథం శోధయేయు రిత్యాహ.
విద్వాంసులు చదువువారిని, ఉపదేశము పొందేవారిని ఎటుల శుద్ధపఱచ వలయును

వసవస్త్వా ధూపయన్తు గాయత్రేణ ఛన్దసాఙ్గిరస్వద్రుద్రాస్త్వా ధూపయన్తు త్రైష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వదాదిత్యాస్త్వా ధూపయన్తు జాగతేన ఛన్దసాఽఙ్గిరస్వత్। విశ్వే త్వా దేవా వైశ్వానరా ధూపయన్త్వానుష్టుభేన ఛన్దసాఙ్గిరస్వదిన్ద్రస్త్వా ధూపయతు వరుణస్త్వా ధూపయతు విష్ణుస్త్వా ధూపయతు ॥౬౦॥

వసవః, త్వా, ధూపయన్తు, గాయత్రేణ, ఛన్దసా, అఙ్గిరస్వత్. రుద్రాః, త్వా, ధూపయన్తు, త్రైష్టుభేన, త్రైష్టుభేనేతి త్రై+స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ఆదిత్యాః, త్వా, ధూపయన్తు, జాగతేన, ఛన్దసా, అఙ్గిరస్వత్. విశ్వే, త్వా, దేవాః, వైశ్వానరాః, ధూపయన్తు, ఆనుష్టుభేన, ఆనుష్టుభేనేత్యాను+స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ఇన్ద్రః, త్వా, ధూపయతు, వరుణః, త్వా, ధూపయతు, విష్ణుః, త్వా, ధూపయతు

పదార్థః :– (వసవః) ఆదిమా విద్వాంసః (త్వా) త్వామ్ (ధూపయన్తు) సుగన్ధాన్నాదిభిః సంస్కుర్వన్తు (గాయత్రేణ) వేదస్థేన (ఛన్దసా) (అఙ్గిరస్వత్) ప్రాణైస్తుల్యమ్. (రుద్రాః) మధ్యమా విపశ్చితః (త్వా) (ధూపయన్తు) విద్యాసుశిక్షాభ్యాం సంస్కుర్వన్తు (త్రైష్టుభేన) (ఛన్దసా) (అఙ్గిరస్వత్) విజ్ఞానవత్ (ఆదిత్యాః) ఉత్తమా విద్వాంసోఽధ్యాపకాః (త్వా) (ధూపయన్తు) సత్యవ్యవహారగ్రహణేన సంస్కుర్వంతు (జాగతేన) (ఛన్దసా) (అఙ్గిరస్వత్) బ్రహ్మాణ్డస్థ శుద్ధవాయువత్ (విశ్వే) సర్వే (త్వా) (దేవాః) సత్యోపదేశకా విద్వాంసః (వైశ్వానరాః) సర్వేషు మనుష్యేష్వి మే సత్యధర్మవిద్యాప్రకాశకాః (ధూపయన్తు) సత్యోపదేశేన సంస్కుర్వన్తు (ఆనుష్టుభేన) (ఛన్దసా) (అఙ్గిరస్వత్) విద్యుద్వత్ (ఇన్ద్రః) పరమైశ్వర్యవాన్ రాజా (త్వా) (ధూపయతు) రాజవిద్యయా సంస్కరోతు (వరుణః) వరో న్యాయాధీశః (త్వా) ధూపయతు) రాజనీత్యా సంస్కరోతు (విష్ణుః) సకల విద్యాయోగాంగవ్యాపీ యోగిరాజః (త్వా) (ధూపయతు) యోగవిద్యాంగైః సంస్కరోతు. ॥౬౦॥ అన్వయః:– హే బ్రహ్మచారిన్ ! హే బ్రహ్మచారిణి! వా యే వసవో గాయత్రేణ ఛన్దసా త్వాఙ్గిరస్వద్ ధూపయన్తు. రుద్రాస్త్రైష్టుభేన ఛన్దసా త్వాఙ్గిరస్వద్ ధూపయన్తు. ఆదిత్యా జాగతేన ఛన్దసా త్వాఙ్గిరస్వద్ ధూపయన్తు. వైశ్వానరా విశ్వే దేవా ఆనుష్టుభేన ఛన్దసా త్వాఙ్గిరస్వద్ ధూపయన్తు. ఇన్ద్రస్త్వా ధూపయతు, వరుణ స్త్వా ధూపయతు విష్ణుస్త్వా ధూపయత్వేతాన్ త్వం సతతం సేవస్వ. ॥౬౦॥ భావార్థః :– సర్వేఽధ్యాపకా అఖిలా అధ్యాపికాశ్చ సర్వాభిః సత్క్రియాభి ర్బ్రహ్మచారిణో బ్రహ్మచారిణీశ్చ విద్యాసుశిక్షాభ్యాం యుక్తాః సద్యః సంపాదయేయుః యత ఏతే కృతపూర్ణ బ్రహ్మచర్యా గ్రహాశ్రమాదీన్ యథా కాలమాచరేయుః. ॥౬౦॥

పదార్థము :– [బ్రహ్మచారీ !] బ్రహ్మచారిణీ ! వసవః = ఏ ప్రథమ విద్వాంసులు, గాయత్రేణ ఛన్దసా = వేదపు గాయత్రీ ఛందస్సుతో, త్వా = నిన్ను, అఙ్గిరస్వత్ = ప్రాణతుల్యమైన సుగంధితములగు నన్నాది పదార్థములవలె, ధూపయంతు = సంస్కారయుక్తముగ నొనర్చెదరో, రుద్రాః = మధ్యమ విద్వాంసులు, త్రైష్టుభేన ఛందసా = వేదోక్తత్రిష్టుప్ఛందస్సుతో, అంగిరస్వత్ = విజ్ఞానము వలె, త్వా = నిన్ను, ధూపయంతు = విద్యాసుశిక్షలచే సంస్కారమొనర్చెదరో. ఆదిత్యాః = సర్వో

త్తమాధ్యాపకులైన విద్వాంసులు, జాగతేన ఛందసా = వేదోక్తమైన జగతీ ఛందస్సుతో, అంగిరస్వత్ = బ్రహ్మాండపు శుద్ధవాయువువలె, త్వా = నిన్ను, ధూపయంతు = ధర్మయుక్త వ్యవహారస్వీకృతిచే సంస్కారమొనర్చెదరో. వైశ్వానరాః = సకల మనుష్యులందు సత్యధర్మవిద్యాప్రకాశములనొనర్చువారు, విశ్వే దేవాః = సత్యోపదేష్టలైన సకల విద్వాంసులు, ఆనుష్టుభేన ఛన్దసా = వేదోక్తమైన అనుష్టుపు ఛందస్సుతో, అంగిరస్వత్ = విద్యుత్తువలె, త్వా = నిన్ను, ధూపయన్తు = సత్యోపదేశముతో సంస్కరించెదరో। ఇంద్రః = పరమైశ్వర్యయుక్తుడైన రాజు, త్వా = నిన్ను, ధూపయతు = రాజనీతి విద్యచే సంస్కరించునో। వరుణః = శ్రేష్ఠన్యాయాధీశుడు, నిన్ను, ధూపయతు = న్యాయక్రియాయుక్తునిగ నొనర్చునో, విష్ణుః = సకల విద్యలను, యోగాంగముల నెఱిగిన యోగి, త్వా = నిన్ను, ధూపయతు = యోగవిద్యచే సంస్కరించునో అట్టి వారందఱికి నీవు సేవ యొనర్చుము. ॥౬౦॥

భావార్థము :— సకలాధ్యాపకులు సమస్తాధ్యాపికలు సకల సత్క్రియలచే బ్రహ్మచారులను బ్రహ్మచారిణులను విద్యాసుశిక్షాయుతులగ శీఘ్రముగ నొనర్చ వలయును. దానిచే వారు పూర్ణబ్రహ్మచర్యమునే యనుష్ఠించి యథోక్తసమయమున గృహస్థాశ్రమాదులను స్వీకరించగలరు. ॥౬౦॥౬౦

---

౬౧ అదితిష్ట్వేత్యస్య సిన్ధుద్వీప ఋషిః, ఆదిత్యాదయో లింగోక్తా దేవతాః, భురిక్కృతిశ్ఛన్దః, నిషాదః స్వరః, ఉఖే వరూత్రీత్యుత్తరస్య సంకృతి శ్ఛన్దః ధైవతః స్వరః.

విదుష్యః స్త్రియః కన్యాః సుశిక్ష్య ధార్మికీ ర్విదుషీః కృత్వైహికపారలౌకిక సుఖే ప్రాపయేయురిత్యాహ. విదుషీమణులు కన్యలకు సుశిక్షగఱపి, ధార్మిక విదుషీమణులుగ నొనర్చి ఐహిక పారలౌకిక సుఖములను లభింపజేయవలెను.

అదితిష్ట్వా దేవీ విశ్వదేవ్యావతీ పృథివ్యాః సధస్థే అఙ్గిరస్వత్ఖనత్వవట దేవానాం త్వా పత్నీ ర్దేవీ ర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే అఙ్గిరస్వద్దధతూఖే। ధిషణాస్త్వా దేవీర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే అఙ్గిరస్వదభీన్ధతాముఖే వరూత్రీష్ట్వా దేవీ ర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే అఙ్గిరస్వచ్ఛ్రపయన్తూఖే గ్నాస్త్వా దేవీ ర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే అంగిరస్వత్ పచన్తూఖే జనయస్త్వాఽచ్ఛిన్నపత్రా దేవీ ర్విశ్వదేవ్యావతీః పృథివ్యాః సధస్థే అఙ్గిరస్వత్పచన్తూఖే ॥౬౧॥

అదితిః, త్వా, దేవీ, విశ్వదేవ్యావతీ, విశ్వదేవ్యవతీతి విశ్వదేవ్య + వతీ, పృథివ్యాః, సదస్థ ఇతి సధ + స్థే, అఙ్గిరస్వత్, ఖనతు, అవట, దేవానామ్, త్వా, పత్నీః, దేవీః, విశ్వదేవ్యావతీః, విశ్వదేవ్యవతీరితి విశ్వదేవ్య+వతీః, పృథివ్యాః, సధస్థ ఇతి సధ+స్థే, అంగిరస్వత్, దధతు, ఉఖే, ధిషణాః, త్వా, దేవీః, విశ్వదేవ్యావతీః, విశ్వదేవ్యవతీరితి విశ్వదేవ్య+వతీః, పృథివ్యాః, సధస్థే ఇతి సధ+స్థే, అఙ్గిరస్వత్, అభి, ఇన్ధతామ్, ఉఖే, వరూత్రీః, త్వా, దేవీః, విశ్వదేవ్యావతీః,

విశ్వదేవ్యవతీరితి విశ్వదేవ్య+వతీః, పృథివ్యాః, సధస్థే ఇతి సధస్థే, అంగిరస్వత్, శ్రపయన్తు, ఉఖే, గ్నాః, త్వా, దేవీః, విశ్వదేవ్యావతీః, విశ్వదేవ్యవతీరితి విశ్వదేవ్య+వతీః, పృథివ్యాః, సధస్థే ఇతి సధస్థే, అంగిరస్వత్, పచన్తు, ఉఖే, జనయః, త్వా, అచ్ఛిన్నపత్రా ఇత్యచ్ఛిన్న+పత్రాః, దేవీః, విశ్వదేవ్యావతీః, విశ్వదేవ్యావతీరితి విశ్వదేవ్య+వతీః, పృథివ్యాః, సధస్థ ఇతి సధ+స్థే, అంగిరస్వత్, పచన్తు, ఉఖే ||౬౧||

పదార్థః :– (అదితిః) అధ్యాపికా (త్వా) త్వామ్ (దేవీ) విదుషీ (విశ్వదేవ్యావతీ) విశ్వేషు దేవేషు విద్వత్సు భవం విజ్ఞానం ప్రశస్తం విద్యతే యస్యాం సా. అత్ర సోమాశ్వేన్ద్రియ విశ్వదేవ్యస్య మతౌ. అ. ౬.౩.౧౩౧ ఇతి దీర్ఘత్వమ్ (పృథివ్యాః) భూమేః (సధస్థే) సహస్థానే (అఙ్గిరస్వత్) అగ్నివత్ (ఖనతు) భూమిం ఖనిత్వా కూపజలవద్ విద్యాయుక్తాన్నిష్పాదయతు (అవట) అపరిభాషితానిందిత (దేవానామ్) విదుషామ్ (త్వా) (పత్నీః) స్త్రీః (దేవీః) విదుషీః (విశ్వదేవ్యావతీః) (పృథివ్యాః) (సధస్థే) (అంగిరస్వత్) ప్రాణవత్ (దధతు) (ఉఖే) జ్ఞానయుక్తే (ధిషణాః) ప్రశంసితవాగ్యుక్తా ధియః (త్వా) (దేవీః) విద్యాయుక్తాః (విశ్వదేవ్యావతీః) (పృథివ్యాః) (సధస్థే)(అంగిరస్వత్) (అభి) అభిముఖ్యే (ఇన్ధతామ్) ప్రదీపయంతు (ఉఖే) విజ్ఞానమిచ్ఛుకే (వరూత్రీః) వరాః (త్వా) (దేవీః) కమనీయాః (విశ్వదేవ్యావతీః) (పృథివ్యాః) (సధస్థే) (అంగిరస్వత్) ఆదిత్యవత్ (శ్రపయన్తు) పాచయన్తు (ఉఖే) అన్నాధారా స్థాలీవ విద్యాధారే (గ్నాః) వేదవాచః గ్నా ఇతి వాఙ్నా. నిఘం. ౧.౧౧ (త్వా) (దేవీః) దివ్యవిద్యాసమ్పన్నాః (విశ్వదేవ్యావతీః) (పృథివ్యాః) అన్తరిక్షస్య (సధస్థే) (అంగిరస్వత్) విద్యుద్వత్ (పచన్తు) పరిపక్వాం కుర్వన్తు (ఉఖే) జ్ఞానయుక్తే (జనయః) శుభగుణైః ప్రసిద్ధాః (త్వా) (అచ్ఛిన్నపత్రాః) అఖండితాని పత్రాణి వస్త్రాణి యానాని వా యాసాం తాః (దేవీః) దివ్యగుణప్రదాః (విశ్వదేవ్యావతీః)(పృథివ్యాః)(సధస్థే) (అంగిరస్వత్) ఓషధిరసవత్ (పచన్తు) (ఉఖే) జిజ్ఞాసో. ||౬౧|| అన్వయః :– హే అవట ! శిశో ! విశ్వదేవ్యావత్యదితి ర్దేవీ పృథివ్యాః సధస్థే త్వాఽఙ్గిరస్వత్ ఖనతు. హే ఉఖే! కన్యే దేవానాం పత్నీ ర్విశ్వదేవ్యావతీ ర్దేవీః పృథివ్యాః సధస్థే త్వాంగిరస్వద్దధతు. హే ఉఖే ! విశ్వదేవ్యావతీ ర్ధిషణా దేవీః పృథివ్యాః సధస్థే త్వాఙ్గిరస్వదభీన్ధతామ్. హే ఉఖే విశ్వదేవ్యావతీ ర్వరూత్రీ ర్దేవీః పృథివ్యాః సధస్థే త్వాంగిరస్వచ్ఛ్రపయన్తు. హే ఉఖే! విశ్వదేవ్యావతీ ర్దేవీ ర్గ్నాః పృథివ్యాః సధస్థే త్వాంగిరస్వత్ పచన్తు. హే ఉఖే! విశ్వదేవ్యావతీ రచ్ఛిన్న పత్రా జనయో దేవీః పృథివ్యాః సధస్థే త్వాంగిరస్వత్ పచన్తు హే ఉఖే! త్వమేతాభ్యః సర్వాభ్యో బ్రహ్మచర్యేణ విద్యాం గృహాణ. ||౬౧|| భావార్థః :– మాతాపిత్రాచార్యాతిథిభి ర్యథా చతురాః పాచకాః స్థాల్యాదిష్వన్నాదీని సంస్కృత్యోత్తమాని సంపాద్యన్తే తథైవ బాల్యావస్థామారభ్య వివాహాత్ పూర్వం కుమారాః కుమార్యశ్చాత్యుత్తమా భావయన్తు. ||౬౧||

పదార్థము:–అవట = నిందాదోషాదులులేని బాలకా! విశ్వదేవ్యావతీ = సకల విద్వాంసులందు ప్రశంసనీయమైన జ్ఞానముగలది, అదితిః = సమస్త విద్యలను గఱపువదియునగు, దేవీ = విదుషీమణి, పృథివ్యాః సధస్థే = భూమియొక్క ఒక శుభస్థానమున, త్వా = నిన్ను, అంగిరస్వత్ = అగ్ని

వలె, ఖనతు = భూమినిత్రవ్వికూపజలమును నిష్పన్నమొనర్చునటుల విద్యాయుక్తనిగ నొనర్చు గాక! ఉఖే = జ్ఞానవంతురాలైన కుమారీ! దేవానాం పత్నీః = విద్వాంసుల స్త్రీలు, విశ్వదేవ్యావతీః = సకల విద్వాంసులలో నధిక విద్యగలవారు, దేవీః = విదుషీమణులు, పృథివ్యాః సధస్థే = భూమియొక్క ఒక స్థానమున, అంగిరస్వత్ = ప్రాణమువలె, త్వా = నిన్ను, దధతు = ధారణమొనర్చెదరు గాక! ఉఖే = విజ్ఞానేచ్ఛురాలా! విశ్వదేవ్యావతీః = సకల విద్వాంసులలో శ్రేష్ఠురాండ్రు, ధిషణాః = ప్రశంసితవాణీయుతురాండ్రు, బుద్ధిమతులు, దేవీః = విదుషీమణులైన మహిళలు, పృథివ్యాః సధస్థే = భూమియొక్క ఒక స్థానమున, త్వా = నిన్ను, అంగిరస్వత్ = ప్రాణమువలె, అభీన్ధతామ్ = ప్రదీప్తమొనర్చెదరు గాక! ఉఖే = అన్నాదులవంట పాత్రవలె విద్యను ధారణ మొనర్చుకన్యా! విశ్వదేవ్యావతీః = ఉత్తమవిదుషీమణి, వరూత్రీః = విద్యాగ్రహణమునకై స్వీకరించదగినవారు, దేవీః = రూపవతులైనస్త్రీలు, పృథివ్యాః సధస్థే = భూమియొక్క ఒకశుద్ధ స్థానమున, త్వా = నిన్ను, అంగిరస్వత్ = సూర్యునివలె, శ్రపయంతు = శుద్ధతేజస్వినిగనొనర్చెదరు గాక! ఉఖే = జ్ఞానాభిలాషిణీ కన్యా! విశ్వదేవ్యావతీః = సకల విద్వాంసులలో నుత్తమరాండ్రు, దేవీః = శుద్ధవిద్యాయుతలు, గ్నాః = వేదవాణినెఱిగిన మహిళలు, పృథివ్యాః సధస్థే = భూమిమీద ఒకయుత్తమస్థానమున, త్వా = నిన్ను, అంగిరస్వత్ = విద్యుత్తువలె, పచంతు = దృఢమైన బలమును ధరించుదానవుగ నొనర్చెదరు గాక! ఉఖే = జ్ఞానేచ్ఛురాలవైన బాలికా! విశ్వదేవ్యావతీః = ఉత్తమ విద్య నభ్యసించినవారు, అచ్ఛిన్నపత్రాః = అఖండితమైన క్రొత్తశుద్ధ వస్త్రములను ధరించువారు లేక యానములు దక్షిణలగువారు, జనయః = శుభగుణములందు ప్రసిద్ధురాండ్రు, దేవీః = దివ్యగుణముల సంపాదించుస్త్రీలు, పృథివ్యాః సధస్థే = భూమియొక్క యుత్తమ ప్రదేశమున, త్వా = నిన్ను, అంగిరస్వత్ = ఓషధుల రసమువలె, పచంతు = సంస్కారవతినిగ నొనర్చెదరు గాక! కుమారీ! కన్యాపత్నిమా! నీ వీ పూర్వోక్త స్త్రీ లందరినుండి బ్రహ్మచర్యముతో విద్యను గ్రహించుము. ॥౬౧॥

భావార్థము :– వంటవాడు వంటపాత్రలో నన్నమును సంస్కరించి ఉత్తమమైనదానిగ సిద్ధమొనర్చుచున్నటులనే, తల్లిదండ్రులు, ఆచార్యుడు, అతిథి యన భ్రమణ శీలుడైన విరక్తమానవుడు బాల్యావస్థ మొదలుకొని వివాహమునకు పూర్వమే బాలబాలికలకు ఉత్తమ విద్యాసుశిక్షలతో సంపన్నులుగ నొనర్చవలయును. ॥౬౧॥ (౪౯౧)

---

౬౨ మిత్రస్యేత్యస్య విశ్వామిత్ర ఋషిః మిత్రో దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

యా యస్య స్త్రీ భవేత్సా తస్యైశ్వర్యం సతతం రక్షేదిత్యాహ.

ఎవతె ఏ పురుషునికి స్త్రీ యగునో ఆమె అతని ఐశ్వర్యమును నిరంతరము రక్షించవలెను.

మిత్రస్య చర్షణీధృతోఽవో దేవస్య సానసి। ద్యుమ్నం చిత్రశ్రవస్తమమ్ ॥

మిత్రస్య, చర్షణీధృత ఇతి చర్షణి+ధృతః, అవః, దేవస్య, సానసి, ద్యుమ్నమ్, చిత్రశ్రవస్తమమితి చిత్రశ్రవః+తమమ్ ॥౬౨॥

పదార్థః :– (మిత్రస్య) సుహృదః (చర్షణీధృతః) సుశిక్షయా మనుష్యాణాం ధర్తుః (అవః) రక్ష (దేవస్య) కమనీయస్య పత్యుః (సానసి) సంభక్తవ్యం పురాణమ్ (ద్యుమ్నమ్) ధనమ్ (చిత్రశ్రవస్తమమ్) చిత్రాణ్యాశ్చర్యభూతాని శ్రవాంస్యన్నాదీని యస్మాత్ తమ్. ॥౬౨॥ అన్వయః :– హే స్త్రి త్వం చర్షణీధృతో మిత్రస్య దేవస్య పత్యుశ్చిత్రశ్రవస్తమం సానసి ద్యుమ్నమవః ॥౬౨॥

భావార్థః :- గృహకృత్యకుశలయా స్త్రియా సర్వాణ్యన్తర్గృహకృత్యాని స్వాధీనాని రక్షిత్వా యథా వదున్నేయాని. ॥౬౨॥

పదార్థము:- ఓ స్త్రీ ! నీవు, చర్షణీధృతః = సుశిక్షచే మానవులను ధరించువాడు,మిత్రస్య = మిత్రుడు, దేవస్య = కమనీయుడునగు భర్తయొక్క, చిత్రశ్రవస్తమమ్ = ఆశ్చర్యరూపములగు సన్నాది పదార్థములను గలిగించునది. సానసి = సేవ్యము ప్రాచీనమునగు, ద్యుమ్నమ్ = ధనమును, అవః = రక్షించుము. ॥౬౨॥

భావార్థము :- గృహకార్యములందు కుశలురాలైన స్త్రీ గృహములోని సర్వకార్యములను స్వాధీనము నందుంచుకొని సరిగ నభివృద్ధిపఱచ వలయును. ॥౬౨॥ (౪౯౨)

---

౪౯౩ దేవస్త్వా త్వేత్యస్య విశ్వామిత్ర ఋషిః, సవితా దేవతా, భురిగ్ బృహతీఛన్దః, మధ్యమః స్వరః.
పునస్తమేవ విషయ మాహ. మరల విషయ మయ్యాదియే.

దేవస్త్వా సవితోద్వపతు సుపాణిః స్వఙ్గురిః సుబాహురుత శక్త్యా ।
అవ్యథమానా పృథివ్యా మాశా దిశ ఆపృణ ॥౬౩॥

దేవః, త్వా, సవితా, ఉత్, వపతు, సుపాణి రితి సు + పాణిః, స్వఙ్గురి రితి సు+అఙ్గురిః, సుబాహురితి సు+బాహుః, ఉత, శక్త్యా, అవ్యథమానా, పృథివ్యామ్, ఆశాః, దిశః, ఆ, పృణ ॥౬౩॥

పదార్థః :- (దేవః) దివ్యగుణకర్మస్వభావః పతిః (త్వా) త్వామ్ (సవితా) సూర్య ఇవైశ్వర్యప్రదః (ఉత్) ఉత్కృష్టతయా (వపతు) బీజవత్ సంతనోతు (సుపాణిః) ప్రశస్తహస్తః(స్వఙ్గురిః) శోభనా అఙ్గులయో యస్య సః. కపిలకాదిత్వాల్లత్వమ్ (సుబాహుః) శోభనభుజః (ఉత) అపి (శక్త్యా)సామర్థ్యేన సహ వర్తమానో వర్తమానా వా(అవ్యథమానా)అభీతాఽచలితా సతీ(పృథివ్యామ్) పృథివీస్థాయామ్ (ఆశాః) ఇచ్ఛాః (దిశః)కాష్ఠాః(ఆ)(పృణ) పిపూర్ధి.॥౬౩॥ అన్వయః:-హే స్త్రీ ! సుబాహుః సుపాణిః స్వఙ్గురిః సవితేవ దేవః పతిః శక్త్యా పృథివ్యాంత్వో ద్వపతు శక్త్యాఽవ్యథమానా సతీ త్వం పత్యుః సేవనేన స్వకీయా ఆశా యశసా దిశశ్చ ఆపృణ. ॥౬౩॥ భావార్థము :- స్త్రీ పురుషౌ పరస్పరం ప్రీతౌ హృద్యౌ సుపరీక్షితౌ స్వేచ్ఛయా స్వయమ్వరం వివాహం కృత్వాఽతి విషయాసక్తిం విహాయ ఋతుగామినౌ సన్తౌ సామర్థ్యహానిం కదాచిన్న కుర్యాతామ్. నహి జితేంద్రియయోః స్త్రీ పురుషయో రోగప్రాదుర్భావో బలహానిశ్చ జాయతే. తస్మాదేతదనుతిష్ఠేతామ్. ॥౬౩॥

పదార్థము :- ఓ స్త్రీ ! సుబాహుః = మంచిబాహువులు గలవాడు, సుపాణిః = సుందరమైన హస్తము గలవాడు, స్వఙ్గురిః = శోభాయుక్తములగు వ్రేళ్లు గలవాడు, సవితా = సూర్యునివలె నైశ్వర్యదాత, దేవః = దివ్యగుణకర్మ స్వభావములు గలవాడునగు పతి, శక్త్యా = స్వసామర్థ్యముచే, పృథివ్యామ్ = భూమిమీదనున్న, త్వా = నిన్ను,ఉద్వపతు = వృద్ధితో గర్భవతిగ నొనర్చు గాక; మఱియు నీవును స్వసామర్థ్యముతో, అవ్యథమానా = నిర్భయురాలవై పతిసేవచే, ఆశాః = స్వకీయకామనలను సాధించుము. మఱియు కీర్తిచే, దిశః = సకల దిక్కులను ఆపృణ = పూరించుము. ॥౬౩॥

భావార్థము :- స్త్రీ పురుషులు పరస్పరము ప్రీతిగలవారై, ఒకరి నొకరు మనసారప్రేమించు

వారై, చక్కగ పరీక్షించుకొని తమ తమ ఇష్టానుసారము స్వయంవర వివాహమాడి, అత్యంత విష యాసక్తిని వీడి, ఋతుగాములై యుండుచు స్వసామర్థ్యము నెన్నడు హ్రాసమొనర్చగూడదు. ఏలయన ఈ పద్ధతివలననే జితేంద్రియులగు స్త్రీ పురుషుల శరీరమందు నే రోగము జనించదు, బలము క్షీణించదు. కావున దీని ననుష్ఠించ వలయును. ॥౬౩॥ (౪౯-౩)

౪౯-౪ ఉత్థాయేత్యస్య[...] విశ్వామిత్ర ఋషిః, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః
పునః సా కీదృశీత్యుపదిశ్యతే. ఆమె ఏటువంటిదై ఉండవలయును ?

ఉత్థాయ బృహతీ భవోదుత్తిష్ఠ ధ్రువా త్వమ్ ।
మిత్రైతాం త ఉఖాం పరి దదామ్యభిత్త్యా ఏషా మా భేది ॥౬౪॥

ఉత్థాయ, బృహతీ, భవ, ఉత్, ఊఀఇత్యూఀ, తిష్ఠ, ధ్రువా, త్వమ్ మిత్ర, ఏతామ్, తే, ఉఖామ్, పరి, దదామి, అభిత్త్యై, ఏషా, మా, భేది ॥౬౪॥

పదార్థః :- (ఉత్థాయ) ఆలస్యం విహాయ(బృహతీ)మహాపురుషార్థ యుక్తా(భవ)(ఉత్)(ఉ)(తిష్ఠ) (ధ్రువా) మంగలకార్యేషు కృతనిశ్చయా (త్వమ్) (మిత్ర) సుహృత్ (ఏతామ్) (తే) తుభ్యమ్ (ఉఖామ్) ప్రాప్తవ్యాం కన్యామ్ (పరి) సర్వతః (దదామి) (అభిత్త్యై) భయరాహిత్యాయ (ఏషా) ప్రత్యక్షప్రాప్తా పత్నీ (మా) నిషేధే (భేది) భిద్యతామ్. ॥౬౪॥ అన్వయః :- హే విదుషి కన్యే త్వం ధ్రువా బృహతీ భవ వివాహాయోత్తిష్ఠ. ఉత్థాయైతం పతిం స్వీకురు. హే మిత్ర త ఏతాముఖామభిత్త్యై పరిదదామి. ఉ త్వయైషా మా భేది. ॥౬౪॥ భావార్థః:- కన్యా వరశ్చ స్వప్రియం పురుషం స్వకాన్తాం కన్యాం చ స్వయం పరీక్ష్య స్వీకర్తు మిచ్ఛేత్. యదా ద్వయో ర్వివాహకరణే నిశ్చయః స్యాత్ తదైవ మాతాపిత్రాచార్యాదయ ఏతయో ర్వివాహం కుర్యు రేతౌ పరస్పరం భేదభావం వ్యభిచారం చ కదాచిన్న కుర్యాతామ్. కిం తు స్వస్త్రీవ్రతః పుమాన్ స్వపతివ్రతా స్త్రీ చ సంగతౌ స్యాతామ్. ॥౬౪॥

పదార్థము :- విదుషీ ! కన్యా ! నీవు, ధ్రువా = మంగళ కార్యములందు నిశ్చితబుద్ధిగలదానవు. బృహతీ భవ = గొప్ప పురుషార్థపరురాలవు కమ్ము. పెండ్లిచేసుకొనుటకై, ఉత్తిష్ఠ = ఉద్యమరాలవు కమ్ము. ఉత్థాయ = ఆలస్యమునువీడి యీ పతిని స్వీకరించుము. మిత్ర = మిత్రమా! తే = నీకొఱకు, ఏతామ్ ఉఖామ్ = పొందదగిన యీ కన్యను, అభిత్త్యై = భయరహితముగనుండుటకై. పరిదదామి = అన్ని విధముల నిచ్చుచున్నాను. ఉ = కనుక నీవు. ఏషా = లభించిన ప్రత్యక్షముగ నున్న యీ స్త్రీని. మా భేది = విముఖ మొనర్చకుము. ॥౬౪॥

భావార్థము :- కన్యావరు లిరువురు పరస్పర ప్రసన్నతతో కన్య పురుషుని, పురుషుడు కన్యను తామే నిరీక్షించుకొని గ్రహించవలయును. ఇద్దరికి వివాహమాడ నిశ్చయము కలిగినప్పుడే మాతాపితరులు ఆచార్యాదులు వారిరువురికి వివాహమొనర్చ వలయును. ఈ యిరువురెన్నడు పరస్పర భేదము గాని వ్యభిచారము గాని యొనర్చకూడదు. ఇంతియగాక స్వ స్త్రీ వ్రతుడై పురుషుడును, పతివ్రతయై స్త్రీయును కలసిమెలసి యుండవలయును. ॥౬౪॥ (౪౯-౪)

౪౯-౫ వసవస్త్వేత్యస్య విశ్వామిత్ర ఋషిః, వస్వాదయో లిఙ్గోక్తా దేవతాః, ధృతిశ్ఛన్దః, షడ్జః స్వరః.
పున స్తౌ స్త్రీ పురుషౌ ప్రతి విద్వాంసః కిం కుర్యు రిత్యాహ.

ఆ స్త్రీ పురుషుల ప్రతి విద్వాంసులేమి చేయవలయును?

వసవస్త్వా ఛృన్దన్తు గాయత్రేణ ఛన్దసాఽఙ్గిరస్వద్రుద్రాస్త్వా ఛృన్దన్తు త్రైష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వదాదిత్యాస్త్వా ఛృన్దన్తు జాగతేన ఛన్దసాఽఙ్గిరస్వద్విశ్వే త్వా దేవా వైశ్వానరా ఆఛృన్దన్త్వానుష్టుభేన ఛన్దసాఽఙ్గిరస్వత్ ॥౬౫॥

వసవః, త్వా, ఆ, ఛృన్దన్తు, గాయత్రేణ, ఛన్దసా, అఙ్గిరస్వత్, రుద్రాః, త్వా, ఆ, ఛృన్దన్తు, త్రైష్టుభేన, త్రైస్తుభేనేతి త్రై + స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్, ఆదిత్యాః, త్వా, ఆ, ఛృన్దన్తు, జాగతేన, ఛన్దసా అఙ్గిరస్వత్, విశ్వే, త్వా, దేవాః, వైశ్వానరాః, ఆ, ఛృన్దన్తు, ఆనుష్టుభేన, ఆనుస్తుభేనేతి ఆను + స్తుభేన, ఛన్దసా, అఙ్గిరస్వత్ ॥౬౫॥

పదార్థః :- (వసవః) ఆదిమా విద్వాంసః (త్వా) త్వాం పుమాంసం స్త్రియం చ (ఆ) సమన్తాత్ (ఛృన్దన్తు) ప్రదీప్యన్తామ్ (గాయత్రేణ) గాయన్తి సద్విద్యా యేన తేన వేదస్థవిభక్తేన స్తోత్రేణ (ఛన్దసా) (అఙ్గిరస్వత్) అగ్నివత్ (రుద్రాః) మధ్యమా విద్వాంసః (త్వా) (ఆ) (ఛృన్దన్తు) (త్రైష్టుభేన) త్రీణి కర్మోపాసనాజ్ఞానాని స్తోభన్తే స్థిరీకుర్వన్తి యేన (ఛన్దసా) (అంగిరస్వత్) ప్రాణవత్ (ఆదిత్యాః) ఉత్తమా విపశ్చితః (త్వా) (ఆ)(ఛృన్దన్తు) (జాగతేన) జగద్విద్యాప్రకాశకేన (ఛన్దసా) (అంగిరస్వత్) సూర్యవత్ (విశ్వే) సర్వే (త్వా) (దేవాః) సదుపదేశప్రదాతారః (వైశ్వానరాః) సర్వేషు నరేషు రాజన్తః (ఆ) (ఛృందంతు) (ఆనుష్టుభేన) విద్యాం గృహీత్వా పశ్చాద్దుఃఖవిస్తమ్భ్నన్తి యేన తేన (ఛన్దసా) (అంగిరస్వత్) సమస్తౌషధిరసవత్. ॥౬౫॥ అన్వయః :— హే స్త్రీ ! పురుష ! వా వసవో గాయత్రేణ ఛన్దసా యాం యం త్వాఽఙ్గిరస్వదాఛృన్దన్తు. రుద్రాస్త్రైష్టుభేన ఛన్దసా త్వాఽఙ్గిరస్వదాఛృన్దన్తు. ఆదిత్యా జాగతేన ఛన్దసా త్వాఽఙ్గిరస్వ దాఛృన్దన్తు. వైశ్వానరా విశ్వేదేవా ఆనుష్టుభేన ఛన్దసా త్వాఽఙ్గిరస్వదాఛృన్దన్తు. ॥౬౫॥ భావార్థః :— అత్రోపమాలంకారః. హే స్త్రీ పురుషౌ! యువాం యే యాశ్చ విద్వాంసః విదుష్యశ్చ శరీరాత్మబలకారోపదేశేన సుశోభయేయు స్తేషామేవ సేవాసఙ్గా సతతం కుర్యాతామ్. నేతరేషాం క్షుద్రాణామ్. ॥౬౫॥

పదార్థము :- ఓ స్త్రీ ! లేక ఓ పురుషుడా ! వసవః = ఉత్తమ విద్వాంసులు, గాయత్రేణ = శ్రేష్ఠవిద్యలు గాన మొనరించబడిన వేదవిభాగస్తోత్రమైన, ఛందసా = గాయత్రీ ఛందస్సుతో, త్వా = ఏ నిన్ను, అంగిరస్వత్ = అగ్నివలె, ఆచ్ఛృందంతు = ప్రకాశమానముగ నొనర్చెదరో, రుద్రాః = మధ్యమ విద్వాంసులు, త్రైష్టుభేన = కర్మోపాసనాజ్ఞానములు స్థిరముగ గలిసియున్న, ఛందసా = వేదస్తోత్రభాగముతో, అంగిరస్వత్ = ప్రాణమువలె, త్వా = ఆ నిన్ను, ఆచ్ఛృందంతు = ప్రజ్వరిల మొనర్చుదురు గాక ! ఆదిత్యాః = ఉత్తమ విద్వాంసులు. జాగతేన = జగద్విద్యను ప్రకాశ మొనర్చు, ఛందసా = వేదస్తోత్రభాగముతో, త్వా = నిన్ను, అంగిరస్వత్ = సూర్యునివలె తేజోధారిగ, ఆచ్ఛృందంతు = శుద్ధమొనర్చుదురు గాక ! వైశ్వానరాః = సకల మానవులందు శోభాయమానులు, దేవాః = సత్యోపదేశకులు, విశ్వే = సకల విద్వాంసులు, ఆనుష్టుభేన = విద్యాగ్రహణానంత

రము దుఃఖములను విసర్జింపజేయు, ఛందసా = వేదభాగనుతో, త్వా = నిన్ను, అంగిరస్వత్ = సకలౌషధులరసమువలె, అచ్ఛృందంతు = శుద్ధముగ సంపన్న మొనర్చెదరు గాక ! ॥౬౫॥

భావార్థము :- ఉపమాలంకార మిందున్నది. స్త్రీ పురుషులారా ! మీ రిరువురు ఏ విద్వాంసులు విదుషీమణులు శరీరాత్మబలముల చేకూర్చు నుపదేశములతో సుశోభిత మొనర్చెదరో వారి సేవాసాంగత్యములు నిరంతర మొనర్చుడు. తుచ్ఛబుద్ధిగల ఇతర పురుషులతో గాని స్త్రీలతో గాని సాంగత్య మొనర్చకుడు. ॥౬౫॥ (౪౫౫)

---

౪౫౬ ఆకూతి మిత్యస్య విశ్వామిత్రఋషిః, అగ్న్యాదయో మంత్రోక్తా దేవతాః, విరాడ్ బ్రాహ్మీ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తే స్త్రీ పురుషః కిం కుర్యు రిత్యాహ. ఆ స్త్రీ పురుషు లేమి చేయవలయును ?

ఆకూతి మగ్నిం ప్రయుజꣳ స్వాహా మనో మేధామగ్నిం ప్రయుజꣳ స్వాహా చిత్తం విజ్ఞాత మగ్నిం ప్రయుజꣳ స్వాహా వాచో విధృతి మగ్నిం ప్రయుజꣳ స్వాహా । ప్రజాపతయే మనవే స్వాహాఽగ్నయే వైశ్వానరాయ స్వాహా ॥౬౬॥

ఆకూతిమిత్యా+కూతిమ్, అగ్నిమ్, ప్రయుజమితి ప్ర+యుజమ్ స్వాహా, మనః, మేధామ్, అగ్నిమ్, ప్రయుజమితి ప్ర+యుజమ్ స్వాహా, చిత్తమ్, విజ్ఞాతమితి వి+జ్ఞాతమ్, అగ్నిమ్, ప్రయుజమితి ప్ర+యుజమ్, స్వాహా, వాచః, విధృతిమితి వి+ధృతిమ్, అగ్నిమ్, ప్రయుజమితి ప్ర+యుజమ్, స్వాహా, ప్రజాపతయ ఇతి ప్రజా+పతయే, మనవే, స్వాహా, అగ్నయే, వైశ్వానరాయ, స్వాహా

పదార్థః :- (ఆకూతిమ్) ఉత్సాహకారికాం క్రియామ్ (అగ్నిమ్) ప్రసిద్ధం పావకం (ప్రయుజమ్) యఃసర్వాన్ యునక్తి తమ్(స్వాహా)సత్యయా క్రియయా (మనః) ఇచ్ఛాసాధనమ్ (మేధామ్) ప్రజ్ఞామ్ (అగ్నిమ్) విద్యుతమ్ (ప్రయుజమ్) (స్వాహా) సత్యయా వాచా (చిత్తమ్) చేతతి యేన తత్ (విజ్ఞాతమ్) (అగ్నిమ్) అగ్నిమివ భాస్వరమ్ (ప్రయుజమ్) వ్యవహారేషు ప్రయుక్తమ్ (స్వాహా) సత్యేన వ్యవహారేణ (వాచః) వాణ్యాః (విధృతిమ్) వివిధం ధారణమ్ (అగ్నిమ్)యోగాభ్యాసజనితాం విద్యుతమ్ (ప్రయుజమ్) సంప్రయుక్తమ్(స్వాహా) క్రియాయోగరీత్యా (ప్రజాపతయే) ప్రజాస్వామినే (మనవే) మననశీలాయ (స్వాహా) సత్యాం వాణీమ్ (అగ్నయే) విజ్ఞాన స్వరూపాయ (వైశ్వానరాయ) విశ్వేషు రాజమానాయ జగదీశ్వరాయ (స్వాహా) ధర్మ్యాం క్రియామ్. ॥౬౬॥

అన్వయః :- హే స్త్రీ పురుషా భవన్తౌ వేదస్థే గాయత్ర్యాదిభి శ్ఛన్దోభిః స్వాహా ఆకూతిం ప్రయుజమగ్నిం స్వాహా, మనో మేధాం ప్రయుజ మగ్నిం స్వాహా చిత్తం విజ్ఞాతం ప్రయుజమగ్నిం మనవే ప్రజాపతయే స్వాహాఽగ్నయే వైశ్వానరాయ స్వాహా చ ప్రాపయ్య సతతమాచ్ఛృన్తమ్. ॥౬౬॥

భావార్థః :- అత్రాఽఽచ్ఛృందన్త్వితి పదం పూర్వమంత్రాదనువర్తతే. మనుష్యాః పురుషార్థేన వేదాది శాస్త్రాణ్యధీత్యోత్సాహాదీనుస్నీయ వ్యవహారవరమార్గ క్రియా ప్రయోగేణాభ్యుదయిక నిఃశ్రేయసే సమాప్నువన్తు. ॥౬౬॥

పదార్థము :— స్త్రీ పురుషులారా ! మీ రిరువురు, వేదముయొక్క గాయత్ర్యాది మంత్రముల తోను, స్వాహా = సత్యక్రియతోను, ఆకూతిమ్ ప్రయుజమ్ = ఉత్సాహమొసగునది యైన క్రియను ప్రేరేపించునది యగు, అగ్నిమ్ = ప్రసిద్ధాగ్నిని; స్వాహా = సత్యవాణితో, మనః = ఇచ్ఛాసాధన మును, మేధామ్ = బుద్ధిని, ప్రయుజమ్ = సంబంధమొనర్చు, అగ్నిమ్ = విద్యుత్తును; స్వాహా = సత్యవ్యవహారములతో, విజ్ఞాతమ్ ప్రయుజమ్ = ఎఱిగిన విషయములను వ్యవహారమునందు ప్రయో గించునదియు, అగ్నిమ్ = అగ్నివలె ప్రకాశించునదియునగు, చిత్తమ్ = చిత్తమును; స్వాహా = యోగక్రియారీతితో, వాచః = వాణులయొక్క, విధృతమ్ = వివిధ ప్రకారములధారణము, ప్రయు జమ్ = సంప్రయోగమొనర్చిన, అగ్నిమ్ = యోగాభ్యాసముచే జనించిన విద్యుత్తును; ప్రజాపతయే = ప్రజలస్వామియు, మనవే = మననశీలుడునగు పురుషునకై, స్వాహా = సత్యవాణిని మఱియు, అగ్నయే = విజ్ఞాన స్వరూపుడును, వైశ్వానరాయ = సర్వమానవులందు ప్రకాశమానుడునగు జగదీశ్వరునకు, స్వాహా = ధర్మయుక్తక్రియను జతపఱచి నిరంతరము, ఆభృందంతు = చక్కగ శుద్ధియొనర్చుడు.

భావార్థము :— ఇట పూర్వమంత్రమునుండి (ఆభృందంతు) అనుపదము అనువృత్తమైనది. మానవులు పురుషార్థముతో వేదాది శాస్త్రముల నభ్యసించి, ఉత్సాహాదుల పెంపొందించి, వ్యావహారిక క్రియలను, పారమార్థిక క్రియల ననుష్ఠించి ఇహపరలోకముల సుఖములను పొందవలయును. ॥౬౬॥

---

౬౭. విశ్వో దేవస్యేత్యస్యాత్రేయ ఋషిః, సవితా దేవతా, అనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

పున ర్గృహస్థైః కిం కార్య మిత్యాహ. గృహస్థు లేమి యొనర్చ వలయును ?

విశ్వో దేవస్య నేతు ర్మర్తో వురీత సఖ్యమ్ ।

విశ్వో రాయ ఇషుధ్యతి ద్యుమ్నం వృణీత పుష్యసే స్వాహా ॥౬౭॥

విశ్వః, దేవస్య, నేతుః, మర్త్తః, వురీత, సఖ్యమ్, విశ్వః, రాయే, ఇషుధ్యతి, ద్యుమ్నమ్, వృణీత, పుష్యసే, స్వాహా ॥౬౭॥

పదార్థః :— (విశ్వః) సర్వః (దేవస్య) సర్వజగత్ప్రకాశకస్య పరమేశ్వరస్య (నేతుః) సర్వ నాయకస్య (మర్త్తః) మనుష్యః (వురీత) స్వీకుర్యాత్ (సఖ్యమ్) సఖ్యుర్భావం కర్మ వా (విశ్వః) అఖిలః (రాయే) శ్రియై (ఇషుధ్యతి) శరాదీని శస్త్రాణి ధరేత్. లేట్ప్రయోగోఽయమ్ (ద్యుమ్నమ్) ప్రకాశయుక్తం యశోఽన్నం వా. ద్యుమ్నం ద్యోతతే ర్యశోఽన్నం వా. నిరు ౫.౫. (వృణీత) స్వీకుర్యాత్ (పుష్యసే) పుష్టో భవేః (స్వాహా) సత్యాం వాచమ్. ॥౬౭॥ అన్వయః :— యథా విద్వాం స్తథా విశ్వో మర్త్తో నేతు ర్దేవస్య సఖ్యం వురీత విశ్వో మనుష్యో రాయ ఇషుధ్యతి. స్వాహా ద్యుమ్నం వృణీత యథా చైతేన త్వం పుష్యసే తథా వయమపి భవేమ. ॥౬౭॥ భావార్థః :— అత్ర వాచక లుప్తోపమాలంకారః. గృహస్థై ర్మనుష్యైః పరమేశ్వరేణ సహ మైత్రీం కృత్వా సత్యేన వ్యవహారేణ శ్రియం ప్రాప్య యశస్వీని కర్మాణి నిత్యం కార్యాణి. ॥౬౭॥

పదార్థము :— విద్వాంసులు స్వీకరించినటుల, విశ్వః మర్త్తః = సర్వ మానవులు, నేతుః = ఉన్నేత, దేవస్య = సకల జగత్ప్రకాశకుడునగు పరమేశ్వరుని యొక్క, సఖ్యమ్ = మిత్రత్వ మును, వురీత = స్వీకరించవలయును. విశ్వః = సకల మానవులు, రాయే = శోభకై లక్ష్మికై ఇషుధ్యతి = బాణాద్యాయుధముల ధరించవలయును. స్వాహా = సత్యవాణిని, ద్యుమ్నమ్ = ప్రకాశ

యుక్తయశస్సును లేక అన్నమును, వృణీత = గ్రహించవలెను. ఎటులీకర్మచే నీవు, పుష్యసే = పుష్టుడవగుచున్నావో అటులనే మేమును అగుదుము గాక ! ॥౬౭॥

భావార్థము :— వాచక లుప్తోపమాలంకార మిందున్నది. గృహస్థమానవులకు పరమేశ్వరునితో మిత్రత్వమొనర్చి, సత్యవ్యవహారముతో ధనమును గడించి, కీర్తినొసగు కర్మలను నిత్యమాచరించు చుండ వలయును. ॥౬౭॥ (౪౯౭)

---

౪౯౮ మాస్వేత్యస్య ఆత్రేయ ఋషిః, అమ్బా దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.
పున ర్మాతాపితరౌ ప్రతి పుత్రాదయః కిం కిం బ్రూయు రిత్యాహ.
తల్లిదండ్రులతో పుత్రాదు లేమి పలుక వలయును ?

మా సు భిత్థా మా సు రిషోఽమ్బ ధృష్ణు వీరయస్వ సు । అగ్నిశ్చేదం కరిష్యథః

మా, సు, భిత్థాః, మా, సు, రిషః, అమ్బ, ధృష్ణు, వీరయస్వ, సు,
అగ్నిః, చ, ఇదమ్, కరిష్యథః [68]

పదార్థః :- (మా) (సు) (భిత్థాః) భేదం కుర్యాః (మా) (సు) (రిషః) హింస్యాః (అమ్బ) మాతః (ధృష్ణు) దార్ఢ్యమ్ (వీరయస్వ) ఆరబ్ధస్య కర్మణః సమాప్తి మాచర. (సు) (అగ్నిః) పావక ఇవ (చ) (ఇదమ్) (కరిష్యథః) కరిష్యమాణం సాధయిష్యథః. ॥౬౮॥ అన్వయః :- హే అమ్బ త్వమస్మాన్ విద్యాతో మా సు భిత్థా మా సురిషో ధృష్ణు సువీరయస్వ చైవ కుర్వన్తౌ యువాం మాతాపుత్రావగ్నిరివేదం కరిష్యథః. ॥౬౮॥ భావార్థః :- మాతా సుసన్తానాన్ సుశిక్షేత, యత ఇమే పరస్పరం ప్రీతా భవేయు ర్వీరాశ్చ యత్కర్తవ్యం తత్కుర్యు రకర్తవ్యం చ నాచరేయుః.౬౮

పదార్థము :— అమ్బ = తల్లీ! నీవు మమ్ము విద్యనుండి, మా సుభిత్థాః = బొత్తిగ వేరుచేయ కుము. మా సురిషః = దుఃఖము కలిగించకుము. ధృష్ణు = దృఢత్వముతో, సువీరయస్వ = ఆరంభిం చిన సుందర కర్మను సమాప్తమొనర్చుము. ఇటులొనర్చుచు మాతా పుత్రులైన మీ రిరువురు,అగ్నిః = అగ్నివలె, చ ఇదమ్ = చేయదగిన యీ కర్మనంతటిని, కరిష్యథః = ఆచరించుడు. ॥౬౮॥

భావార్థము :— తల్లి స్వ సంతానమునకు వారుపరస్పర ప్రీతిమంతులు వీరులు కాగలుగునటు లను, చేయదగినదే చేయునటులను, చేయగూడనిది చేయకుండునటులను సుశిక్ష గఱప వలయును. ॥

---

౪౯౯ దృంహస్వేత్యస్యాత్రేయ ఋషిః, అమ్బా దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
పునః పతిః స్వపత్నీం ప్రతి కిం కిం వదే దిత్యాహ. పతి తన పత్నితో నేమేమి పలుక వలయును ?

దృꣳహస్వ దేవి పృథివి స్వస్తయ ఆసురీ మాయా స్వధయా కృతాసి ।
జుష్టం దేవేభ్య ఇదమస్తు హవ్యమరిష్టా త్వముదిహి యజ్ఞే అస్మిన్ ॥౬౯॥

దృꣳహస్వ, దేవి, పృథివి, స్వస్తయే, ఆసురీ, మాయా, స్వధయా, కృతా, అసి, జుష్టమ్, దేవేభ్యః, ఇదమ్, అస్తు, హవ్యమ్, అరిష్టా, త్వమ్, ఉత్, ఇహి, యజ్ఞే, అస్మిన్ [69]

పదార్థః :- (దృంహస్వ) వర్ధస్వ (దేవి) విద్యాయుక్తే (పృథివి) భూమిరివ పృథువిద్యే (స్వస్తయే) సుఖాయ (ఆసురీ) యేఽసుషు ప్రాణేషు రమన్తే తేషాం స్వా (మాయా) ప్రజ్ఞా (స్వధయా) ఉదకేనాన్నేన వా (కృతా) నిష్పాదితా (అసి) (జుష్టమ్) సేవితమ్ (దేవేభ్యః) విద్వద్భ్యో దివ్యేభ్యో గుణేభ్యో వా (ఇదమ్) (అస్తు) (హవ్యమ్) దాతుం యోగ్యం విజ్ఞానమ్ (అరిష్టా) అహింసితా (త్వమ్) (ఉత్) (ఇహి) ప్రాప్నుహి (యజ్ఞే) సంగతవ్యే గృహాశ్రమే (అస్మిన్) వర్తమానే. అన్వయః :- హే పృథివి ! దేవి ! పత్ని ! త్వయా స్వస్తయే స్వధయా యాఽఽసురీ మాయాఽస్తి సా కృతాఽసి. తయా త్వం మాం పతిం దృంహస్వాఽరిష్టా సత్యస్మిన్ యజ్ఞ ఉదిహి. యత్ త్వయేదం జుష్టం కృతమస్తి. తద్దేవేభ్యోఽస్తు. ॥౧౯॥ భావార్థః :- యా స్త్రీ పతిం ప్రాప్య గృహే వర్తతే. తయా సుబుద్ధ్యా సుఖాయ ప్రయత్నో విధేయః. సుసంస్కృతం సర్వమన్నాది ప్రీతికరం సంపాదనీయమ్. న కదాచిత్కస్యచిద్ధింసా వైరబుద్ధిర్వా క్వచిత్కార్యా. ॥౧౯॥

పదార్థము :- పృథివి = భూమివలె విద్యావిస్తారమును పొందినదానా ! దేవి = విదుషీమణీ ! పత్నీ ! నీవు,స్వస్తయే = సుఖమునకై ,స్వధయా = అన్నములేక జలములతో. ఆసురీ = ప్రాణపోషకులైనపురుషుల.మాయా = ఏ బుద్ధియున్నదోదానిని, కృతాఅసి = సాధించియున్నావు.దానితో పతియైన నన్ను, దృంహస్వ = ఉన్నతి పఱచుము. అరిష్టా = హింసారహితురాలవై, అస్మిన్ యజ్ఞే = సంగమొనర్చదగిన యీ గృహాశ్రమమునందు, ఉదిహి = ప్రకాశమును పొందుము. నీచే,జుష్టమ్ ఇదమ్ హవ్యమ్ = సేవింపబడినది ఆదాన ప్రదానయోగ్యమునగు నే యీ పదార్థమున్నదో అయ్యది, దేవేభ్యః = విద్వాంసులకొఱకు లేక ఉత్తమ గుణములకొఱకు, అస్తు = అగుగాక! ॥౧౯॥

భావార్థము :- ఏ స్త్రీ పతిని బడసి యింటిలో నుండుచున్నదో, ఆమె బుద్ధితో సుఖమునకై ప్రయత్నమొనర్చవలయును. అన్నాదిఖాద్యపేయ పదార్థములనన్నిటిని రుచికరములుగ తయారుచేయవలెను లేదా చేయించవలెను. ఎవనికి దుఃఖము కలిగించకూడదు. ఎవనితోను వైరబుద్ధియుంచుటయు నెన్నడు చేయగూడదు. ॥౧౯॥ (౪౯౯)

---

౫౦౦ ద్రవన్న ఇత్యస్య సోమాహుతి ఋషిః అగ్నిర్దేవతా, విరాడ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.
పునః సా స్వభర్తారం ప్రతి కథం కథం సంపదేతేత్యాహ. ఆ స్త్రీ స్వపతితో నేమేమి పలుకవలయును?

ద్రవన్నః సర్పిరాసుతిః ప్రత్నో హోతా వరేణ్యః। సహసస్పుత్రో అద్భుతః॥౨౦

ద్రవన్న ఇతి ద్రు+అన్నః, సర్పిరాసుతిరితి సర్పిః+ఆసుతిః,

ప్రత్నః, హోతా, వరేణ్యః సహసః, పుత్రః, అద్భుతః [70]

పదార్థః :- (ద్రవన్నః) ద్రవో వృక్షాదయ ఓషధయోఽన్నాని వా యస్య సః (సర్పిరాసుతిః) సర్పిషో ఘృతాదేరాసుతిః సవనం యస్య సః (ప్రత్నః) పురాతనః (హోతా) దాతా గృహీతా (వరేణ్యః) స్వీకర్తుమర్హః (సహసః) బలవతః (పుత్రః) అపత్యమ్ (అద్భుతః) ఆశ్చర్య గుణకర్మస్వభావః. ॥౨౦॥ అన్వయః :- హే పతే ద్రవన్నః సర్పిరాసుతిః ప్రత్నో హోతా వరేణ్యః సహసస్పుత్రోఽద్భుతస్త్వం స్వస్తయేఽస్మిన్ యజ్ఞ ఉదిహి ఉదితో భవ. ॥౨౦॥ భావార్థః :- అత్ర స్వస్తయే అస్మిన్ యజ్ఞ ఉదిహీతి పదచతుష్టయం పూర్వతోఽనువర్తతే. కన్యయా యస్య పితా కృతబ్రహ్మచర్యో బలవాన్ భవేద్యః పురుషార్థేన బహూన్యన్నాదీన్యర్జయితుం శక్నుయాత్.

పవిత్రస్వభావః పురుషో భవేత్తేన సాకం వివాహం కృత్వా సతతం సుఖం భోక్తవ్యమ్. ॥౨౦॥

పదార్థము :— పతీ ! ద్రవన్నః = వృక్షాద్యోషధులు అన్నముగా గలవాడవు, సర్పిరాసుతిః = ఘృతాది పదార్థములను శోధించువాడవు, ప్రత్నః = సనాతనుడవు, హోతా = ఇచ్చిపుచ్చుకొను వాడవు, వరేణ్యః = స్వీకరించ దగినవాడవు, సహసః పుత్రః = బలవంతుని పుత్రుడవు, అద్భుతః = ఆశ్చర్యగుణకర్మ స్వభావము గలవాడవునైన నీవు సుఖప్రాప్తికై యీ గృహాశ్రమమున శోభాయమానుడవు కమ్ము. ॥౨౦॥

భావార్థము:— పూర్వ మంత్రమునుండి "స్వస్తయే, అస్మిన్, యజ్ఞే, ఉదిహి" అను నాలుగు పదములు అనువృత్తములైనవి. ఎవని తండ్రి బ్రహ్మచర్యముచే బలవంతుడో, ఎవడు పురుషార్థముచే బహ్వన్నముల నార్జించుశక్తి గలవాడో, పవిత్రస్వభావముగలవాడో అట్టి పురుషునితో వివాహమాడి కన్య సతతము సుఖము ననుభవించ వలయును. ॥౨౦॥ (౨౦౦)

---

౨౦౧ పరస్యా ఇత్యస్య విరూప ఋషిః, అగ్ని ర్దేవతా, విరాడ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునః పతిః స్వపత్నీం ప్రతి కిం కి ముపదిశే దిత్యాహ.

మఱల పతి తన స్త్రీకి ఏ మేమి ఉపదేశించ వలయును?

పరస్యా అధి సంవతోఽవరాం౨ ॥ అభ్యాతర । యత్రాహమస్మి తాం౨॥ అవ ॥

పరస్యాః, అధి, సమ్వత ఇతి సమ్+వతః, అవరాన్, అభి.

ఆ, తర, యత్ర, అహమ్। అస్మి। తాన్। అవ ॥౨౧॥

పదార్థః :— (పరస్యాః) ప్రకృష్టాయాః కన్యాయాః (అధి) (సంవతః) సంవిభక్తాన్ (అవరాన్) నీచాననుత్కృష్టగుణ స్వభావాన్ (అభి) (ఆ) (తర) ప్లవ (యత్ర) (అహమ్) (అస్మి) (తాన్) (అవ). ॥౨౧॥ అన్వయః :— హే కన్యే!యస్యాః పరస్యా స్తవాహమధిష్ఠాతా భవితు మిచ్ఛామి. సా త్వం సమ్వతోఽవరానభ్యాతర.యత్ర కులేఽహ మస్మి తానవ. ॥౨౧॥ భావార్థః :— కన్యయా స్వస్యా ఉత్కృష్టస్తుల్యో వా వరః స్వీకార్యః న నీచః. యస్య పాణిగ్రహణం కుర్యాత్తస్య సమ్బంధినో మిత్రాణి చ సర్వదా సంతోషణీయాని. ॥౨౧॥

పదార్థము:—కన్యా! పరస్యాఃఅధి = ఉత్తమకన్యయైన యే నీకు నేను భర్తనుకాగోరుచున్నానో ఆ నీవు, సంవతః = సంవిభాగమును పొందిన, అవరాన్ = నీచస్వభావములను అనుత్కృష్ట గుణములను. అభ్యాతర = ఉల్లంఘించుము. యత్ర = ఏ కులములో,అహమ్ అస్మి = నేనున్నానో, తాన్ ఆ కులపు ఉత్తమ మానవులను. అవ = రక్షించుము. ॥౨౧॥

భావార్థము :— కన్య తనకంటె నధికబలము విద్య గలవానిని లేదా సమానుని పతిగ స్వీకరించవలయును. కాని చిన్న వానిని తక్కువవానిని వరించకూడదు. వివాహము చేసుకొనినవాని సంబంధీకులను మిత్రులను ఎల్లప్పుడు సంతోషపెట్ట వలయును. ॥౨౧॥ (౨౦౧)

---

౨౦౨ పరమస్యా ఇత్యస్య వారుణి ఋషిః. అగ్ని ర్దేవతా, భురి గుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునః సా స్వస్వామినం ప్రతి కిం కిమాదిశేదిత్యాహ. ఆ స్త్రీ స్వపతితో నేమేమి పలుక వలయును?

పరమస్యాః పరావతో రోహిదశ్వ ఇహా గహి ।

పురీ॑ష్యః పురుప్రి॒యోఽగ్నే॒ త్వం త॑రా॒ మృధః॑ ॥౭౨॥

ప॒ర॒మస్యాః॑, ప॒రా॒వత॒ ఇతి॑ పరా॒+వతః॑, రో॒హి॒ద॑శ్వ॒ ఇతి॑ రో॒హి॒త్+అ॑శ్వః,

ఇ॒హ॒, ఆ, గ॒హి॒, పు॒రీ॒ష్యః॑, పు॒రు॒ప్రి॒య ఇతి॑ పురు + ప్రి॒యః, అగ్నే॑, త్వమ్, త॒ర॒, మృధః॑

పదార్థః :- (పరమస్యాః) అత్యుత్తమగుణరూపశీలాయాః (పరావతః) దూరదేశాత్ (రోహిదశ్వః) రోహితోఽగ్న్యాదయోఽశ్వా వాహనాని యస్య సః (ఇహ) (ఆ) (గహి) ఆగచ్ఛ (పురీష్యః) పురీషేషు పాలనేషు సాధుః (పురుప్రియః) పురూణాం బహూనాం జనానాం మధ్యే ప్రియః ప్రీతః (అగ్నే) అగ్నివత్ప్రకాశవద్విజ్ఞానయుక్త (త్వమ్) (తర) ఉల్లంఘ. అత్ర ద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః (మృధః) పరపదార్థాభికాంక్షిణః శత్రూన్. ॥౭౨॥ అన్వయః - హే అగ్నే ! పావక ఇవ తేజస్విన్ ! స్వామిన్ రోహిదశ్వః పురీష్యః పురుప్రియ స్త్వమిహ పరావతో దేశాత్ పరమస్యాః కన్యాయాః కీర్తిం శ్రుత్వాఽఽగహి. తయా ప్రాప్తయా సహ మృధ స్తర. ॥౭౨॥ భావార్థః :- మనుష్యైః స్వస్యాః కన్యాయాః పుత్రస్య వా సమీపదేశే వివాహః కదాచిన్నైవ కార్యః. యావద్దూరే వివాహః క్రియతే తావదేవాఽధికం సుఖం జాయతే. నికటే కలహ ఏవ. ॥౭౨॥

పదార్థము :- అగ్నే = పావకునివలె తేజస్వీ ! విజ్ఞానవంతుడవైన పతీ ! రోహిదశ్వః = అగ్న్యాది పదార్థములతో కూడిన వాహనములు గలవాడవు, పురీష్యః = పాలించుటలో శ్రేష్ఠుడవు, పురుప్రియః = బహుజనములకు ప్రియుడవునగు, త్వమ్ = నీవు, ఇహ = ఈ గృహాశ్రమమున, పరావతః = దూరదేశమునుండి, పరమస్యాః = అత్యుత్తమ గుణరూప స్వభావముగల కన్యయొక్క కీర్తిని విని, ఆగహి = రమ్ము. మఱియు ఆమెతో కలసి, మృధః = ఇతరుల పదార్థముల కాంక్షించు శత్రువులను, తర = తిరస్కరించుము. ॥౭౨॥

భావార్థము :- మానవులు తమకన్యల పుత్రుల వివాహము సమీపమున నెన్నటికి చేయవలదు ఎంతదూరమునందు వివాహ మొనర్చ గలిగిన అంతయే యధికసుఖము కలుగగలదు. దగ్గఱ చేయుటచే కలహమే జరుగును. ॥౭౨ (౫౦౨)॥

యదగ్నే ఇత్యస్య జమదగ్ని ఋషిః, అగ్నిర్దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః

పునః స్త్రీపురుషౌ ప్రతి సమ్బన్ధినః కిం కిం ప్రతిజానీ ర న్నిత్యాహ.

స్త్రీపురుషులపట్ల సంబంధీకు లేమి ప్రతిజ్ఞల నొనరించవలెను ?

